ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 243, పేజీలు : 10+6 వెల : 6.50



లండన్ నుంచి భారత్‌కు ఛత్రపతి 'పులి పంజా' 5లో

ఇంద్రకీలాద్రిపై 15 నుండి దసరా మహోత్సవాలు 6లో


# లాభాల బాటలోకి రైతులు



## వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరలు

### బహుళ ప్రయోజన కేంద్రాలుగా ఆర్‌బికెలు

### అందుబాటులోకి ఆక్వా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు, ఇ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌లు: సీఎం జగన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు.అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోందన్నారు.మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు.వ్యవసాయం మన రా ష్ట్ర పురోగతి కీలకమని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయోజనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.రైతుభరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు.రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాలన్నారు.రైతులకు సరైన ధర వచ్చే విధంగా అధికారులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పీ లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రైతులకు అందుతున్న కనీస మద్దతు ధరలు, కొనుగోళ్ళపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు.సీఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డంగులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాలన్నారు.అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రొక్యూర్‌మెంటు సెంటర్లు,బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు,ఆక్వా బజారు, ప్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు,ఈ- మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు.రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యచరణ ప్రణాళిక రూపకల్పన జరగాలనా న్నారు.పై అన్ని రకాల పనులన్ని కూడా ఏక కాలంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్ఫుష్టంగా కన్పించాలన్నారు. గ్రామాల్లో ప్రీ పాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు.గిడ్డంగులుతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపాధికన ఏర్పాటు కావాలన్నారు.ఇదే సందర్భంలో పేమెంటు గేట్‌వే సెక్యూరిటీ అత్యంత ≫2

# మేం పాండవులం, గెలుపు మాదే

### ఎన్నికల కురుక్షేత్రంలో జగన్‌ను ఎదుర్కోవడానికి ఎంతో శక్తికావాలి

### డబ్బు, పదవులపై ఆశలేదు, 20 యేళ్లు రాజకీయాల్లో ఉంటా

### నాలుగో విడత వారాహియాత్రలో జనసేన అధినేత పవన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలోకి టీడీపీ.జెఎస్పీ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, జగన్ ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందని జనసేనపార్టీ అధినేత పవన్ కల్యాణ్ జోస్యం చెప్పారు.జగన్ అరాచకాలు హద్దులు మీరి సాగుతున్నాయని, తాము అధికారంలోకి రాగానే వాటికి తగిన రీతిలో బదులిస్తామన్నారు.కురుక్షేత్రంలో తాము పాండవులమన్నారు. జగన్ వర్గం కౌరవులన్నారు. సరైన వ్యక్తులనే గెలిపించుకోకుంటే ఒక తరం నష్టపోతుందన్నారు.జగన్ ఓటమి ఖాయం, తాము అధికారంలో రావడాన్ని ఎవ్వరు ఆపలేమన్నారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ నుంచి పవన్ కల్యాణ్ తన నాలుగవ విడుత వారాహి యాత్రను ఆదివారం రాత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఏపీ సీఎం జగన్‌ను కేంద్రీకరించి తీవ్ర ఆరోపణలు చేసారు.వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు.జగన్ ప్రభుత్వం చెప్పే అభివృద్ధి ఎక్కడా? అని ప్రశ్నించారు. ఆయన అద్భుత



ఆదివారం అవనిగడ్డలో జరిగిన సభలో పవన్‌కల్యాణ్

రీతిలో పాలన సాగిస్తే తనకు రోడ్లపైకి వచ్చే అవసరం లేదన్నారు.జగన్ రూ.వేల కోట్లు అవినీతి చేసినట్లు రుజువైందన్నారు.ఈ దేశ ప్రధానికి జగన్ గురించి తెలియదా? అన్నారు. సమాఖ్య స్పూర్తి కోసం ఎన్నికైన ప్రభుత్వాన్ని గౌరవించాలి కదా అన్నారు. అధికార మదం ≫2



ఆదివారం అవనిగడ్డలో జరిగిన వారాహి యాత్రలో పాల్గొన్న అభిమానులు, ప్రజలు

# నేడు చంద్రబాబు, భువనేశ్వరి నిరశన దీక్ష

**విజయవాడ,అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ తన ఆందోళను ఉధృత్తం చేస్తోంది. స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమండ్రి కేంద్రకారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు.ఆయన సతీమణి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నారు.తన అరెస్ట్‌కు నిరశనగా చం దబాబు జైలులోను, భువనేశ్వరి రాజమండ్రిలోగాని, విజయవాడలోగాని అక్టోబరు2న నిరశన దీక్షచేపట్టనున్నారు. ≫2

# 'సుప్రీం'లో రేపు చంద్రబాబు కేసు విచారణ

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత,స్కిల్‌స్కామ్‌లో అభియోగాలను ఎదుర్కొంటున్న చంద్రబాబు క్వాష్ పిటిషన్ అక్టోబరు3న సుప్రీం కోర్టులో విచారణకు రానున్నది.3వ తేదీన ఈ కేసును విచారించే ధర్మాసనాన్ని ఖరారు చేసారు.ఇటీవల ఈ కేసు విచారణకు జస్టిస్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం అంగీకరించలేదు.దీంతో చంద్రబాబు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా విషయాన్ని సిజెఐ చంద్రచూడ్ దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆయన ఈ కేసు మెన్షన్‌కు అంగీకరించి,విచారణను వచ్చే నెల3కు వాయిదా వేసారు.ధర్మాసనాన్ని విచారణకు ముందు ప్రకటిస్తామని తెలిపారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ బోస్,



జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారించనుంది. 6వ నెంబరు బెంచి(ధర్మాసనం)లో విచారణ జరుగుతుంది.చంద్రబాబు తరపున సిద్దార్ధ లూథ్రా వాదనలు విన్పిస్తారు.సీఐడీ తరపున ముకుల్‌వాస్నిక్, రంజన్‌లు ఈ కేసును వాదించే అవకాశం ఉంది.చంద్రబాబు కస్టడీ పిటిషన్‌తో సహా తనపై అభియోగాలపై ఆయన సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు.

**ఓటుకు నోటు కేసు 4న విచారణ**

తెలంగాణలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో అక్కడి శాసనసభలో ఆంగ్లో ఇండియన్ ఎంఎల్ఏ స్టీఫెన్ సన్‌ను నాటి టీడీపీ నేత రేవంత్‌రెడ్డి ద్వారా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రలోభపెట్టారనే అభియోగాలున్నాయి. ఆ మేరకు వీడియో ట్రోలింగ్‌లోకి వచ్చింది. అందులో రేవంత్‌రెడ్డి సెల్‌లో చంద్రబాబుతో మాట్లాడించినట్లుగా ఆడియో ఉంది.ఈ కేసు విచారణ పరిధిలో ఉంది.ఈ క్రమంలో ఈ కేసును సీబిఐకి అప్పగించాలంటూ ఏపీకి చెందిన మంగళ ≫2

# తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు

### పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాని మోడి, రూ.13500కోట్ల అభివృద్ధి పథకాలు జాతికి అంకితం



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ మార్పు కోరుకుంటుందని, అవినీతి రహిత పాలన రావాలని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అది బీజేపీ వల్లే సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం పరిదిధిలోని అమిస్తాపూర్ వద్ద ఆదివారం నిర్వహించిన పాలమూరు ప్రజాగర్జన సభలో మోడీ ప్రసంగించారు. ముందుగా గవర్నర్ తమిళిసైతో కలిసి రూ.13500కోట్ల విలువైన అభివృద్ధి పథకాలను వర్చువల్ విధానంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో "నా కుటుంబ సభ్యులారా అంటూ మోడీ ప్రసంగం ప్రారంభించడంతో ప్రజల ఈలలు, హర్షధ్వానాలు మోర్మోగాయి. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ 2014కు ముందు తెలంగాణలో కేవలం 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే తొమ్మిదేండ్లలోనే తెలంగాణలో రూ.లక్ష కోట్లతో అదనంగా 2,500కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామన్నారు. రాణిరుద్రమదేవి లాంటి వీరవనితలు పుట్టిన గడ్డ ఇది అన్నారు. కొద్ది రోజుల క్రితమే మహిళలకు చట్టసభల్లో నారీ శక్తి బిల్లుతో 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదించడంతో వారికి రాజకీయ అవకాశాలు పెరుగుతాయన్నారు. తెలంగాణ సోదరిమణులకు ఢిల్లీలో ఒక సోదరుడున్నాడని, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాడన్నారు. ఎలాంటి షూరిటీలు లేకుండా ముద్ర పథకం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. పీఎం ఆవాస్ యోజనా కింద ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు. రైతుగాలం ఆరుగాలం కష్టించి పండించే పంటకు కేంద్రం మద్దతు ధర ఇస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు 2014లో రూ.3400కోట్లు గిట్టుబాటు కల్పిస్తే బీజేపీ అధికారంలోని వచ్చాక ఒక్క ఏడాదిలోనే రైతు శ్రేయస్సు రూ.27వేల కోట్ల ఖర్చు చేస్తూ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో అవినీతి జరుగుతుంది. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు జరుగుతాయి కానీ రైతులకు నీళ్ల మాత్రం రావడంలేదన్నారు. రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణలో బీజేపీ లేకున్నా, ఎరువులు, పెట్టుబడి కింద రూ.10వేల కోట్లు కిసాన్ సమ్మాన్ నిధి అందజేశామన్నారు. కరోనాకు ముందు తర్వాత పసుపు ఉత్పత్తి ఎగుమతి రెట్టింపు అయిందన్నారు. అందుకే దీన్నిదృష్టిలో ఉంచుకొని తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇది తెలంగాణకు ఎంతో మేలు చేస్తుందన్నారు. తెలంగాణ గొప్ప కళలతో కూడుకున్నదని, నైపుణ్యాలకు ప్రత్యేకత, ఇక్కడి ఉత్పత్తులు ప్రపంచంలో పేరుందని ప్రసంశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం హస్తకళలు, చేనేత వారికి గొప్ప ఉత్పత్తులు, ఎగుమతులకు అవకాశం కల్పిస్తామన్నారు. ములుగు జల్లాలో కేంద్ర ఆదివాసీ యూనివర్సిటీ రూ.900కోట్లతో ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రం ప్రభుత్వం మాత్రం స్థలం ఇవ్వడంలేదన్నారు. కారు స్టీరింగ్ ఎవరి వద్ద ఉందో తెలుసని మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలన్నారు. తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి, కమిషన్ కోసమే పని చేస్తున్నాయన్నారు. వారి అవస రాల కోసం ఇతరుకుల చిన్న చిన్న పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు అధికారం మొత్తం వారి గుప్పెట్లో పెట్టుకుని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మారి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. దోచుకోవడంతప్పా వారికి ఇంకేమీ పట్టదన్నారు. తెలంగాణలో బీజేపీ ఆదరణ పెరుగుతుందని, మోదీ ఇచ్చే గ్యారంటీపై ప్రజలకు నమ్మకం ఉం దని, మోడీ హామీ ఇస్తే నెరవేరుస్తాడన్నారు. పాలమూరు ప్రజల ఉత్సాహం చూస్తేకాంగ్రెస్, టీఆర్ఎస్‌కు నిద్రపట్టదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు.

# స్వర్ణముఖిని మింగేస్తున్న 'ఇసుకాసురులు'

### రాత్రి అయితే ఇసుక తరలింపు దందా, గోతులుగా మారిన నది: పరిసర గ్రామాల్లో ఆందోళన

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రవహించేజీవనది స్వర్ణముఖిని గత కొంత కాలంగా ఇసుకాసురులు గుంతల ముఖిగా మార్చారు. రాత్రికి రాత్రే నదిలోని ఇసుకను ఎక్కడికక్కడ తరలించుకుంటూ నదిలో పెద్దపెద్ద గోతులు ఏర్పాటు చేసారు.దాంతో పరిసర,పరివాహక గ్రామాల్లో జనం ఎప్పుడు ఎవరు ఏ గోతిలో పడిపోతారో అనే భయంతో తల్లడిల్లుతున్నారు. భూగర్భ జలాలు అడుగింటి వ్యవసాయ దారులు పోలోమంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి రూరల్,ఏర్పేడు మండలాల నాయకులకు స్వర్ణముఖినది ఓ కామధేనులా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అధికారుల సహకారంతో వివిధ దందాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పైసా పెట్టుబడి లేకుండా ఇసుక దందా సాగుతుంది.గతంలో ఏర్పేడు మండలం కేంద్రంగా మునగల పాళెం పరిసరాల్లో స్వర్ణముఖిని ఖాళీ చేయగా ప్రస్తుతం శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం,చుక్కల నిడిగల్లు, వేడాం తొట్టంబేడు మండలంలోని కనపర్తిలు వేదికలుగా స్వర్ణముః నదిని ఖాళీ చేసే పథకం అమలు జరుగుతుంది.ఏర్పేడు మండలంలోని మునగల పాళెం నుంచి శ్రీకాళహస్తి పట్టణం వరకు స్వర్ణముఖి నది విస్తరించి ఉంది. ఇక్కడ



స్వర్ణముఖి నది నుంచి ఇసుక తరలిస్తున్న దృశ్యం

పుష్కలంగా ఇసుక మెటలు వేసింది.దీనిని ఈ ప్రాంతానికి చెందిన ఓ నాయకుడు తన ఇష్టారాజ్యంగా డంప్‌చేసుకొని జేబులు నింపుకుంటున్నారు.

**అధికారులకు తెలియదా?:** శ్రీకాళహస్తిలోని ఎవరైనా సామాన్యుడు నిరుపేద ఇళ్ళు నిర్మించుకోవాలంటే ఇసుక అనుమతి కోసం సంబంధిత అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలి.ఇలాంటి వాతావరణం సామాన్యునికి చోటు చేసుకుంది. అయితే రాత్రికి రాత్రే స్వర్ణముఖిని ఖాళీ చేస్తున్న అధికారుల కంట పడటం లేదు. గ్రామాల్లో డంపింగ్ యార్డుల్లా నిల్వ చేసుకొని అమ్ముకుంటున్నారు.కానీ అధికార పార్టీ సిపార్సు కాబట్టి నిబంధనలు వర్తించవన్నట్లు మారింది. ఇసుకనిల్వలు, నాయకుల దందా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఎవరైనా అడిగితే వారిపై ఏదో కేసులు నమోదు చేయించటం పోలీసు స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయించటంతో ఎవ్వరూ నోరు మెదపటం లేదు. ఈ ప్రాంతాల్లో ఇసుకకు తమిళనాడులో మంచి ధర పలుకుతుంది. ఈ వ్యాపారానికి పరోక్షంగా రెవెన్యూ అధికారుల సహకారం కూడా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. ఇక ఏ శాఖకు ఆ శాఖ అధికారులకు ముడుపులు కూడా అందుతున్నట్లు జనం చర్చించుకుంటున్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు స్వర్ణముఖి జీవనదిగా ఉంది. పరివాహక ప్రాంతాలు కీనీరుగా ఉంది. గతంలో స్వర్ణముఖి తీరంలో ఇసుక చేతులతో తొలగిస్తే మంచినీళ్ళు లభించేది. అలాంటి నేడు నది సుమారు సది నుంచి 15 అడుగుల లోతుకు కుంగిపోయింది. అయినా ఇప్పటికీ ఇసుక తరలింపును వదలి పెట్టడం లేదు.నదిలో ఇసుక తరలింపుతో భూగర్భజలాలు అడుగింటి పోతున్నాయి. గతంలో గట్టు మీద మోటార్‌పెట్టి నదిలో పైప్ పెట్టి నీటిని తోడుకునే వారు నేడు బోర్ వేసినా నీరు అందంటం లేదు. ఇప్పటికైనా అధికారులు ఇసుక తరలింపును అడ్డుకోకుంటే భావి తరాలకు ద్రోహం చేసిన వారవుతారని చర్చించుకుంటున్నారు.

# కొనసాగుతున్న టిడిపి నిరసనలు

## ఎక్కడికక్కడ మొహరించిన పోలీసులు

**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ పార్టీ శ్రేణులు ఆందోళనలు 19వ రోజు కొనసాగాయి.. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు9ను అన్యాయంగా అరెస్టు చేశారని నినదించారు.. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలన డిమాండ్ చేశారు. టిడిపి శ్రేణుల నిరసనలను పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు.. పెనమలూరు నియోజకవరనగం పార్టీ ఇన్‌చార్జి బోడె ప్రసాద్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు.. చంద్రబాబు అరెస్టును నిరస్తూ మాజీ మంత్రి రఘునాథరెడ్డి ఆధ్వరనయంలో పుట్టపర్తి రూరల్ పరిధిలోని నిడిమామిడి నుంచి గంట్లమారెమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు.పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు



రిలేనిరాహారదీక్ష చేపట్టారు. నినూత్నంగా చేతులకు సంకెళ్లు వేసుకుని దీక్షలో పాల్గొ న్నారు. మదనపల్లి నియోజకవర్గంలో దొమ్మలపాటి రమేష్ రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. నల్ల కండువాలతో చేతులకు సంకెళ్లతో నిరసన తెలిపారు. కర్నూలులో న్యాయవాదులు రిలే దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి కెఇ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. 101 ఘటాలతో పాడేరు మోదకొండమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఘటాలతో మహిళలు భారీ ఊరేగింపు నిర్వహించారు. విశాఖ గాజువాక జంక్షన్‌లో పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.పలమనేరులో టిడిపి ఆధ్వర్యంలో వినూత్న నిరసన నిర్వహించారు.

# నంద్యాల బొగ్గులైను ప్రాంతంలో ఉద్రిక్తత

### అర్ధరాత్రి గృహాల తొలగింపు, బాధితుల ఆగ్రహావేశాలు, భూమా బ్రహ్మానందరెడ్డి అరెస్టు

**నంద్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో బొమ్మలసత్రం పరిధిలోని బొగ్గులైను ప్రాంతం ఆదివారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని నెలలుగా ఈప్రాంతాన్ని ఖాళీచేయాలని అధికారులు నోటీసులు ఇచ్చారు.కాని వీరికి స్థలాలు చూపకుండా పట్టాలు ఇచ్చారు కాని ఇళ్లు కట్టించలేదు. మేము ఎలా ఖాళీ చేయాలంటూ బాధితులు పలు మార్లు అధికారులకు,న్యాయస్థానాలకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున పోలీసులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది వచ్చి ప్రొకెయిన్లతో ఇళ్లను తొలగించారు.దీంతో ఆప్రాంతవాసులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో టీడీపీ కార్యకర్తలు కూడా వందలాదిమంది బొగ్గులైను ప్రాంతానికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు, బాధితులు, భూమా బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకలు, రణధ్వనులతో ఆప్రాంతమంతా అట్టుడికిపోయింది.పోలీసులు, బాధితులు బ్రహ్మానందరెడ్డి వాగ్వాదం చేసుకున్నారు. ఒక్కసారిగా తోపులాటలు జరిగాయి. దీంతో పోలీసులు భూమా బ్రహ్మానందరెడ్డిని నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి ఎన్‌ఎండీ.ఫరూక్, మాజీ ఆర్‌ఐసీ ఛైర్మెన్ ఏవీ. సుబ్బారెడ్డి, లీగల్‌సెల్ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి, ఎన్ ఎండీ.ఫిరోజ్‌ల ఆధ్వర్యంలో జాతీయరహదారిపై ధర్నా,రాస్తారోకో నిర్వ హించారు. నంద్యాలలో ఇటీవల వరుస సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఎప్పుడు ఏసంఘటన జరుగుతుందో అని ప్రజలు హడలెత్తి పోతున్నారు. కూల్చివేతలు తప్ప అభివృద్ధి చేతగాని ఈ అసమర్థ ముఖ్య మంత్రి పరిపాలించడం మన దుస్థితి అని టీడీపీ నాయకులు ఆరోపించారు. 70 ఏళ్లుగా ఈప్రాంతంలో నివాసం ఉంటున్నామని కనీసం స్థలాలు ఎక్కడో



చూపించి రోడ్డు చూపించి పొలాల్లో ఎలా కాపురం చేయాలంటూ బాధితులు పేర్కొంటున్నారు.పేద ప్రజల నివాసాలనుఅర్ధరాత్రి పడు కున్న సమయంలో కూల్చివేయడం ప్రభుత్వం నిరంకుశ ధోరణి కనిపిస్తుందన్నారు. మహిళలు కన్నీరు పెట్టుకున్నా కనికరించకపోవడం విశేషం. ఓట్ల వేసి ఈప్రభుత్వాన్ని గెలిపించుకున్నామని మాబ్రతుకులు ఈవిధంగా కూలుతాయని అనుకోలేదని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. తాతిరెడ్డి తులసిరెడ్డి బాధిత కుటుంబాలను ఓదారుస్తూ కూలగొట్టిన ఇళ్ల దగ్గర మహిళలతో ఫోటోలు దిగి భద్రపర్చుకోవాలని న్యాయపరంగాఎదుర్కొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. చిన్నారులను సైతంవదలకుండా బాధిత మహిళలను, యువకులను శిరివెళ్ల, పాణ్యం, నంద్యాల, తదితర పోలీసుస్టేషన్లకు తరలించారు.

**అరెస్టుతో ఉద్రిక్తతలు:** నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో భూమా బ్రహ్మానందరెడ్డి నిరసన వ్యక్తంచేస్తూ అక్కడే ధర్నా కార్యక్రమం నిర్వహించారు.పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితులు జాతీయ రహదారి వెంట నినాదాలు చేస్తూ ఎంపీ, ఎమ్మెల్యేలు మా ఓట్ల కోసం వచ్చినప్పుడు సమాధానం చెబుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గోవిందనాయుడు, సుధాకర్, మిద్దె హుసేని, కౌన్సిలర్లు మాబువలి, పిచ్చికె నాగార్జున, జైనాబీ, శ్రీదేవి, మాజీకౌన్సిలర్లు కొండారెడ్డి, కొమ్ము శ్రీహరి, జయసింహారెడ్డి, విశ్వంతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:04 AM Page 1






ఆదివారం మహబూబ్‌నగర్‌లో రాయచూర్-కాచిగూడ మధ్య రైలును ప్రారంభించిన ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై తదితరులు

# 14నుంచి బడులకు దసరా సెలవులు

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అక్టోబరు 14 నుంచి బడులకు శెలవులు ప్రకటించారు. 24వరకు దసరా శెలవులు కొనసాగుతాయి. ప్రభుత్వం ఆ మేరకు అన్ని పాఠశాలలకు ఉత్తర్వులను పంపించింది. ప్రభుత్వ బడులతో పాటుగా అన్ని పాఠశాలలు విధిగా ఈ శెలవులను పాటించాల్సి ఉంటుంది. శెలవుల్లో బడులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. రాష్ట్రంలో ఈ నెల3 నుంచి 6వరకు పాఠశాల విద్యాశాఖ అసెస్ మెంట్‌హ(ఎఫ్ఏ)-2 పరీక్షలు నిర్వహిస్తుంది. అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తారు. ఉమ్మడి ప్రశ్నాపత్రం ఆధారంగా పాత పద్ధతిలోనే పరీక్షలు జరుగుతాయి. ప్రశ్నా పత్రాలను పరీక్ష జరిగే రోజు మండల విద్యాశాఖాధికారులు,ప్రధానోపాధ్యాయులకు పంపిస్తారు. పరీక్షకు గంట ముందు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశ్నా పత్రాలు పంపాలని ఇప్పటికే ఎంఈవోలకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసారు. 9,10 తరగతుల విద్యార్థులకు రోజుకుఉ రెండు పరీక్షలు ఉదయం,6.7,8 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం పరీక్షలు ఉంటాయి. ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు ఉదయం ఒక పరీక్ష, మధ్యాహ్నం ఇంకో పరీక్ష నిర్వహిస్తారు. 10వ తేదిలోగా సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందిస్తారు. ఈ పరీక్షల్లో విద్యార్థులకు లభించిన మార్కులను ఆన్‌లైన్ పోర్టల్‌లో విధిగా నమోదు చేయాలని అన్ని యాజమాన్య పాఠశాలలకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. 10వ తేదినే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తారు. వారికి తమ పిల్లల విద్యా ప్రగతిని వివరిస్తారు.

## తెలంగాణలో దసరాకు 5,265 ప్రత్యేక బస్సులు: ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని సొంత ఊర్లకు వెళ్లే వారి సౌకర్యార్థం 5,265 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనర్ వెల్లడించారు. వీటిల్లో సాధారణ చార్జీలనే వసూలు చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఈ నెల 13వ నుండి 25 వరకూ ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిలో 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. అయితే 22, 23, 24 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అవసరాన్ని బట్టి మరిన్ని ప్రత్యేక సర్వీసులను నడుపుతామని తెలిపారు. గత ఏడాది 4,280 బస్సులు నడపగా, ఈ సారి 20 శాతం అదనంగా ఏర్పాటు చేశామన్నారు. జంటనగరాల నుండి రాష్ట్రంతో పాటు, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు.

# లాభాల బాటలోకి రైతులు

ముఖ్యమన్నారు. బయ్యర్లు, రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేసారు. బయ్యరు ఆర్డర్ చేయగానే మూడు, నాలుగు రోజుల్లో పంటల డెలివరీ అయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. లాజిస్టిక్స్ ఉండాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు. డెలవరీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు. అన్నింటికి మించి క్వాలిటీకి పెద్ద పీట వేయాలన్నారు. ప్రభుత్వం ఆ దిశలో చర్యలను పకడ్బందిగా తీసుకుంటుందన్నారు. గడిచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్ల ధరల స్థిరీకరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులన్నింటికి కనీస గిట్టుబాటు ధర చెల్లింపు జరగాలన్నారు. రైతులు తమ పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వరదలకు, భారీ వానలకు తడిసిన పంటలను సైతం కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అవసరమైతే వ్యవసాయ ఉత్పత్తులు ఏ పరిస్థితుల్లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని వెల్లడించారు. రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన(మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు) సెంటర్లుగా తీర్చిదిద్దాలన్నారు. ఇందు కోసం రూ.9093కోట్లు వ్యయం అవుతుందన్నారు ఎక్కడ, ఎందుకు వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావడం లేదో అధికారులు గమనించాలన్నారు. దీనిపై ఆయా జిల్లాల్లో ఉన్న సంబంధిత జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. రేట్లు తగ్గించి ఇస్తున్న వారిపై జేసీలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా ఆయా పరిధి రైతుభరోసా కేంద్రాలు(ఆర్బీకెల)ల్లోని వ్యవసాయ సహాయకులు స్పందించి వ్యవసాయ ఉత్పత్తులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదనే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఆయన నివేదికలు, సమాచారం ఆధారంగా ధరలను నియంత్రిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా గిట్టుబాటు ధరలు చెల్లించాలన్నారు. ఎంఎస్‌పీల కన్నా తక్కువ ధరకు ధాన్యం కొనుగోళ్ళు జరుగుతున్నాయనే ఆరోపణలు రాకూడదన్నారు. సీఎం యాప్( కాంప్రహెన్సివ్ మానిటరింగ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొక్యూరుమెంటు) పనితీరు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నారు. కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధర ఉందని అలర్ట్ వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్ళల్లో 30శాతం స్థానికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా చర్యలుచేపడుతున్నామన్నారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతు ధరలు లభిస్తున్నాయా ? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు. ఆ సమాచార నివేదికలను అలర్ట్స్‌ను ప్రతి రోజు పరిశీలించాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. పంటలకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు. అన్ని రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, కూడళ్ళల్లో మద్దతు ధరల పోస్టర్లను ప్రదర్శించాలని సీఎం జగన్ ఆదేశించారు. ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విషయంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు.

## 'సుప్రీం'లో రేపు చంద్రబాబు కేసు విచారణ

గిరి ఎంఎల్ఏ ఆళ్ళరామకృష్ణారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ ఈ నెల 4న సుప్రీం కోర్టు ముందుకు రానున్నట్లు సమాచారం. ఈ కేసులో చంద్రబాబు ప్రమేయంపై ఆళ్ళ రామకృష్ణారెడ్డి సిబిఐ విచారణను కోరారు. చంద్రబాబు ప్రస్తుతం ఏపీ శాసనసభలో విపక్షనేతగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు.

## నేడు చంద్రబాబు, భువనేశ్వరి నిరశన దీక్ష

గాంధీ జయంతి సందర్భంగా గాందేయ మార్గంలో వారు ఈ దీక్ష చేస్తారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ దీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు ఈ దీక్షలు చేపట్టనున్నారు. ఎక్కడ అందుబాటులో అక్కడ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు, ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణలు దీక్షలో పాల్గొనే అవకాశం ఉంది. స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు 20రోజులకు పైగా రాజమండ్రిసెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉంటున్నారు. ఆయన ఏసీబీ, హైకోర్టుల్లో దాఖలు చేసిన పిటిషన్‌లు ఇంకా విచారణ పరిధిలో ఉన్నాయి. తనపై నేరాభియోగాలు, కస్టడీ తదితరాలను క్వాష్ చేయాలంటూ చంద్రబాబు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సుప్రీం కోర్టులో ఈ నెల 3న విచారణకు రానున్నది. ఇదే సందర్భంలో ఆయన కుమారుడు లోకేష్‌కు ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో సీఐడీ నోటీసులు జారీచేసింది. ఈ నెల 4న తమ కార్యాలయానికి విచారణకు రావాలని సీఐడీ లోకేష్‌ను కోరింది. ఇక మిగిలిన కేసుల్లో ఆయన బెయిల్ పిటిషన్లుపై ఏపీ హైకోర్టు ఈ నెల 4కు విచారణవాయిదా వేసింది. అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ పరిణామలన్నింటిని టీడీపీ శ్రేణులు తీవ్రంగా పరిగణిస్తున్నాయి. తమ నేతలపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆందోళన చేస్తున్నారు. నిరసన దీక్ష ఆ ఆందోళనల్లో భాగమే!




ఆదివారం తవాంగ్‌లో మారథాన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు, అరుణాచల్ సీఎం పెమా ఖండు

# మేం పాండవులం, గెలుపు మాదే

ఉన్న వైకాంగ్రెస్ పార్టీ నేతలను ఎలా ఎదుర్కోవాలో నాకు బాగా తెలుసు అన్నారు. మెగా డీఎస్సీ కోరుకుంటున్న అందరికి తాము అండగా ఉంటామన్నారు. 30వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారు. 2018 నుంచి డీఎస్సీ ప్రకటన రాలేదన్నారు. డీఎస్సీ కోచింగ్‌కు అవనిగడ్డ ప్రధాన కేంద్రం అన్నారు. డీఎస్సీ వేస్తామని జగన్ హామీని ఇచ్చారు. ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. పోలీసు ఉద్యోగి కష్టాలు తనకు బాగా తెలుసునన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందన్నారు, తాము అధికారంలోకి రాగానే వారి రుణం తీర్చుకుంటామన్నారు.. డబ్బు మీద, భూమి మీద నాకు ఎప్పుడు కోరిక లేదన్నారు. నా నైతిక బలంతోనే ఎంతో బలమైన జగన్‌తో గొడవ పెట్టుకున్నానన్నారు. ఈ పదేళ్ళలో మా పార్టీ అనేక ఇబ్బందులు పడ్డది. దెబ్బలు తిన్నది. ఆశయాలు, విలువల కోసం మేము పార్టీని నడుపుతున్నామన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలని ఎప్పుడు అనుకుంటాన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఓట్లు చీలనివ్వమని చెప్పానన్నారు. మనకు పార్టీల కంటే ఈ రాష్ట్రం చాలా ముఖ్యమన్నారు, రాష్ట్ర యువత తమను కాదని ఎంతో విలువైన దశాబ్ద కాలం కోల్పోయారన్నారు. కానిస్టేబుల్ అభ్యర్దుల నియామక ప్రక్రియలోనూ అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. అవనిగడ్డలో అడ్డగోలుగా ఇసుక దోపిడి జరుగుతొందన్నారు. జగన్ ముద్దుపారిపాలతో పదేళ్ళ జనంలో తిరిగారు. జగన్‌ను దేవుడని మొక్కితే, ఆయన దయ్యమై ప్రజలను పీడిస్తున్నారన్నారు. కృష్ణా జిల్లాలో 86 ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి మంచినీరు అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పట్టిపీడిస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ మహమ్మారికి, జనసేన- తెలుగుదేశంపార్టీ వ్యాక్సినే లాంటి మందు అన్నారు. మనల్ని కులాలుగా వేరు చేస్తున్నారు. కులం కంటే మానవత్వం గొప్పది, తానునేప్పుడు ఎవరిలో కులం చూడలేదన్నారు. వారిలోని మంచి గుణాన్ని చూసానన్నారు. ప్రతి ఒక్కరిలో గుణం, ప్రతిభ, సామర్థ్యం మాత్రమే చూస్తానన్నారు. ఏపీ అభివృద్దినిఇ వైకాంగ్రెస్‌పార్టీ ఫ్యాన్‌కు ఉరివేసారన్నారు.. సైకిల్, గ్లాస్ కలిసి ఫ్యాన్‌ను తరిమేయడం ఖాయమన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ఫ్యాన్‌కుఉ కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదన్నారు. జగన్ పరిస్థితి ఓటమికి ముందు హిట్లర్ పరిస్థితిలా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 175 కాదు, 15 సీట్లు కూడా రావన్నారు. ఏపీలో పరిస్థితులు దారుణంగా ఉన్నా, తానేప్పుడు ప్రధానికి వైఎస్ జగన్ ఇబ్బంది పడుతున్నారని చెప్పలేదన్నారు. నా నేల కోసం నేను పోరాడుతాను, అంతే కాని దేహీ అని ఎవ్వర్ని అడగనన్నారు. ఓట్లు కొనడానికి నా దగ్గర డబ్బులు లేవు. ప్యాకేజీలు తీసుకున్నాననే సన్నాసులకి ఏం చెప్పగలమన్నారు. ఒకప్పుడు మాదాపూర్‌లో 10 ఎకరాలు కొనుక్కొని ఉంటే ఇప్పటికి రూ. వేల కోట్లు ఉండేవన్నారు. నాకు డబ్బుమీద వ్యామోహం లేదు. లోకం పచ్చగా కనబడినట్లు కనబడుతుంది. రెండు దశాబ్దాలు రాజకీయాల్లో పనిచేస్తానన్నారు. ఈ ప్రాసెస్‌లో సీఎం పదవి వచ్చినా స్వీకరిస్తాను, అలా అని పదవుల కోసం వెంపర్లాడన్నారు. ఏపీ నుంచి 3లక్షలకుపైగా కుటుంబాలు వలస వెళ్ళిపోయారన్నారు. 3.88లక్షల మంది విద్యార్థులు డ్రాపవుట్ అయ్యారు. 5నుంచి 15 ఏళ్ళలోపు 62,754 మంది చిన్నారులు చనిపోయారు. ఈ పరిస్థితులపై ఏపీ ప్రభుత్వం శ్వేత పత్రం ఇవ్వాలన్నారు. బెదిరింపులకు తాము భయపడమన్నారు. భగత్‌సింగ్‌కు వారసులన్నామన్నారు. జగన్ ఇప్పుడు ఓటమి భయంతో ఉన్నారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తులు కొరుతున్నానన్నారు. జనం తన వెంట ఉంటారనే భ్రమల్లో జగన్ ఉన్నారన్నారు. జగన్‌కు జనం గట్టిదెబ్బ కొడాతారన్నారు. రాష్ట్రంలో ఫ్యాన్ నమ్ముకుంటే భారీ విద్యుత్తు చార్జీల వడ్డింపు జరుగుతుందన్నారు. పవన్ కల్యాణ్ వారాహి యాత్రతో దివిసీమ సందడిగా కన్పించింది. టీడీపీతో పొత్తు ప్రకటన అనంతరం తొలిసారిగా పవన్ వారాహి యాత్ర జరగడంతో ఉభయ పార్టీల కార్యకర్తలు భారీగానే తరలివచ్చారు.

### వారం - వర్జ్యం

తేది : 02-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
తదియ ఉ.7.36, భరణి సా.6.24,
వర్జ్యం లేదు. దు.మ.12.20-1.08,
2) మ.2.44-3.31
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ.7.30-9.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** వృత్తి,ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ వైపు మొగ్గు చూపుతారు.

**వృషభం :** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు.

**మిథునం :** మీ మాటలకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తారు.

**కర్కాటకం :** కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలున్నాయి.

**సింహం :** ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. నిష్కారణమైన కలహాలకు మౌనమే శరణ్యం.

**కన్య :** ఆవేశానికన్నా ఆలోచనకు ప్రాధాన్యతనిస్తారు. చెల్లింపులను సకాలంలో చెల్లించగలుగుతారు.

**తుల :** రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది. వాగ్వివాదాలకు చోటు కల్పించరు.

**వృశ్చికం :** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి.

**ధనుస్సు :** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. ప్రత్యర్థివర్గంపై విజయం సాధిస్తారు.

**మకరం :** వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు. స్థిరాస్తుల తాలూకా వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**కుంభం :** పేరు ప్రఖ్యాతలను కలిగి ఉంటారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**మీనం :** ఆర్థికస్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులు పెడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేస్తాం..

## బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్‌ది ఒక్కటే డీఎన్ఏ

## తెలంగాణలో అభివృద్ధి పనులకు ప్రారంభానికి ప్రధాని వస్తే సీఎంకు తీరిక లేదు..

## కెసిఆర్ మాటలు కోటలు దాటుతాయి..అడుగు ఫాంహౌస్ దాటదు..

## తెలంగాణలో నిజాం, రజాకార్ల పాలన..

## తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు జాతి గర్వించదగ్గ విషయం..

## భూత్పూర్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ి సమ్మక్క -సారక్క పేరుతో గిరిజన విశ్వ విద్యాలం ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్నిచ్చింది.. పసుపు రైతులు తమకు పసుకు బోర్డు కావాలని పోరాటాలు, ఉద్యమాలు చేశారు.. అది బీజేపీ హయాంలోనే నెరవేరింది.. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం అంగీరించడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయం.. బీజేపీ కార్యకర్తగా నేను గర్వపడుతున్నా" నని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని అమిస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ నేడు ఎలా మారిందో ప్రజలు గమనించాలన్నారు. ఇంత దరిద్రపు ముఖ్యమంత్రిని, మోసపూరితమైన, అబద్దాలు మాట్లాడే ముఖ్యమంత్రిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లు తెలంగాణకు ఖర్చు చేస్తే కేసీఆర్ మాత్రం కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ అబద్దపు ప్రచారం చేస్తున్నారన్నారని చెప్పారు. రూ.1350 కోట్లతో ఎయిమ్స్ హాస్పిటల్ బిల్డింగ్‌కు శంకుస్థాపన సీఎం కేసీఆర్‌కు కార్యక్రమానికి రావడానికి తీరిక లేదన్నారు. రామగుండంలో రూ.6500కోట్లతో తెలంగాణ రైతులకు యూరియా పరిశ్రమ ప్రారంభిస్తే ప్రారంభానికి రావడానికి సీఎంకు తీరిక లేదన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రారంభిస్తే ప్రధాని వస్తే సీఎంకు తీరికలేదన్నారు. రూ.425కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ఫౌండేషన్ వేస్తే కేసీఆర్‌కు తీరికలేదన్నారు. రూ.30వేల కోట్లతో అనేక రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తే ముఖ్యమంత్రికి తీరికలేదన్నారు. ముఖ్యమంత్రి మాత్రం ఫాంహౌస్‌లోనే ఉంటాడని, ఆయన మాటలు కోటలు దాటుతాయని, అడుగు మాత్రం ప్రగతి భవన్ దాటదన్నారు. లక్ష కోట్లతో జాతీయ రహదారులు ప్రారంభిస్తే ప్రధాని మోడీ వచ్చినా మన ముఖ్యమంత్రికి మాత్రం తీరిక ఉండదన్నారు. తెలంగాణలో నిజాం, రజాకార్ల పాలన ఉందన్నారు. కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ, అవినీతి పార్టీ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలవి కుటుంబ పాలన అని, రెండు పార్టీలకు గురువు మూర్ఖుడు అసదుద్దీన్ ఓవైపీ అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు అమ్ముడుపోతారని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మజ్లిస్‌కు ఓటిసినట్లేనని, ఆ మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనన్నారు. హైదరాబాద్‌లోని గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేయాలని, కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపించాలన్నారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:01/10/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 886490
2nd Prize Rs.7000/- 61955
3rd Prize Rs.3500/-
15993 29732 40398 49096 50730
59183 70562 85561 92738 92871
4th Prize Rs.200/-
0390 2129 2366 3180 4553 4804 5682
5882 9098 9243
5th Prize Rs.100/-
0493 2716 3054 3744 5081 5258 5924
7037 8395 9820
6th Prize Rs.50/-
0035 1477 3122 4434 6651 8012 9232
0087 1541 3216 4467 6776 8032 9280
0126 1576 3287 4661 6903 8083 9391
0146 1624 3368 4706 7041 8204 9630
0215 1727 3608 4714 7161 8264 9662
0254 1779 3619 5044 7208 8376 9663
0266 1913 3625 5246 7259 8430 9694
0352 2300 3650 5649 7329 8536 9769
0461 2421 3684 5711 7422 8538 9792
0777 2573 3784 6040 7476 8722 9925
0844 2767 3815 6065 7480 9006
0908 2785 3855 6133 7582 9010
0934 2843 4061 6598 7735 9034
1354 3042 4110 6601 7739 9135
1395 3105 4185 6645 7979 9210

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 491932
2nd Prize Rs.7000/- 12190
3rd Prize Rs.3500/-
11706 13290 17999 20610 29602
31113 65228 66596 84133 88663
4th Prize Rs.200/-
1154 1880 2395 2470 2776 4346 6133
6540 8140 9165
5th Prize Rs.100/-
1751 2202 2355 2764 2837 3330 4450
4525 6013 8638
6th Prize Rs.50/-
0049 1143 2757 3877 5051 7521 9323
0062 1157 2869 3905 5118 7740 9329
0093 1346 2908 4010 5395 8215 9330
0201 1506 3032 4153 5466 8217 9436
0322 1523 3070 4338 5719 8222 9549
0338 1603 3071 4386 6010 8232 9598
0386 1627 3134 4393 6019 8244 9702
0514 1716 3367 4465 6835 8290 9715
0548 1777 3496 4527 6850 8393 9809
0674 1906 3534 4546 6993 8619 9830
0723 2086 3561 4603 7015 8623
0851 2311 3611 4608 7165 8792
0924 2545 3632 4693 7219 8849
0948 2583 3733 4791 7440 9006
0951 2621 3816 4825 7470 9182

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:01/10/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 265749
2nd Prize Rs.7000/- 69687
3rd Prize Rs.3500/-
11906 18191 28345 31067 33135
48422 74227 78263 84031 85769
4th Prize Rs.200/-
2611 2730 3157 3776 5006 6423 6548
7376 8397 9765
5th Prize Rs.100/-
0752 1100 1364 1415 1455 4785 5408
7967 8779 8975
6th Prize Rs.50/-
0075 1950 3635 5474 6534 7628 8983
0453 2103 3645 5487 6631 7652 9202
0496 2487 3654 5653 6681 7912 9266
0548 2702 3743 5729 6784 8072 9337
0657 2739 3793 5850 6809 8185 9399
0772 2763 3978 5910 6875 8215 9456
0791 2837 4081 5921 6906 8246 9461
1108 3018 4278 5958 7098 8266 9562
1123 3047 4367 6063 7122 8292 9809
1196 3131 4456 6085 7290 8452 9825
1278 3242 4532 6182 7337 8523
1407 3299 4616 6364 7434 8691
1457 3379 4828 6375 7504 8801
1832 3500 5266 6395 7548 8890
1837 3595 5441 6400 7626 8969

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 922571
2nd Prize Rs.7000/- 92739
3rd Prize Rs.3500/-
16189 20033 24829 25647 27944
66591 69907 75056 81190 88323
4th Prize Rs.200/-
1385 1549 3461 3478 4362 6122 6738
7379 7637 9571
5th Prize Rs.100/-
0824 1507 2011 2558 4664 4668 6267
6838 7819 9261
6th Prize Rs.50/-
0018 1893 3732 5843 7297 8185 9095
0301 1976 3752 6413 7335 8200 9267
0450 2028 3964 6427 7464 8268 9345
0520 2045 4065 6473 7502 8382 9592
0590 2090 4091 6631 7527 8414 9639
0687 2214 4291 6639 7718 8432 9745
0955 2225 4310 6668 7786 8517 9794
1049 2323 4881 6678 7828 8657 9856
1186 2419 5003 6827 7844 8666 9859
1303 2426 5162 6888 7846 8683 9897
1351 2450 5214 6976 7930 8743
1516 2719 5318 7129 7940 8776
1535 2952 5588 7220 7987 8832
1751 2999 5595 7244 8121 8911
1803 3298 5676 7281 8150 9017

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 815544
2nd Prize Rs.7000/- 66453
3rd Prize Rs.3500/-
09889 14507 18777 21806 27343
28442 56351 63957 67222 88981
4th Prize Rs.200/-
1422 1779 1787 1930 3741 4035 4090
4878 9416 9989
5th Prize Rs.100/-
0481 0639 1187 1377 3945 4056 4524
8662 8800 9737
6th Prize Rs.50/-
0138 2113 3297 5171 6492 8010 9446
0395 2139 3419 5317 6555 8046 9646
0406 2191 3548 5351 6561 8058 9653
0452 2217 3616 5516 6588 8114 9749
0480 2374 3753 5665 6617 8126 9767
0532 2424 3841 5675 7019 8206 9782
0560 2577 3933 5802 7098 8272 9826
0897 2597 3969 5901 7261 8562 9902
1172 2668 4370 5961 7273 8597 9937
1174 2690 4489 6116 7277 8850 9955
1193 2773 4593 6159 7564 8890
1427 2913 4811 6180 7669 9048
1447 2955 4828 6185 7740 9174
1797 2986 5029 6329 7836 9301
1859 3162 5151 6435 7984 9387

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 761177
2nd Prize Rs.7000/- 79177
3rd Prize Rs.3500/-
28266 39071 39156 39419 64521
68160 71396 72749 90401 97367
4th Prize Rs.200/-
2030 2304 3033 3503 4433 4629 6374
6540 8604 9295
5th Prize Rs.100/-
0849 1193 1675 3020 4431 6875 7537
8201 8409 8904
6th Prize Rs.50/-
0014 1475 3190 4419 6044 7914 9214
0074 1639 3399 4593 6226 7941 9323
0314 1774 3512 4846 6305 8176 9391
0340 1780 3537 4857 6317 8195 9618
0443 1792 3650 5135 6619 8205 9711
0747 2086 3692 5178 6633 8265 9830
0760 2145 4109 5186 6699 8345 9839
0936 2166 4141 5217 6838 8453 9868
0979 2330 4153 5417 7287 8588 9872
1016 2364 4208 5581 7305 8646 9970
1067 2393 4257 5622 7494 8882
1333 2659 4338 5703 7523 9036
1413 2677 4377 5835 7743 9137
1416 3097 4407 5871 7753 9148
1420 3108 4415 5957 7907 9193

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 621723
2nd Prize Rs.7000/- 86973
3rd Prize Rs.3500/-
09331 16375 20753 22208 33965
37002 55591 55813 58396 89293
4th Prize Rs.200/-
0135 0694 1396 2130 2431 4173 4446
4899 7926 8814
5th Prize Rs.100/-
0221 0275 0748 2483 4836 5249 5746
5945 7175 7213
6th Prize Rs.50/-
0057 1144 3202 4862 6177 7929 8709
0122 1248 3203 5261 6232 8015 8970
0195 1445 3675 5325 6406 8026 9101
0345 1609 3775 5392 6558 8064 9305
0488 1651 3810 5439 6599 8067 9430
0511 1892 3819 5498 6691 8110 9445
0520 1902 3907 5608 6719 8116 9454
0781 1971 3936 5694 6781 8209 9749
0784 1983 4267 5752 7026 8276 9889
0807 2299 4321 5791 7060 8302 9971
0820 2644 4410 5825 7102 8356
0962 2645 4515 5899 7267 8428
1101 2803 4592 5950 7289 8431
1103 2829 4746 5964 7551 8441
1125 2964 4799 6154 7923 8551

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 948858
2nd Prize Rs.7000/- 51407
3rd Prize Rs.3500/-
05228 07530 11365 14590 16672
19265 39162 78744 84547 98737
4th Prize Rs.200/-
1149 1415 2825 3033 4212 4715 5304
6199 9793 9842
5th Prize Rs.100/-
0312 2457 3317 4940 6468 7781 8354
8726 8762 9298
6th Prize Rs.50/-
0054 1349 2431 3931 5006 6929 8971
0066 1404 2487 3964 5016 6956 8980
0138 1482 2573 4234 5274 7019 9004
0168 1484 2585 4256 5296 7517 9067
0201 1513 2745 4336 5865 7553 9172
0292 1605 2815 4359 5883 7575 9211
0334 1624 2973 4403 5911 7659 9262
0483 1627 3040 4525 5960 7672 9291
0510 1805 3231 4578 6077 7874 9404
0723 1837 3327 4609 6134 8205 9572
0840 1948 3355 4651 6168 8314
0888 2045 3419 4720 6444 8540
0925 2113 3621 4845 6485 8564
0994 2196 3652 4930 6521 8815
1263 2295 3788 4955 6812 8870

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:01/10/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 155307
2nd Prize Rs.7000/- 47922
3rd Prize Rs.3500/-
17515 22908 27173 32047 58847
59129 77229 80242 83625 84650
4th Prize Rs.200/-
0712 0764 2238 6329 6525 6534 7431
8348 8998 9108
5th Prize Rs.100/-
0489 0602 2406 2971 4341 4906 7816
8130 8313 9313
6th Prize Rs.50/-
0013 1715 2890 4155 6234 7635 9013
0501 1746 2981 4193 6265 7647 9098
0526 1766 3045 4218 6295 7667 9306
0659 1780 3246 4526 6319 7737 9347
0713 1870 3472 4815 6334 7859 9481
0789 2135 3474 4890 6465 7999 9490
0890 2245 3709 5177 6629 8188 9552
0924 2268 3746 5195 6860 8432 9811
0948 2329 3873 5287 7149 8525 9903
1281 2399 3884 5345 7204 8575 9936
1358 2561 3916 5528 7325 8672
1437 2588 3917 5545 7359 8677
1517 2696 4001 5843 7379 8759
1615 2706 4031 5923 7385 8907
1660 2722 4048 6051 7417 8933

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 748426
2nd Prize Rs.7000/- 83100
3rd Prize Rs.3500/-
01534 09351 16822 19881 31866
55411 64802 72249 79260 96947
4th Prize Rs.200/-
0479 1230 1634 1794 1970 5458 6087
6192 6713 7320
5th Prize Rs.100/-
1355 1385 3333 4568 5011 7977 8354
9026 9155 9330
6th Prize Rs.50/-
0086 2058 4527 5409 6463 7872 9410
0241 2071 4534 5412 6540 7889 9528
0278 2097 4797 5434 6632 7922 9654
0312 2363 4860 5472 6710 7999 9695
0625 2371 5003 5573 6714 8037 9698
0751 2458 5046 5960 6778 8173 9727
0980 2947 5072 5999 6823 8234 9791
1288 3793 5176 6013 6951 8243 9845
1333 3916 5212 6064 7035 8439 9884
1338 3930 5252 6140 7099 8513 9927
1706 4027 5276 6296 7530 8525
1717 4062 5288 6314 7589 8743
1748 4192 5297 6382 7605 8814
1766 4359 5322 6415 7761 9126
1872 4493 5357 6436 7859 9203

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:01/10/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 173205
2nd Prize Rs.7000/- 95611
3rd Prize Rs.3500/-
16653 27218 27724 38174 38996
49802 51514 62330 73970 84556
4th Prize Rs.200/-
0451 0952 2139 4250 5071 6067 6319
7409 8541 9141
5th Prize Rs.100/-
0404 0642 2112 3207 5636 6010 7834
8837 8936 9214
6th Prize Rs.50/-
0125 1817 3178 4826 6134 7135 8644
0155 2035 3286 4917 6277 7244 9178
0177 2107 3397 5042 6329 7361 9367
0227 2282 3520 5175 6332 7383 9499
0269 2289 3767 5240 6370 7385 9714
0479 2310 3985 5369 6387 7559 9762
0483 2492 4283 5390 6501 7567 9798
0644 2563 4362 5448 6576 7676 9800
0861 2777 4456 5546 6634 7743 9940
0926 2792 4480 5620 6789 7831 9989
0994 2840 4535 5664 6818 7869
1100 3059 4584 5831 6828 8078
1168 3098 4669 6015 6853 8125
1593 3130 4715 6038 6919 8175
1693 3137 4805 6113 7134 8357

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 315535
2nd Prize Rs.7000/- 59490
3rd Prize Rs.3500/-
15632 26599 37382 48421 59722
61550 61887 72796 83913 94519
4th Prize Rs.200/-
0417 0618 4113 4382 4608 4671 5297
6659 6789 7437
5th Prize Rs.100/-
1875 2008 2216 2868 3484 3617 3725
3961 5500 7321
6th Prize Rs.50/-
0022 1935 3843 5233 6499 7887 8902
0043 1985 3964 5258 6502 7932 8966
0120 2136 4015 5354 6514 7941 9375
0275 2184 4078 5415 6520 7953 9381
0749 2260 4203 5430 6604 7972 9537
0887 2415 4246 5587 6692 8239 9552
1094 2436 4364 5638 7122 8247 9591
1154 2444 4505 5650 7145 8302 9710
1580 2714 4516 5655 7198 8340 9965
1619 3044 4528 5778 7348 8368 9998
1704 3106 4629 5785 7461 8380
1717 3167 4844 5875 7508 8390
1774 3290 4857 6096 7563 8398
1888 3692 4918 6260 7573 8684
1927 3808 4967 6437 7681 8854


SAGARMALA
PM Gati Shakti
Ministry of Ports, Shipping & Waterways
Government of India
G20 भारत 2023 INDIA
स्वच्छ भारत
అనుసంధానం | సహకారం | సృష్టి
తో
ప్రపంచ స్థాయి
సముద్ర వ్యాపారం
భారతీయ
శిఖరాగ్ర సమావేశం
2023
"ఈ భారతీయ సముద్ర వ్యాపార శిఖరాగ్ర సమావేశం ద్వారా ప్రపంచ దేశాలను మన దేశానికి వచ్చి మన సముద్రయాన వ్యాపార పురోగతిలో భాగం కావలసినదిగా నేను ఆహ్వానిస్తున్నాను. భారతదేశం, ప్రపంచ నీలి ఆర్థిక రంగ సముద్ర వ్యాపార సారధ్యంలో మరింత ఉజ్వల అభివృద్ధి సాధించడానికి దృఢ దీక్షతో అడుగులు వేస్తోంది."
— గౌ॥ నరేంద్ర మోదీ
భారత ప్రధాని
మన జీవితాలకు అత్యంత అవసరమైన ఐటమ్‌ల రవాణాకు ప్రపంచంలో అత్యంత సామర్థ్యం ఉన్నసాధనంగా షిప్పింగ్, సేవలు కొనసాగిస్తోంది
పెట్టుబడి సదవకాశాలు
₹10 లక్షల కోట్ల విలువైనవి
17th 18th 19th అక్టోబరు
MMRDA గ్రౌండ్స్
BKC, ముంబై
పెట్రోలియం ఉత్పత్తులు
ఎరువులు
ఎలక్ట్రానిక్ ఐటమ్‌లు
పంచదార, తిండి గింజలు బొగ్గుమరియు ముడి ఖనిజాలు
70+ దేశాలు
40+ అంతర్జాతీయ ప్రఖ్యాత వక్తలు
50+ జాతీయ ప్రఖ్యాత వక్తలు
150 జాతీయ మరియు అంతర్జాతీయ ప్రదర్శనశాలలు
50000+ సందర్శకులు
400+ విదేశీ ప్రతినిధులు మరియు పెట్టుబడిదారులు
సముద్రయానం ద్వారా భారతదేశపు వార్షిక వ్యాపారం
95% పరిమాణంచే
70% విలువచే
ఇప్పుడే నమోదు చేసుకోండి
https://maritimeindiasummit.com
అధిక సమాచారానికి ఇక్కడ స్కాన్ చేయండి
Shipmin_India
ShipminIndia
Shipmin_India
Sagarmala Project
Sagarmala.gov.in / shipmin.gov.in

2-10Pg4F :Layout 1 1/1/02 5:57 AM Page 1



వార్త

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.

-ఐజక్ గోల్డ్‌బర్గ్

# మాటల్లోనే 'గాంధీయిజం'!

'కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడో కవి. నిజమే గాంధీ మహాత్ముడు నేడు ఉండిఉంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులై పారి ఉండేదా అని అందరిని వేధిస్తున్న ప్రశ్న. సోమవారం అక్టోబరు రెండున దేశవ్యాప్తంగా గాంధీమహాత్ముని జయంతి జరుపుకుంటారు. ఛోటా నాయకుల నుంచి దేశ నాయకుల వరకు ఢిల్లీ, నుంచి గల్లీ వరకు ఎవరి స్థాయిలో వారు శ్రద్ధాంజలి ఘటిస్తుంటారు. ఆయన చూపే మార్గంలో నడవాలని దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీ మహాత్ముని సమాధి వద్దకు ప్రధాన మంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు ఒకరేమిటి అందరూ వెళ్లి మహాత్ముని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు. హైదరాబాద్‌లో బాపూఘాట్‌కు పోయి రాష్ట్ర నాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నామని ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఈ ఒక్కరోజు మద్యం సేవించమని ప్రతిజ్ఞ చేసే నేతలు కూడా లేకపోలేదు. దీన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే ఉన్నాం. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా ఒకటి, రెండు రాష్ట్రాలు తప్ప మద్యం విషయంలో మహాత్ముడు ఏం చెప్పాడు, ఏం చేస్తున్నారు? విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులకే తెలుస్తుంది వాస్తవాలు ఏమిటో. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం.ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిందేకాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఆమేరకు ఎన్నో తీర్మానాలు కూడా చేశారు. మద్యానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలు కుటుంబాలే రోడ్డునపడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో దీన్ని అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాల గురించి ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారుచేసేవారిపై ఉక్కుపాదం మోపడంలో ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనున్నా, తాగి పదిమంది లోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులు అంటే ప్రజల్లో ఒకరకమైన హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. తాగుబోతులైన యువకులకు పెండ్లి కావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి స్వచ్ఛంద సంస్థలు, పాలకులు, రాజకీయ పార్టీలు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. కానీ మారిన పరిస్థితులు, కలుషితమైన రాజకీయాలు 1960 ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. మద్య నిషేధం వల్ల ఎంతో ఆదాయం కోల్పోతున్నామనే వాదనను లేవదీశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం అప్పట్లోనే యాభైకోట్ల రూపాయలకుపైగా ఉండడం, ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం, మరొకచోట నిషేధం లేకపోవడం వంటి కారణాలు ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం ద్వారా వంద కోట్లకుపైగా ఆదాయాన్ని పెంచుకోగలిగింది. ఇక అంచెలం చెలుగా పెరుగుతూ ఇప్పుడు వేలాది కోట్లకు చేరుకున్నది. అన్నింటికంటే సులభ ఆదాయమార్గంగా పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఒకదశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం సిండికేట్లు పెరిగిపోయాయి. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో 1990లో బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించడం వీరికితోడు కొందరు అధికారులు ఆనాడు కీలకబాధ్యతల్లో ఉన్న గవర్నర్ ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు. తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డి 1994ఏప్రిల్ 1 నుండి సారాను నిషేధించి పాక్షికంగా మద్యానికి అనుమతులు ఇచ్చారు. ఆతర్వాత ఎన్నికల నినాదంగా మార్చుకున్న ఎన్టీఆర్ సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టారు. ఇక దశలవారీగా తగ్గిస్తామని ఆ తర్వాత నేతలు హామీలిచ్చారు. తగ్గించడం అటుంచి దశలవారీగా పెంచుకుంటూపోతూనే ఉన్నారు.మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పెరుగుతున్నరోడ్డు ప్రమాదాల్లో యేటా వేలాది మంది అసువులు బాస్తున్న విషయం తెలియంది కాదు. ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న మాట వాస్తవమే. కానీ ఎన్ని కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికిపోతున్నాయో ఒక్కసారి ఆలోచించాలి.

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



## మౌలిక రంగాలపై దృష్టిసారించాలి

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3 శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3శాతం నుండి 4.3 శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీ కరిగిపోయాయి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

## బీటీ రోడ్డు నిర్మించాలి

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (జాతీయ రహదారి-65) వరకు రెండు దశాబ్దాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. పదేళ్ల క్రితం నుంచి పూర్తిగా ఈ రోడ్డు ధ్వంసమై,కంకర తేలి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఈ దారిలోదాదాపు 8గ్రామాల ప్రజలు హైదరాబాద్, చౌటుప్పల్‌కు వెళ్లడానికి అనుకూల మార్గంగా ఉంది. అంతేకాకుండా చుట్టుపక్కల కర్మాగారాల్లో, జిఎంఆర్ టోల్‌గేట్ పంతంగి వద్ద పనిచేయడానికికార్మికులు ఎంతోమంది వెళ్తుంటారు. ఈ రోడ్డులో ఒకానొక సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలూ ఉన్నాయి.రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం గత యేడాది రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు అడిగినా సమస్యను తీర్చడం లేదు.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

## ధరలు పెంచడమే అభివృద్ధా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకువచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలుఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు.

-జి.అశోక్, నల్గొండ జిల్లా

## ప్రశ్నించడం నేర్చుకోవాలి

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్న చూపుచూస్తారు. వాళ్లు మంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోట ప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరినీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## యువతకు అవకాశం ఇవ్వాలి

ఇటీవల కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామెగెలిచి దేశాన్ని,రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం. ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు.శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్నిస్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు.ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్ర్యపోరాటం నడిపి మన వాళ్లు ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరు పోతుంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

## వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈభూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

# గాంధీజీ మార్గం ఆచరణీయం


**మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానా లు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపిం చినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు.**



మేకిరి దామోదర్

ప్రపంచాన్ని అత్యంత ప్రభావితం చేసే పేరు ప్రఖ్యాతులు ఆర్జించాడు మహాత్మా గాంధీ. ఇదంతా అధికారంతోనో, ఆస్తిపాస్తులతోనో కాదు. కేవలం తాను నమ్మిన సత్యం, అహింస, సహాయ నిరాకరణ, శాంతిమార్గం ద్వారా భారతదేశానికి బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి కల్పించి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సాధించి పెట్టిన మహనీయుడు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబరు 2న గుజరాత్‌లోని పోరుబందర్లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు కరంచంద్ గాంధీ, పుత్లీబాయ్. గాంధీజీ భార్య కస్తూరిబా. 'నాలో ఏదన్నా పవిత్రత ఉందంటే దానికి కారణం మా అమ్మనే' అన్నాడు గాంధీ. ప్రేమ నిస్వార్థం, త్యాగం వంటి సుగుణాలను గాంధీజీ తన తల్లి నుండి పుణికి పుచ్చుకున్నాడు. వీరు బాల్యంలో రెండు నాటకాలు చూసినందువల్ల వాటి గాఢమైన ప్రభావం వీరిపై పడింది. వృద్ధులైన తల్లిదండ్రులను కావడిలో మోసిన శ్రవణుని భక్తి, సత్యాన్ని రక్షించేందుకు హరిశ్చంద్రుడు పడిన ఎన్నోకష్టాలు గాంధీజీ సున్నితమైన మనసును ప్రభావితం చేశాయి. ప్రాథమిక, మాధ్యమిక విద్యలో గాంధీజీ సాధారణ విద్యార్థి. వీరిలో విశేష గుణాలేమీ లేవు. 13వ యేటనే వీరికి బాల్య వివాహం కస్తూరిబాతో జరిగింది. ఆ తర్వాత చాలా సంపన్న కుటుంబాల పిల్లల్లాగా గాంధీజీ ఇంగ్లాండ్ వెళ్లి బారిష్టర్ చదివినారు. రెండు దశాబ్దాలకుపైగా అక్కడే ఉండిపోయారు. ఓ కంపెనీలో లాయర్ ఉద్యోగం కోసం దక్షిణాఫ్రికాకు వెళ్లాడు. అక్కడి ప్రవాస భారతీయుల హక్కుల కోసం, జాతి వివక్షపై పోరాడినాడు. స్వయంగా వర్ణ వివక్షను ఎదుర్కొని రైలుబోగి నుండి నెట్టి వేయబడిన గాంధీని స్వదేశానికి గోఖలే రప్పించారు.ఆ అవమాన భారం జాతీయ ఉద్యమస్ఫూర్తిని రగిల్చినది. భారత జాతి వీరికి ఘనస్వాగతం పలికింది. దాదాభాయి నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, తిలక్ తదితరులు గాంధీ కన్నా వయసులో పెద్దవారు. వీరు తమదైన శైలిలో పరాయి పాలనపై స్వతంత్ర ఉద్యమాన్ని నడుపుతున్నారు. అయినా ఉద్యమ సారథ్యం గాంధీకి అప్పగించారు. నెహ్రూ, పటేల్, సరోజినీ, సుభాష్, భగత్, మౌలానా, అంబేద్కర్, లాల్‌బహుదూర్ శాస్త్రి తదితరులు ఈయన కన్నచిన్నవారు. ఉద్యమాలలో అతివాద, మితవాద ధోరణుల భిన్న భావజాలలను, రెండు తరాలను కలుపుకొనిపోయే మార్గ నిర్దేశకత్వంతో తనవైపునకు తిప్పుకొని ఆత్మవిశ్వాసంతో తను నమ్మిన సిద్ధాంతాలతో గాంధీజీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినారు. బానిసత్వాన్ని నిరసిస్తూ దేశమంతా పర్యటించి ప్రజల కష్టాలను చూసి చలించిపోయారు.తిండి, బట్ట, గూడు లేని తీరుకు చలించి అర్ధనగ్నంగా వస్త్రాలను ధరించాడు. అహింసనే ఆయుధంగా ఎంచుకొని స్వతంత్ర పోరాటాన్ని సాగించారు. దేశభక్తి జీవితం కంటే గొప్పది మానవత్వం, దేశభక్తి కంటే గొప్పదని భావించి మానవతా వాదంతో ముందుకు సాగినారు.

చంపారన్‌లో రైతులకు అండగా నిలిచి రైతు బాంధవుడుగా విజయం సాధించారు. మనిషి ప్రాథమిక అవసరాలు అయిన తిండి, గూడు, గుడ్డ లేకుండా ప్రజలను బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడిపించడం సాధ్యంకాదని గ్రహించాడు. స్పష్టత, వనరులను సమకూర్చుకొని స్వపక్షంతోపాటు ప్రత్యర్థుల బలాబలాలు బేరీజు వేసుకుని వాస్తవ దృక్కోణంతో క్షేత్రస్థాయి నుంచి స్వాతంత్ర్యఉద్యమాన్ని సత్యం, అహింస పునాదులపై నిర్మించుకుంటూ ముందుకు సాగినారు. సత్యాగ్రహ ఆయుధంతో రౌలత్ చట్టంపై పోరాడి భారత జాతిని కార్యోన్ముఖులను చేసిన ధీశాలి. ఉప్పుపై పన్నుతో నిప్పులు చెరిగిన మహాత్ముడు దండియాత్రకు పూనుకున్నాడు.



నేడు మహాత్మాగాంధీ జయంతి

గాంధీ అడుగులో అడుగులు కలిపి దేశం మొత్తం 24 రోజుల పాటు సాగించిన పోరాటయాత్రను ప్రపంచ వ్యాప్తంగా 1350 పత్రికలు ప్రచురించాయి. ఈ సత్యాగ్రహాన్ని ప్రజలహక్కు సాధనకు ఒక మైలురాయిగా అభివర్ణిస్తూ ఆ పత్రికలు కీర్తించాయి. ప్రపంచం మొత్తం దృష్టిపడేలా ఈ సత్యాగ్రహం పనిచేసింది. దేశ ప్రజలందరిని స్వాతంత్ర్య పోరాటంలోకి నడిపించాడు.క్విట్ఇండియా అంటూ తెల్లదొరలపై 'లాంగ్‌మార్చ్' నిర్వహించి, వాడవాడలా స్వాతంత్ర్య కాంక్షను ఉధృతపరిచిన కర్మయోగిగా కీర్తించబడినాడు. ఆంగ్లేయులారా భారత్ వదలండి అనేది నినాదం అయింది. భారత జాతికి గాంధీజీ 'కరో యా మరో' (చేయి లేదా చావు) సందేశమిచ్చి ఉత్తేజపరిచాడు.ఈ ఆందోళన పూర్తిగా అహింసా మార్గంలో సాగాలని ఆశించాడుగాంధీ. కానీ అలా జరగలేదు. దేశంలో స్వాతంత్ర్య భావన ఉప్పెనలా ఎగిసిపడడంతో వేలాదిగా ప్రజలు బందీలయ్యారు. తుపాకి తూటాలకు బలయ్యారు. లాఠీ దెబ్బలు తిన్నారు.ఇలా బాపూజీ ఆశయాలకు ప్రభావితమైన భరత జాతి యావత్ పరిపూర్ణమైన విశ్వాసంతో ఆయన అడుగుజాడల్లో నడిచి స్వాతంత్ర్య సముపార్జనలో భాగస్వామ్యం కాగలిగింది.భిన్న భావాల సమూహాలు, విభిన్న పరిస్థితులు, అసమానతలు, మత విద్వేషాలు ఉన్న పరిస్థితుల్లో భరతజాతిని ఒక్కతాటిపై నడిపించడం సామాన్యమైన విషయం కాదు.స్వాతంత్ర్య పోరాటంలో గడ్డిపోచలు పేని గట్టి ఏనుగునే బంధించినట్లు బ్రిటిష్ మత్తగజాలను అహింస అనే ఆయుధంతో బాపు ఎక్కడో ఒకమూలనపిలుపునిస్తే, దేశం నలుమూలలా ఆసేతు హిమాచలం భరతజాతి హోరెత్తి పోరాడినారు. అది ఆయన సంఘటిత శక్తికి నిదర్శనం. ఢిల్లీలో గాంధీజీ నిరాహార దీక్షకు కూర్చుంటే గల్లీలోని వారందరూ అన్నం ముట్టుకోలేదు. 'గాంధీ మార్గం' అనేది నాలుగు అక్షరాల పదం కాదు.అక్షరాల అగ్నిపథం. నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతే ఆయనను మహాత్మున్ని చేసింది. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ రాజ్యమని బీరాలు పలికిన వారికి పడమట దారిచూపిన దృఢసంకల్పం గాంధీజీది.ఆ సంకల్ప స్ఫూర్తితో,ఆత్మవిశ్వాసంతో తరతరాల భరత జాతి నరకయాతనను తీర్చినారు. భరతమాత తలరాతను మార్చి విధాతగా వెలుగొందాడు. భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించిన అనంతరం కూడా ఎటువంటి పదవులను ఆశించలేదు. భారత జాతిపిత'గా పిలుస్తారు. ఆయన చివరకు గాడ్సే చేతిలో 1948 జనవరి 20న నేలకొరిగారు. సత్యశోధన ఆత్మకథతో తన జీవితం తెరిచిన పుస్తకం అని ప్రపంచం ముందు ఉంచారు. తన జీవితంలో మొత్తంగా 2,338 రోజులు అంటే ఆరు సంవత్సరాల నాలుగు నెలలు జాతి బానిసత్వ విముక్తి కోసం జైలుజీవితం గడిపారు. మార్టిన్‌లూథర్, నెల్సన్ మండేలా, దలైలామా, ఒబామా ఇలా పలువురికి ఆయన మార్గదర్శి.'ఇలాంటి వ్యక్తి ఈ భూమండలంపై మన మధ్య నడయాడాడంటే భావితరాలు నమ్మవు' అని ఐన్‌స్టీన్ అన్నారు. వీరికి 11భాషల్లో అద్భుత ప్రతిభ ఉంది.గాంధీ గారి బొమ్మతో ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలో 250 స్టాంపులు ఉన్నాయి. 70కిపైగా దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. మన దేశంలో 75ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకున్నాం.నాటి సంఘటనలను వారి, త్యాగాలను స్మరించుకోవడం అభినందనీయమే. కానీ ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన గాంధీజీ మార్గాన్ని ఆచరిండచంలో మన పాలకులు, పాలితుల్లోస్ఫూర్తికొరవడుతుంది. నేడు దేశంలోని తాజా పరిస్థితులు. నాడు మన మహాత్ముడు అర్థరాత్రి మగువ నడిస్తే,అదే స్వాతంత్ర్యం అన్నాడు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన మూడు కోతుల నీతికథ వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.. అర్థరాత్రే కాదు కదా! పట్టపగలే మగువే కాదు మాన్యులు కూడా బాట నడవరు పూట గడవదు భద్రత లేకుండా! అని సగటు భారతీయుడు ఆవేదన చెందుతున్నాడు. దీనిని సమిష్టి బాధ్యతతో నిర్మూలించుకోవాల్సి ఉంది. ప్రజలందరికీ సమాన స్వేచ్ఛ, బలవంతులకు, బలహీనులకు సమాన అవకాశాలు ఉండడం లేదు. జాతి నేతలు కాంక్షించినట్లు స్వేచ్ఛా, స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు అందివచ్చాయా అంటే? లేనే లేదు.ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం వర్ధిల్లుతుందాఅంటే? కానేకాదు. ఆదాయంలో అసమానతలు ఆకాశాన్నంటుతున్నాయి. మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానాలు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపించినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు. ●

# కౌలు రైతులకు భద్రత కల్పించాలి



తండ ప్రభాకర్ గౌడ్

వ్యవసాయం కౌలు రైతు పాలిట శాపంగా తయారైంది. ఒకవైపు అనావృష్టి మరోవైపు అతివృష్టి. కౌలు రైతుల కష్టాన్ని కన్నీటిపాలు చేస్తోంది. సాగు బడికి ఎలాంటి ప్రభుత్వాల సాయం లేకున్నా అప్పోసప్పో చేసి పంట సాగుచేసి ఎదుగుతున్న దశలో వరదలు, ప్రకృతి విపత్తులు రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునగడం, నేలలు కోతకు గురవటం, మళ్లీ సాగు చేయడానికి పెట్టుబడి లేకపోవడంవల్ల కౌలు రైతు నిరాశ చెందుతున్నాడు. సకాలంలో ప్రభుత్వాల సాయం అందకపోతే కౌలు రైతు పరిస్థితి ప్రమాదంలో పడుతుంది. దేశంలోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యవసాయ ఉత్పత్తిలో కౌలు రైతులు కీలక పాత్ర వహిస్తున్నారు. భూ యజమాని నుండి భూమిని ఒప్పందం ప్రకారం సాగుకు తీసుకొని సొంతపెట్టుబడితో రిస్క్‌తో కౌలు రైతులు సాగు చేస్తున్నారు.ఒక అంచనా ప్రకారం భారతదేశంలోని రైతులలో 20శాతం మంది కౌలు రైతులే. ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల మంది, తెలంగాణలో 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలుదారుల రక్షణ చట్టం1950, లైసెన్స్డ్ సాగుదారులచట్టం 2011 కౌలుదారుల రక్షణకై అనేకచర్యలు సూచించినా అవేవీ వీరి బాధలను దూరం చేయలేకపోతున్నాయి. కౌలు రైతులలో మూడు వంతులలో రెండువంతులు ఉండే వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల, రైతులు తగినంత పెట్టుబడి సాయంలేక వరుణుడి కరుణాకటాక్షాలపై ఆధారపడి సాగు చేస్తూ పత్తి, మిర్చి,వరి, మొక్కజొన్న లాంటి పంటలను అధికంగాసాగు చేస్తున్నారు. ఎన్నోఏళ్లుగా సాగుచేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదు.భూ సమస్యలు పెరిగినా నేటి పరిస్థితుల్లో యజమానులు రాతపూర్వక అగ్రిమెంటులు లేకుండా జాగ్రత్త పడుతూ కొద్ది సంవత్సరాలకే మరొకరికి కౌలుకిస్తూకౌలు రేట్లు పెంచుతున్నారు. సాగుదారులుగా ఎలాంటి పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకులనుండి రుణాలు, పంట నష్టపరిహారం, సబ్సిడీలు లాంటివి కౌలు రైతులకు అందడంలేదు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్రాలు అందిస్తున్న పంటసాయం నేరుగా భూ యజమానులకే అందుతుండడం వల్ల కౌలుదారులు నిస్సహాయులుఅవుతున్నారు. పెట్టుబడి కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, విత్తన కంపెనీలు, ఎరువులు, పురుగుమందుల దుకాణా యజమానులనాశ్రయించి నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలు,ప్రకృతి విపత్తులు వీరిని దారుణంగా దెబ్బతీస్తున్నాయి. అరకొరగా ప్రభుత్వం అందించే పంట నష్టపరిహారం వీరికి అందడంలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించే సమయంలో కొనేవారు లేకపోవడం, తక్కువ మద్దతు ధర, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తడం,కాటాలో మోసం, ఆలస్యంగా డబ్బులు ఇవ్వడం వంటి సమస్యలు వల్ల కౌలు రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకసారి కౌలు ధారయితే ఇక జీవితాంతం కౌలుదారే అన్నమాట నిజమయ్యేలా పరిస్థితులు నేడు దాపురిస్తున్నాయి. వ్యవసాయం లాభసాటిగా లేక కౌలురైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలు రేట్లు తరి భూమికి 25వేల రూపాయలు, కుష్కి పది నుండి 20వేల రూపాయలు చేరుకోవడం, కౌలు భూమి కోసం పోటీ పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాల సమస్య, వయస్సుభారం, కోతుల బెడద తదితర కారణాలవల్ల వీరికి అవస్థలు తప్పడం లేదు. కౌలుదారుల రక్షణకై ప్రభుత్వాలు ఇప్పటికైనా పటిష్టకార్యాచరణ రూపొందించాలి. సమగ్ర క్షేత్రస్థాయి పంటల సర్వే చేసి కౌలురైతుల వివరాలు సేకరించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదుచేయాలి. దీని ఆధారంగా వ్యవసాయ అధికారులు తహసిల్దార్లు, పరిశీలించి, రైతు గుర్తింపు కార్డులు జారీచేయాలి.ఈ కార్డు ఆధారంగా రైతుబంధు, కిసాన్ సమ్మాన్, రైతు భరోసాలాంటి పంట సాయం పథకాలను కౌలుదారులకు ఇవ్వాలి.ప్రతి సంవత్సరం ఈ వివరాలను అప్డేట్ చేస్తూ ప్రకృతి విపత్తులు సంభవించిన పక్షంలో పంట నష్టపరిహారం వీరికే నేరుగా అందేలా చేయాలి. కౌలు కార్డు ఆధారంగా బ్యాంకులు, సహకార పరపతి సంఘాల ద్వారా పంట రుణాలు ఇవ్వాలి. కౌలుదారులు మరణిస్తే ఐదు లక్షల బీమా చెల్లించాలి. పంటల బీమా వర్తింపచేస్తూ మద్దతు ధరకు కౌలు రైతు ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించాలి.కౌలుదారులను ఐదు సంవత్సరాలకు ముందే తొలగించే భూ యజమానులపై తహసీల్దారులు తగిన చర్యలు తీసుకోవాలి. చట్టం ప్రకారం కౌలుకి ఇవ్వడం నిషేధం అన్న విషయాన్ని భూ యజమానులకు తెలియపరిచి ప్రభుత్వం నిర్ణయించిన కౌలు పరిమితినిదాటి అధిక కౌలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కౌలు అగ్రిమెంట్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసేలా ఒక పోర్టల్ రూపొందించి అవగాహన కల్పించాలి. దున్నేవాడిదే భూమి అన్న చట్టం స్ఫూర్తి అమలు కాకపోయినా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. ●

# బిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడే మహిళలకు ఆనందం!

కైలసాని శివప్రసాద్

చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు గత ఇరవైఏడు సంవత్సరాలుగా దేశంలోని మహిళలను ఊరిస్తూ వస్తుంది. 128వ రాజ్యాంగ సవరణ ద్వారా శాసనసభ, లోక్ సభలలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మకమైన మహిళా బిల్లు 'నారీ శక్తి వందన్' పేరుతో పార్లమెంటులో అత్యధిక ఓట్లతో ఆమోదించబడటం గొప్ప పరిణామం. మహిళా బిల్లుపై పార్లమెంటులో సుదీర్ఘంగా ఎనిమిది గంటలపాటూ చర్చ జరిగింది. ఈచర్చలో అన్నిరాజకీయపార్టీలకు చెందిన అరవై మంది సభ్యులు తమ అభిప్రాయాలనుసభకు తెలియచేయడం గమనార్హం. అనంతరం జరిగిన ఓటింగ్‌లో పాల్గొన్న 456 మంది సభ్యులలో 454 మంది బిల్లుకు అనుకూలంగా ఓటువేయడం విశేషం.కేవలం యం.ఐ.యంకు చెందిన ఇద్దరు సభ్యులు మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. తదనంతరం రాజ్యసభకు వెళ్లిన మహిళా బిల్లు అక్కడ పెద్దల ఆమోదం పొందడంలో ఎటువంటి ఆటంకాలు ఉండవని పార్లమెంటులో జరిగిన ఓటింగ్ సరళి తేటతెల్లం చేస్తుంది. మహిళాబిల్లు కార్యరూపం దాల్చి దశాబ్దాల తమ కలసాకారం అవుతున్న సమయంలో హర్షాతిరేకలు వ్యక్తం చేస్తుందనుకున్న మహిళాలోకం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం ఆశ్చర్యకరం. విద్యావంతులు, ఉద్యోగస్తులు, గృహిణులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు ప్రస్తుతం యన్.డి.ఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూనే బిల్లు ఆచరణ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. గతంలో వలే ప్రస్తుత బిల్లు మహిళలను మభ్యపెట్టేదేనని కొంత మంది మహిళలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా మరికొంత మంది గృహిణులు మాత్రం 'వంటింటి ఓట్లుపొందే ఎత్తుగడ'గా ఈ బిల్లును అభివర్ణిస్తుండడం చర్చనీయాంశం. మూడుదశాబ్దాలుగా మహిళా బిల్లు విషయంలోదేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవలంభించిన అవకాశవాద రాజకీయ నేపథ్యం, ప్రస్తుత బిల్లు కార్యాచరణకు నిర్దేశించిన కాలపరిమితితో కూడిన నియమాలు, అధికారంలోకి వచ్చిన తొమ్మిదిసంవత్సరాలు బిల్లుపై నోరు మెదపకుండా ఎనిమిది నెలలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా ప్రత్యేక సమావేశాలు ఏర్పరచిమహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన వైనాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఈ విధమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.



1996లోయునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి చెందిన అప్పటి ప్రధాని దేవెగౌడ మొట్టమొదటి పర్యాయం మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ సమయంలో బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకపోవడంతో 1998,1999,2002, 2003 సంవత్సరాలలో కూడా అప్పటి ప్రధాని వాజ్‌పేయి నాయకత్వంలో మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే తిరస్కరణకు గురైంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం 2010లో మహిళా బిల్లు ప్రవేశపెట్టగా ఆ బిల్లు సభ ఆమోదం పొంది లోక్‌సభకు పంపడం జరిగింది.లోక్‌సభలో 2014 వరకు నాలుగు సంవత్సరాలు మహిళాబిల్లు అటకెక్కడం జరిగింది. మహిళాబిల్లు పార్లమెంటులో మొట్టమొదటి పర్యాయం ప్రవేశపెట్టిన 1996 నుంచి నేటి వరకు గడచిన 27 సంవత్సరాలలో 17 సంవత్సరాలు బిజెపి ఆధ్వర్యంలోని యన్.డి.ఏ అధికారంలో ఉండగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఏ ప్రభుత్వం అధికారం అనుభవించింది. ఈ పరిణామం క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రస్తుత యన్.డి.ఏ ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఆచరణ విషయంలో మహిళలు వ్యక్తం చేస్తున్న అనుమానాలు సమంజసమైనవే అని కచ్చితంగా చెప్పవచ్చు. అదే విధంగా పార్లమెంటు ఆమోదం పొందిన ప్రస్తుత మహిళాబిల్లు జనగణన నియోజకవర్గాల పునర్విభజన తరువాత మాత్రమే ఆచరణలోకి వస్తుందని బిల్లులో పొందుపరచడంతోపాలు లోక్‌సభలో ఈవిషయాన్ని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేశారు. దీని ప్రకారం 2027తర్వాత దేశంలో రాబోయే ఎన్నికల సమయంలోనే మహిళా బిల్లు ఆచరణలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ పరిణామం ప్రామాణికంగా బిల్లు ఆచరణలోకి తెచ్చే విషయంలో బిజెపి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. రాజ్యసభలో పూర్తిస్థాయిలో మెజారిటీ లేకున్నా దశాబ్దాలు దేశాన్ని పట్టి పీడించిన ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్ వంటిఅనేక సున్నితమైన సమస్యలను ఉభయసభల ద్వారా ప్రధాని మోడీ నాయకత్వంలోని యన్.డిఏ ప్రభుత్వం సులభంగాపరిష్కరించింది. ఆ సమయంలో ప్రధానినరేంద్రమోడీ సమర్థవంతమైన నేతగా కీర్తి ప్రతిష్టలు సంపాదించారు.అదే సమర్థవంతమైన ప్రధాని నాయకత్వంలోని యస్.డి.ఏప్రభుత్వం 2024ఎన్నికలు నుంచే ఆచరణలోకి తెచ్చేఅవకాశం ఉన్నా 207తరువాత వచ్చే ఎన్నికలనుంచే మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చేటట్లు ఎందుకు రూపొందించారో మేధావులకు సైతం అంతుచిక్కడంలేదు. ఏదిఏమైనా మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడేమహిళలు ఆనందపడే అవకాశం,తద్వారా బిల్లు ప్రవేశపెట్టిన పార్టీకి లబ్ధిచేకూరే అవకాశం ఉంటుంది. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

2-10Pg5:Layout 1 1/1/02 5:56 AM Page 1



# ఎనిమిదోనెలలోనూ 1.40 లక్షల కోట్లు దాటిన జిఎస్టీ వసూళ్లు

## సెప్టెంబరులో 1.48 లక్షల కోట్ల పరోక్ష పన్నుల రాబడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** పరోక్షపన్నుల వసూళ్లలో 11శాతం వృద్ధిని నమోదుఅయింది. స్థూలంగా జీఎస్టీ రాబడులు సెప్టెంబరునెలలో 1,47,686 కోట్లవరకూ ఉన్నాయి.




ఈమొత్తంలో సిజిఎస్టీ 25,271 కోట్లుకాగా ఎస్జీఎస్టీ 31,813 కోట్లుగా ఉంది. ఇక ఐజిఎస్టీ 80,464 కోట్లుగా ఉందని పరోక్ష పన్నుల బోర్డు ప్రకటించింది. ఐజిఎస్టీలో 41,215 కోట్లవరకూ దిగుమతులపైనే సేకరించారు. సెస్‌రూపంలో 10,137కోట్లు వసూలు కాగా ఈమొత్తంలో దిగుమతులపై విధించిన సుంకాలు 856 కోట్లవరకూ ఉంది. కాగా ప్రభుత్వం 31,880 కోట్లరూపాయలు సిజిఎస్టీకి, 27,403 కోట్లుఎస్జీఎస్టీకి ఐజిఎస్‌టి వసూళ్లనుంచి కేటాయింపులుచేసింది. మొత్తంకేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల్లో రెగ్యులర్ సెటిల్‌మెంట్లకింద సెప్టెంబరులో 57,151 కోట్లు సిజిఎస్టీకి, 59,216 కోట్లు ఎస్జీఎస్టీకి కేటాయించారు. అదే గత ఏడాది సెప్టెంబరునెల వసూళ్లతోపోలిస్తే 26శాతంపెరిగాయి. ఆనెలలో దిగుమతి వస్తువులపై 39శాతం ఎక్కువ చ్చాయి. దేశీయ లావాదేవీలపరంగా గత ఏడాదిసెప్టెంబరుకంటే 22శాతం అదనంగా రాబడులు వచ్చాయి. గడచిన ఏడునెలలుగా జీఎస్టీ వసూళ్లు 1.4 లక్షలకోట్ల మార్కును దాటుతూ వచ్చాయి. ఇపుడు సెప్టెంబరులోకూడా అదే మొత్తాన్ని బ్రేక్‌చేసాయి. 2022 సెప్టెంబరువరకూ జీఎస్టీ రాబడులు 27శాతంపెరిగాయి. ఆగస్టు నెలలో మొత్తం 7.7 కోట్ల బిల్లులు జారీ చేసారు. జులై నెలతోపోలిస్తే 7.5శాతం ఎక్కువగా ఉంది. గత ఏడాది జులైనెలలో 7.5 కోట్ల బిల్లులు జారీచేస్తే ఈ ఏడాది ఆగస్టునెలకల్లా 7.7 కోట్లకు పెరిగాయి. ఒక్కకరోజులోనే 49,453 కోట్లు వసూళ్లు అయ్యాయి. సెప్టెంబరు 20వ తేదీ అత్యధికంగా రికార్డుస్థాయిలో వసూళ్లు అయ్యాయి. 8.77 చలాన్లను దాఖలుచేసారు. ఆ తర్వాత జులై 20వ తేదీన ఒక్కరోజే57,846 కోట్లు వసూలుచేసారు. ఆనెలలో 9.58 లక్షల చలాన్లను జారీచేసారు. జిఎస్టీ పోర్టల్ ఎలాంటి సాంకేతికలోపాలు లేకుండా సజావుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరునెలలో 1.1 కోట్ల ఈవే బిల్లులు ఈ ఇన్వాయిస్‌లు జారీచేసారు. మొత్తం 72.94 లక్షల ఇ-ఇన్వాయిస్‌లు 37.74 లక్షల ఇ-వే బిల్లులు జారీచేసారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో మహిళాభ్యర్థులను పెంచుతాం

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్



**రాయపూర్, అక్టోబరు 1:** ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఈసారి ఎక్కువస్థానాల్లో మహిళా అభ్యర్థులను పోటీకి దించుతామని కాంగ్రెస్ పార్టీప్రకటించింది. ప్రసుప్తత అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 13 మంది మహిళా ప్రతినాధులు ఉంటే 58 మందిపురుష ఎమ్మెల్యేలున్నారు. మొత్తం 90 సీట్ల అసెంబ్లీలో 71 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకే ఉన్నారు. డిప్యూటి సిఎం టిఎస్ సింగ్‌దేవ్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్రంలోని 11 లోక్‌సభ నియోజకవర్గాలపరిధిలో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు మహిళా అభ్యర్థులను పోటీకి పెడతామని ప్రకటించారు. పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మాత్రం ఇదంతా ఎన్నికల స్టంట్ అని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు హడావిడిగా మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువస్తే మహిళల ఓట్లన్నీ తమకే వచ్చేస్తాయని ప్రధానిమోడీ ఆయన ప్రభుత్వం కలలు కంటోందని ఎద్దేవాచేసారు. సంక్షేమ అభివృద్ధిపథకాలుచేపట్టిన కాంగ్రెస్ పార్టీనే మళ్లీ ఛత్తీస్‌ఘర్‌లో అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలకు వస్తున్న ఛత్తీస్‌ఘర్‌లో ప్రచారాన్ని ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్‌ప్రారంభించారు.

# తప్పలు చేస్తే పర్యవసానం ఎదుర్కోనాల్సిందే

## జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్


**రాంచి, అక్టోబరు 1:** ఉద్దేశ్యపూర్వకంగా తప్పులుచేసినట్లయితే ఎవ్వరయినా పర్యవసానాలు ఎదుర్కోనాల్సిందేనని జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఒకరు చేసిన తప్పులకు వారే సమస్యలు ఎదుర్కోనాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గనుల లీజు వ్యవహారంలో గవర్నర్ పరోక్ష వ్యాఖ్యలుచేసారు. వ్యవస్థీకృత నేరాలు, మావోయిస్టుల విజృంభణపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. జైలు నుంచే నేరస్తుల ముఠాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, ఇలాంటి వ్యక్తులచేతుల్లో సెక్యూరిటీ సిబ్బంది కూడా చనిపోతున్నారని, ఎర్రసైనికులమంటూ విశృంఖలంగా వ్యవహరిస్తున్నట్లు గవర్నర్ ఆందోళన వ్యక్తంచేసారు. ఎవ్వరైనా సరే వారు చేసిన తప్పులకు పర్యవసానాలను భరించాల్సి ఉంటుందని, సున్నితమైన అంశాలను విద్వేషంగా మార్చకూడదని అన్నారు. ముఖ్యమంత్రి తన హోదాను అడ్డుపెట్టుకుని గనులశాఖ లీజును తనకే కట్టబెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. బిజెపి నేత మాజీ సిఎం రఘుబర్‌దాస్ సోరెన్ వ్యవహారంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రాజ్యాయంగంలోని 192వ అధికరణం కింద వెంటనే ఆయన్ను పదవినుంచి తొలగించాలని సూచించారు. బిజెపి రాష్ట్రయూనిట్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు చేసారు. అప్పటి గవర్నర్ రమేష్‌బైస్‌కు, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదులు చేసారు. ఇందుకు సంబంధించి మనీలాండరింగ్ దర్యాప్తును కూడా ఈడీ శాఖ చేపట్టింది. ఎన్నికల సంఘం తనముందున్న గవర్నర్ రమేష్ బైస్‌కు సీల్డ్‌కవరు పంపినట్లయితే తాను పరిశీలించలేదని, సరైన సమయంలోనే ఈ అంశాన్ని పరిశీలిస్తానని చెప్పారు. సమగ్రపరిశీలన తర్వాతమాత్రమే నిర్ణయం ప్రకటించ గలుగుతామన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న సీఎం 50శాతం రిజర్వేషన్ల పరిమితిని అధిగమించకూడదని, సూచించారు. ఎస్సీఎస్టీ ఒబిసిలకు 77శాతం ప్రభుత్వ రిజర్వేషన్లు కల్పించడంపై ఆయన సోరెన్‌కు చురకలు వేసారు. రిజర్వేషన్లకు తాను వ్యతిరేకిని కానని, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం వెళ్లాలని కోరారు.



సుప్రీంకోర్టు 50 శాతానికి మించ కూడదని సూచిస్తే తనవద్దకు వచ్చిన బిల్లు 77శాతం రిజ ర్వే షన్లను సూచిస్తోందని ఈ బిల్లును తాను ఆమోదిస్తే రాజ్యాంగ పదవిలో తాను ఉన్నట్లు ఎలా అవుతుందన్నారు. రాష్ట్రంలో 22 జిల్లాల్లో మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిందని, మరో రెండుజిల్లాల్లోను కట్టడి కార్యాచరణ అమలుచేయాల్సి ఉందన్నారు. రాజధాని రాంచిలోకూడా ఒక షాప్‌కీపర్‌ను కాల్చివేసారని, ఇలాంటి చర్యలవల్ల ప్రజల్లో భయాందోళనలు మరింతపెరుగుతాయన్నారు. రాజ్‌భవన్ బిల్లులను అడ్డుకుంటున్నదన్న వాదనలను ఆయన వ్యతిరేకించారు. ఎక్కుశాతం బిల్లులను అదేరోజు క్లియర్‌చేసామని లోపాలు, సందేహాలు నివృత్తిచేసుకోవాల్సిన వాటిని మాత్రమే పెండింగ్‌లో ఉంచామన్నారు.

# లండన్ నుంచి భారత్‌కు వస్తున్న ఛత్రపతి 'పులిపంజా'

**ముంబయి,అక్టోబరు 1:** ఛత్రపతి శివాజీ వినియోగించినపులిపంజా(వాగ్‌నఖ్)ను 350 సంవత్సరాల తర్వాత భారత్‌కు తిరిగి రప్పిస్తున్నారు. బీజాపూర్ సుల్తానేట్‌లోని జనరల్ అఫ్జల్‌ఖాన్‌ను ఓడించేందుకు శివాజీ మహరాజ్ 1659లో ఈ పులిపంజాను ఉపయోగించారని చరిత్ర చెపుతోంది. అయితే ఈ పులిపంజా లండన్ మ్యూజియంలో నెలకొంది. ఛత్రపతి శివాజీ 350 పట్టాభిషేకోత్సవం రోజును



పురస్కరించుకుని మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పులిపంజాను లండన్‌నుంచి రప్పిస్తోంది. లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్‌మ్యూజియంలో ఈ పులి పంజాను భద్రపరిచారు. శివాజీ పట్టాభిషేకోత్సవం సందర్భంగానిర్వహించే ఎగ్జిబిషన్‌లో ఈ పంజాను ప్రదర్శించనున్నారు. మహారాష్ట్ర సాంస్కృతికశాఖ మంత్రి సుధీర్ ముంగంటివార్ ఇందుకోసం లండన్‌కు చేరుకుని మ్యూజియం ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. అంతేకాకుండా ఈ ఆయుధం తిరిగి ఇచ్చే ఒప్పందంపైనా సంతకాలుచేసిన తర్వాత తీసుకుని వస్తారని తేలింది. నవంబరులో ఈ పులిపంజాను తీసుకువస్తామన్నారు. దక్షిణముంబయిలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ మ్యూజియంలో ఈ పులిపంజాను నిక్షిప్తంచేస్తారు. 1659లో ప్రతాప్‌ఘడ్‌లోజరిగిన యుద్ధంలో మరాఠాలు విజయం సాధించారు. అప్పుడే ఛత్రపతి శివాజీ మహరాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని మంత్రి ముంగంటివార్ తెలిపారు. మరాఠాలు ఆదిల్‌షాహి శక్తులను ఓడించారని, దీనితో శివాజీకి సైనిక వ్యూహాల్లో మంచి పట్టు ఉందని నిరూపణ అయిందన్నారు. ప్రతాప్‌ఘర్ కోట వద్దనే అఫ్జల్‌ఖాన్‌ను శివాజీని అంతమొందించారని, అత్యంతశక్తివంతమైన శత్రువును అంతమొందించడంద్వారా శివాజీ గ్రామీణప్రజలకు అజాతశతృవుగా మారినట్లు తెలిపారు. అఫ్జల్‌ఖాన్ శివాజీ మహారాజ్‌ను వెనుకనుంచి పొడిచారని, అత్యంత రాక్షసప్రవృత్తికలిగిన అఫ్జల్‌ఖాన్‌ను శివాజీ మహరాజ్ ఈ పులిపంజాను ఉపయోగించి అంతంచేసారని ముంగంటివార్ తెలిపారు. శక్తికి మారుపేరుగా ఇపుడు ఈ పులిపంజా మహారాష్ట్రకు తెస్తున్నామని శివాజీ మహరాజ్ 350వ పట్టాభిషేకోత్సవం సందర్భంగా ఈ పులిపంజాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ పులిపంజా ఆనాటిదేనా కాదా అని శివసేన థాకరే నేత ఆదిత్యథాకరే ప్రశ్నలు సంధించారు. ఈ పులిపంజా వాస్తవికతపై జోరుగా విమర్శలు కూడా వచ్చాయి.

చరిత్రకారుడు ఇందర్‌జీత్‌సావంత్‌కూడా విక్టోరియా మ్యూజియం వెబ్‌సైట్‌లో ఈ పులిపంజాను శివాజీ మహరాజ్ వినియోగించలేదని ప్రస్తావించారని అన్నారు.





# ప్రజా ఉద్యమంగా మారుతున్న 'స్వచ్ఛతా హీసేవా'

## ఏక్‌ఘంటా శ్రమదాన్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** స్వచ్ఛతా హీ సేవ కార్యాచరణ రానురాను ప్రజా ఉద్యమంగా మారకుతోందని ప్రధానిమోడి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సుమారు 32 కోట్లమంది పాల్గొన్నారని, గతనెల 15నుంచి 29వరకూ జరిగిన ఈ



కార్యక్రమంలో ప్రతినిత్యం 2.3 కోట్లమందికి తగ్గకుండాప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు. శ్రమదానంలోనే 15కోట్లమంది పౌరులు పాల్గొన్నారని, 3.68 లక్షలకుపైగా స్వచ్‌భారత్ కార్యకలాపాలు నిర్వహించగలిగారని, దీనిపై పరిశుభ్రతపై భారత పౌరులు పూర్తి అవగాహనతో ఉన్నారనిమోడీ పేర్కొన్నారు. ఈ పిలుపును అనుసరించే ఒకటవ తేదీ ఒక గంటపాటు ఒకరివెంట ఒకరు స్వచ్ఛతా హీ సేవలో పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. చీపురు చేతబట్టి ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లూయెన్సర్ అంకిత్ బైయిన్‌పూరియాతో కలిసి ప్రధానిమోడీ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన నాలుగు నిమిషాల విడియోను అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసారు. స్వచ్ఛతపై దృష్టిసారిస్తుండగదా అంకిత్ బైయిన్‌పూరియాతో కలిసి తానుకూడా పాల్గొన్నానని, పరిశుభ్రతకు మించి ఫిట్‌నెస్, శ్రేయస్సును కూడా మిళితంచేసామని అన్నారు. ప్రధాని పిలుపును అనుసరించి కేంద్ర మంత్రులు సైతం ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖప్రకారం ఈ మెగా డ్రైవ్‌లో దేశవ్యాప్తంగా 9.20 లక్షలకుపైగా ట్వీట్లు వచ్చినట్లు తేలింది. మన్‌కీబాత్ ఇటీవలి ప్రసారవాహికలో మోడీ పౌరులందరూ స్వచ్ఛతకోసం ఒక గంట శ్రమదాన్ లేదా స్వచ్ఛంద శ్రమకోసం కృషి చేయాలనిపిలుపునిచారు. ఇదే మహాత్మాగాంధీకి ఇచ్చే స్వచ్ఛాంజలి అని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అహ్మదాబాద్‌లో స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొంటే బిజెపి అధినేత జెపినడ్డా ఢిల్లీలోని ఝుండేవాలన్ ప్రాంతంలో పాల్గొన్నారు. యుపిలోని సీతాపూర్‌లో యోగి ఆదిత్యనాథ్ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కెసింగ్ మాట్లాడుతూ దేశాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ సంకల్పం తీసుకున్నా మన్నారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ అహ్మదాబాద్‌లో స్వచ్ఛ తా హీసేవలో పాల్గొన్నారు. బిజెపి ఎంపి దినేశ్‌శర్మ, వైమానికదళం చీఫ్ ఎయిర్‌మార్షల్ విఆర్‌చౌదరి ఢిల్లీలోను పాల్గొన్నారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్ దేశ రా.జధాని అంతటా 500 ప్రదేశాల్లో స్వచ్ఛత డ్రైవ్‌లను నిర్వహించారు. విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ వంటి క్రికెటర్లుకూడా ఏక్‌తారీఖ్ ఏక్‌ఘంటా ఏక్‌సాథ్‌కోసం కలిసి రావాలని పరిశుభ్రత పట్ల సంకల్పం మరింత బలోపేతంచేసేందుకు పౌర లందరూ ఉద్యమంగా తరలిరావాలని పేర్కొన్నారు. లక్నోలో నిర్వ హించిన పాల్గొన్న డిప్యూటిసిఎం బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ దేశ వ్యాప్త కార్యాచరణ విజయవంతం అయిందన్నారు. దేశంలోని 22 వేల మార్కెట్‌ప్రాంతాలు, పదివేల జలవనరులు, ఏడువేల బస్సుల్లో స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. వెయ్యికిపైగా గోశాలలు, 300 జంతుప్రదర్శనశాలలు వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు ఈ ఏక్‌ఘంటా శ్రమదాన్‌లో పాల్గొన్నట్లు పట్టణాభివృద్ధిశాఖ ప్రకటన విడుదలచేసింది.

# 65కు పెరిగిన పాక్ ఆత్మాహుతి దాడుల మృతులు

**కరాచి, అక్టోబరు 1:** బెలూచిస్తాన్, ఖైబర్‌ఫఖ్తూన్‌క్వాల్లో జరిగిన రెండు ఆత్మాహుతి దాడుల్లో మృతుల సంఖ్య 65కి పెరిగింది. బెలూచిస్తాన్ పేలుడుకు సంబంధించి అప్పటికప్పుడే ఎఫ్ఐఆర్‌నమోదుచేసినట్లుభుత్వం ఎవల్లడించింది. 60 మందికిపైగా మృతిచెందగా 60 మందికి తీవ్రగాయాలయ్యాయి. మహ్మద్‌ప్రవక్త జయంతి సందర్భంగా మదినీ మసీదు వద్ద జరిగినప్రదర్శన లక్ష్యంగా ఈ ఆత్మాహుతి దాడిజరిగింది. రెండో బాంబును ఖైబర్ ఫఖ్తూన్‌క్వాలోని హాంగు వద్ద



పేల్చారు. పోలీస్‌స్టేషన్‌వద్ద ఉన్న మసీదు లక్ష్యంగా ఈ దాడిజరిగింది. ఐదుగురు చనిపోగా 12 మంది గాయపడ్డారు. మసీదు పైకప్పు పూర్తిగా ధ్వంసం అయింది. ముస్తాంగ్ పేలుడులో 60 మంది చనిపోయారని, మరో 25 మందిని డిశ్చార్జిచేసినట్లు సివిల్ ఆసుపత్రి అధికారులు తెలిపారు. తెహ్రీక్‌ఇ తాలిబన్ పాకిస్థాన్ టిటిపి గ్రూప్ పనే అయి ఉంటుందని అధికారులు చెపుతున్నారు. ఈనెలలోనే జరిగిన మరో దాడిలో 11 మంది చనిపోయారు. జ్యూయి ఎఫ్ నేత హాఫీజ్ హందుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. అంతకుముందు ఒక బస్టాండ్‌లో సెక్యూరిటీ అధికారిని హత్యచేసారు. గుర్తుతెలియని దుండగులు కిల్లీసార్ కరేజ్‌ప్రాంతంలో పోలియో వ్యాక్సినేషన్ కేంద్రంపై దాడిచేసారు. మస్తుంగ్ సరిహద్దుల్లోనే ఈ కేంద్రం ఉంది. ఈ దాడిలో పోలీస్ అధికారి ఒకరు చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. బెలూచిస్తాన్, ఖైబర్‌ఫఖ్తూన్‌క్వా దాడుల్లో భారత్ నిఘా సంస్థ 'రా' హస్తం ఉందని పాకిస్తాన్ అంతర్గాత వ్యవహారాలమంత్రి సర్ఫరాజ్ బుగిటి ఆరోపించారు. ముస్తాంగ్ ఆతాన్మఉతి దాడివెనుక ఉన్న శక్తులను దేశంలోని పౌర, సైనిక ఇతర సంస్థలు మొత్తం కలిసి ఎదు ర్కొంటాయని, ఈ దాడుల వెనుక రా హస్తం ఉందని ఆరోపించారు. అయితే ఆరోపణలకు ఆధారాలు మాత్రం వెల్లడించలేదు.




# తోటమాలిగా రాష్ట్రానికి సుపరిపాలన తెచ్చా

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్

**జైపూర్, అక్టోబరు 1:** రాజస్థాన్‌లో తమ ప్రభుత్వం తోటమాలి తరహా స్వచ్ఛ హరిత సుపరిపాలన అందిస్తోందని రాష్ట్రముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ అన్నారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని మళ్లీ అధికారం చేపట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాజస్థాన్ ఎన్నికలకు ఒక చరిత్ర ఉందని, అధికారంలో ఉన్న ప్రభుత్వాలకే ప్రజలు పట్టం కడతారని ఈసారి కూడా తామే అధికారంలోకి వస్తామన్నారు. అశోక్‌గెహ్లోత్ మాట్లాడుతూ మళీన లపౌరులు తమకే పట్టం కడతారన్నారు. ఐదేళ్ల పాలనలో తామేమేమి చేసామో ప్రజలందరికీ తెలుసునన్నారు. 200 సీట్ల అసెంబ్లీలో ఈసారి మెజార్టీ స్థానాలు గెలిచేందుకు తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు దోహదంచేస్తాయన్నారురర. 2018లో కాంగ్రెస్ పార్టీ వందస్థానాలు గెలిచిందని, ఒక్కస్థానం మెజార్టీ తగ్గింది. ఎన్నికల కమిషన్ ఈ రాష్ట్ర ఎన్నికలను అక్టోబరులో నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. హరిత విప్లవంతో రాష్ట్రంలో మరింత పరిశుభ్రత మెరుగుపరుస్తామన్నారు. మంత్రులు అందరూ ఖాదీ దుస్తులు ధరించి ఒక్కొక్కరరూ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈప్రాజెక్టు కోసం రాష్ట్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగిస్తోంది. గ్రీన్ రాజస్థాన్ విజయవంతం కోసం ఈపథకంలో పైలట్‌ప్రాజెక్టుగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాజస్థాన్‌లో 7.08శాతం మాత్రమే హరిత వాతావరణం ఉందని, అదే జాతీయ సగటు 23.28శాతంగా ఉందని తేలింది. ప్రాంతాలవారీగా అటవీ కవరేజి మారుతోంది. కరౌలిలో 38.30శాతం ఉద్దని, చురులో 0.42 శాతం మాత్రమే ఉందని గుర్తు చేసారు. రాజస్థాన్‌లో తోటమాలి తరహాలోనే సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. తన కులప్రస్తావనను కూడా తెచ్చిన గెహ్లోత్ సాంప్రదాయంగా తాము తోటమాలి వృత్తిలే ఎక్కువ స్వీకరిస్తారని, ముఖ్యమంత్రిగా ఇపుడు రాష్ట్రానికి తాను తోటమాలిగానే ఉన్నట్లు తెలిపారు. ఒకరాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి తోటమాలిగా తనే అవుతానన్నారు. రాజస్థాన్‌లో విభిన్న కులాలున్నాయని, ఈ సమాహారంలో బ్రాహ్మిన్, వైశ్య, దళిత్, వెనుకబడిన తరగతులు, ముస్లింలు కూడా ఉన్నారని, పూదోటల మాదిరిగానే రక రకాల పువ్వులున్నట్లు సమాజంలో విభిన్న రకాల మతాలు కులాలున్నా యని గుర్తుచేసారు. మాలీ తెగ ఒబిసి కులానికి చెందినదని చెప్పిన గెహ్లోత్ కాంగ్రెస్ పార్టీకి ఈ తెగ ఇతోధిక సేవలందించిందన్నారు. రాజస్థాన్‌లో అధికారంలో కొనసాగిన నలుగురు ముఖ్య మంత్రులు కూడా ఒబిసి కులానికి చెందినవారేనని పేర్కొన్నారు.

# ఐదుశాతం పెరిగిన వైమానిక ఇంధన ధరలు

## రూ.209 పెరిగిన వాణిజ్య సిలిండర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశవ్యాప్తంగా వైమానిక ఇంధన ధరలను ఐదుశాతం పెంచుతూ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. జులై నుంచి వరుసగా నాలుగుసార్లు ఈ ఇంధనధరలు పెంచారు. అలాగే వాణిజ్యసిలిండర్‌ధరలను కూడా 209 రూపాయలుచొప్పున పెంచారు. అయితే వంటగ్యాస్ ఎల్పీజీ సిలిండర్లధరలను మాత్రం ఎలాంటిమార్పులుచేయలేదు. 14.2 కిలోల సిలిండర్‌ధరలు 903గానే ఉంచాయి. హోటళ్లు, రెస్టారెంట్లు వంటి సంస్థల్లో ఉపయోగించే సిలిండర్లకు రూ.209 పెంచాయి. దేశ రాజధానిలో ఈసిలిండర్ ఇపుడు 1731.50 రూపాయలుగా ఉంది. ముంబయిలో 1684, చొప్పున ఉన్నాయి. ఆదివారంనుంచి జెట్‌ఇంధనం అంటే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌ను ఐదుశాతంపెంచారు. అదేవిధంగా దేశ ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబయి, కోల్‌కత్తా, చెన్నై నగరాల్లో కూడా ఈ పెరుగుదల కనిపిస్తున్నది. కోల్‌కత్తాలో 1636, చెన్నైలో 1695 రూపాయలు చొప్పున పెంచినట్లు తేలింది. ముంబయిలో 1684 రూపాయలుగా విక్రయిస్తున్నారు. ఇక గృహావసరాల సిలిండర్లు ఢిల్లీలో 903, కోల్‌కత్తాలో 929, ముంబయిలో 902.50, చెన్నైలో 918.50 రూపాయలుగా అమలవుతున్నాయి. వీటికి స్థానిక పన్నులు కూడా అదనంగా తోడవుతాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడవుతున్న బ్రాండ్లలో ఇండేన్ గ్యాస్‌తే ఆగ్రస్థానంగా ఉంది. అలాగే ఎల్పీజీ పరంగా ప్రపంచ వ్యాప్తంగా ఇండియన్ ఆయిల్‌కంపెనీ రెండో అతిపెద్ద కంపెనీగా ఉంది. మొత్తం ఆరుసైజుల్లో ఈ సిలిండర్లను ఐఒసి విక్రయిస్తోంది. 5 కిలోలు, 14.2 కిలోల సిలిండర్లే ఎక్కువగా గృహావసారాలకు వస్తున్నాయి. 19 కిలోలు, 47.5 కిలోలు, 425 కిలోల జంబో సిలిండర్లుకూడా పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు విక్రయిస్తారు. ఇటీవలే ఐదు కిలోలు, పదికిలోల సిలిండర్లను ఫైబర్ తయారీ సిలిండర్లలో విక్రయిస్తోంది. ఇక ఏటిఎఫ్ పరంగాచూస్తే ఐఒసి ఈధరలను అక్టోబరునెలలో ఐదుశాతంపెంచింది. ఆదివారంనుంచి ఢిల్లీలో కిలో లీటరు 1.18 లక్షలు, కోల్‌కత్తాలో 1.26 లక్షలు, ముంబయి, చెన్నైలలో ఈ ధరలు 1.10 లక్షలు, 1.22 లక్షలుగా ఉన్నాయి. దేశీయ ఎయిర్‌లైన్స్ల అంతర్జాతీయ రూట్లలో ఉన్న సంస్థలు కిలోలీటరుధరలు 1081.95 డాలర్లు ఢిల్లీలోను, 1120.56 డాలర్లు కోల్‌కత్తాలోను, 1080.51 ధరలు ముంబయిలోను, 1077.68 డాలర్లు ముంబయిలోను విక్రయిస్తున్నారు.



# భారత్‌లో అఫ్ఘాన్ దౌత్యకార్యాలయం మూసివేత

## కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షణ

**న్యూఢిల్లీ,అక్టోబరు 1:** భారత్‌లో ఏర్పాటుచేసిన ఆఫ్ఘనిస్తాన్ దౌత్యకార్యాలయం కార్యకలాపాలను సస్పెండ్ చేసింది. సిబ్బంది, వనరుల కొరతతో పాటు దేశ ప్రయోజనాలను తీర్చలేకపోతున్నదని తాలిబన్‌ప్రభుత్వం భారత దౌత్యకార్యాలయాన్ని సస్పెండ్‌చేస్తున్నట్లుప్రకటించింది. దీనితో రెండేళ్లుగా మూతపడిన ఈ కార్యాలయాన్ని కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని కూలదోసి తాలిబన్ అధికార పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఈ రాయబార కార్యాలయం మూతపడింది. భారత్ తాలిబన్‌ప్రభుత్వాన్ని గుర్తించడంలేదని ప్రకటించినప్పటి నుంచి ఈ ఎంబసీ మూతపడింది. ఆనాటి ఆఫ్ఘన్ అధ్యక్షుడు అష్రాఫ్‌ఘనీ ఆధ్వర్యంలో నియమించిన దౌత్యవేత్త, సిబ్బంది కార్యకలాపాలను కొనసాగించారు. అయితే ఘనీ 2021లోనే కాబూల్‌నుంచి విదేశాలకు వెళ్లిపోయారు. ఈ ఏడాది తొలినాళ్లలో ఎంబసీ అధికార కుస్తీలో సవాళ్లు ఎదుర్కొన్నది. తాలిబన్‌లు నియమించిన ఛార్జ్ డ అఫైరీస్‌నియామకంలో వివాదం నెలకొంది. అప్పటివరకూ ఉన్న మముండ్‌జే స్థానంలో తాత్కాలిక వ్యక్తిని నియమించారు. ఈవివాదం రాజుకోవడంతో ఎంబసీ తర్వాత ఎలాంటి నాయకత్వ మార్పులు లేవని ప్రకటన విడుదలచేసింది. 2020నుంచి వాణిజ్య కౌన్సిలర్‌గా ఖాదిర్‌షా కొనసాగిన తర్వాతనుంచి బయలుదేరింది. ఆతర్వాత భారత విదేశాంగశాఖకు లిఃతపూర్వకంగా తాలిబన్ ప్రభుత్వం ఖాదిర్‌షాను దౌత్యవేత్తగా నియమించిందని లేఖరాసింది. భారత్‌నుంచి తగినంత మద్దతు లభించడంలేదని దీనివల్ల మరింతగా సేవలందించలేకపోతున్నా మని తెలిపింది.

# తుర్కియే పార్లమెంటువద్ద ఆత్మాహుతి దాడి

## ఇద్దరు అధికారులకు గాయాలు

**అంకారా, అక్టోబరు 1:** తుర్కియే రాజధాని అంకారాలో పార్లమెంటు భవనం సమీపంలో పేలుళ్లు సంభవించాయి. ఇద్దరు దుండగులు ఒక వాణిజ్యవాహనంలో ఉదయం 9.30 గంటలప్రాంతంలో అక్కడకు వచ్చారని, అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ జనరల్ డైరెక్టరేట్‌సెక్యూరిటీప్రవేశద్వారం వద్దకు చేరుకున్నారని, అక్కడే బాంబు దాడికిపాల్పడినట్లు ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది. ఇద్దరిలో



ఒకరు తనను తాను పేల్చేసుకున్నాడని, ఆ తర్వాత రెండో ఉగ్రవాదిని మాత్రం కాల్చివేసినట్లు మంత్రిత్వశాఖ సోషల్‌మీడియాలో పేర్కొంది. ఈ దాడుల్లో ఇద్దరు అధికారులకు స్వల్పగా యాలయ్యాయి. ఈ భవనంలోనే అనేక మంత్రిత్వశాఖలు కూడా ఉన్నాయి. టర్కీ పార్లమెంట్‌కూడా ఈ కాంప్లెక్స్‌లోనే నడుస్తుంది. ఆదివారం ఈ భవనాన్ని ప్రారంభించాల్సి ఉంది. టర్కీ అధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డొగాన్‌ప్రసంగం తర్వాత ఈ కాంప్లెక్స్‌ను తెరుస్తారు. ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదులను ఎన్నటికీ ఉపేక్షించబోమని తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ హెచ్చరించారు. పేలుడు జరిగిన ప్రాంతాన్ని అంతర్గత వ్యవహారాల మంత్రి యెర్లిఇకాయా సందర్శించారు. గాయపడిన అధికారులను అంకారా వర్సిటీ వైద్య బోధనాసుపత్రిలో చికిత్సకు చేర్పించినట్లు తెలిపారు. తుర్కియే పార్లమెంటు వద్ద జరిగినపేలుళ్లు నిస్సందేహంగా ఉగ్రవాదుల పనేనని పాక్ తాత్కాలికప్రధానిఅన్వరుల్ హక్ కాకకర్ పేర్కొన్నారు. ఈ దాడిపట్ల సౌదీ ప్రభుత్వం కూడా స్పందించింది. తుర్కియేకు తమ సంపూర్ణమద్దతు అందిస్తామని, ఉగ్రనిర్మూలనలో తోడుగా ఉంటామని ప్రకటించింది. పేలుడు జరిగిన కొన్ని గంటల తర్వాత తుర్కియే పార్లమెంటు సమావేశాలు యధావిధిగాప్రారంభం అయ్యాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు - 56 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 56 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,838కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,366మంది కోలుకోగా 440మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,601కి చేరాయి.

2-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 5:55 AM Page 1



# ఉద్యోగాలతో భవిష్యత్‌ను ఇచ్చిన చంద్రబాబు - ఐటి ఉద్యోగులు

**నగరి, అక్టోబరు 1 ప్రభాతవార్త:** లక్షల మందికి ఐటీ ఉద్యోగాలతో భవిష్యత్‌ను ఇచ్చిన విజనరీ లీడర్ చంద్రబాబుని తప్పుడు కేసులు బనాయించి నిర్భందించి వేధించడం తగదని ఐటీ ఉద్యోగులు నిరాహారదీక్ష నగరిలో నిరాహారదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరిలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని అక్రమ అరెస్టును నగరిలో టీడీపీ నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష కార్యక్రమంలో ఐటీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని లక్షలకుటుంబాలకు ఐటీ ఉద్యోగాలతో భవిష్యత్‌ని ఇచ్చిన విజనరీ లీడర్‌చంద్రబాబుని తప్పుడు కేసులు బనాయించి నిర్భందించి వేధించడం తగదని ఐటీ ఉద్యోగులు పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగుల నిరాహారదీక్షలో పాల్గొన్న ఐ టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి గాలి గోపినాథ్ మాట్లాడుతూ ఏ ఆధారాలు లేని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో



45 ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎన్నో లక్షల మందికి జీవితాలను ఇచ్చారని, ఆయనను 73 ఏళ్ళ వయసులో 20 రోజులకుపైగా నిర్భంధించారని ప్రతిపక్ష నేతను జైలులోపెడితే ఓట్లు వస్తాయనే భ్రమలో జగన్ ఉన్నాడని, రానున్న రోజుల్లో ప్రజా కోర్టులో బుద్ధి చెబుతారని తెలిపారు. చెన్నై టీడీపీ ఫోరం అధ్యక్షుడు దాసిని చంద్రశేఖర్ మాట్లాడుతూ తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగంచేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెట్టి ఎందరికో ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. బెంగళూరు ఐటీ ఉద్యోగి డి.జి.ధనపాల్ మాట్లాడుతూ చంద్రబాబుని రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటామని శపథం చేస్తున్నామన్నారు. ఇక్కడ మంత్రి పిచ్చికూతలు కూస్తున్నారని రానున్న రోజుల్లో వారికి చుక్కలు చూపిస్తామన్నారు. హైదరాబాద్‌లో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ తాళ్లూరి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నర ఏళ్లు అవుతున్నా రాష్ట్రంలోను నగరిలోను ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని, విజయపురం మండలం కోసలనగరంలోని పారిశ్రామిక పార్కులో ఎటువంటి కంపెనీలను తీసుకురాలేకపోయారని పేర్కొన్నారు. బెంగళూరులో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ రావిళ్ళ ప్రత్యూష మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుకున్న విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకుని ఎన్నో వేల మంది ఉద్యోగాలు పొందారని, అలాంటి కేసులో చంద్రబాబుని ఇరికించడం అన్యాయమని, ఆయన త్వరలోనే బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఎం.రాజేష్, నర్రావుల లక్ష్మీపతి, డి.సునీల్‌కుమార్, చింతగుంపల నరేంద్ర, ఎం.దినకర్, కరవాటి రూప, పాదర్తి రాజేష్, బాబి చౌదరి, రావిళ్ళ ధనంజయలు, మోహన్, పి.హరి, వెంకటేష్ ప్రసాద్, ఐటీడీపీ సభ్యులు మాతయ్య, భాస్కర్‌రెడ్డి, సుధాకర్ యాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, కృష్ణన్, తులసిలింగం, బాలాజీ, బుజ్జిబాబు, మహేష్, మండల పార్టీ అధ్యక్షులు జి.జీవరత్నంనాయుడు(పుత్తూరు) డి.రవికుమార్(పుత్తూరు, రూరల్), జి.రమేష్‌బాబు(నగరి టౌన్), పి.వెంకటేశ్వరరావు(నింద్ర), జి.రమేష్‌రాజు(విజయపురం), ప్రధాన కార్యదర్శులు హేమావతి(వడమాలపేట), ఎన్.ఎస్.ధనపాల్(పుత్తూరు టౌన్), ఏ.బాలాజీ(పుత్తూరు రూరల్), పురుషోత్తంనాయుడు(నగరి రూరల్), తెలుగు మహిళలు లక్ష్మిప్రసన్న, గుణభూషణమ్మ రజని, మోహన్, తెలుగుదేశం నాయకులు నవత బాలాజీ, కె.బాలాజీ, సి.షణ్ముగరెడ్డి, ధనంజయ యాదవ్, నర్రా జయచంద్ర, గిరినాయుడు, డి.గంగాధరంనాయుడు, పురుషోత్తంనాయుడు, టి.నాగరాజు, గాలి రమేష్, టి.గిరిబాబు, అశోక్, మాణిక్యవాసన్, కపిల్ చౌదరి, నికేష్ కుమార్, కబిల్, శరత్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.



# వాయులింగేశ్వరుని దర్శనానికి కదలివచ్చిన జనం

## రికార్డు స్థాయిలో పూజలు - ఇఒ స్వీయ పరిశీలనలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు., వరుస సెలవులతో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా,మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కదలి వచ్చారు.నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన ఆలయం మూడు రోజులుగా భక్తులతో కళ కళ లాడుతుంది, అయితే దళారుల పంట పండింది.ఆదివారం సుమారు 6వేల రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. అభిషేకాలు కూడా 122 జరిగాయి. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 41జరుగగా ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన భక్తులు పదివేల మంది.అధికారికంగా అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శించుకున్నారు.ఆలయంలో డెప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, ఎఇఒ ధనపాల్,ప్రొటోకాల్ ఎఇఒ సతీష్‌మాలిక్‌లు ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశించటంతో ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడు పోయాయి.

**బస సదుపాయం ఓ సమస్య:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామన్య భక్తుల తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. శనివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షెన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.

**పార్కింగ్ కోసం తిప్పలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం.



ఆశీర్వచన మండపంలో అలహాబాద్ హైకోర్టు జస్టిస్

# 15 నుండి 23 వరకు దసరా మహోత్సవాలు

**ఇంద్ర కీలాద్రి, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశీయూజ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ దశమి వరకు ది.15-10-2023 నుండి 23-10-2023 వరకు నిర్వహించుటకు దైవజ్ఞులు సూచించినందున దసరా మహోత్సవాల్లో 9 రోజుల్లో చేపట్టవలసిన ముఖ్య కార్యక్రమములు మరియు వైదిక కార్యముల వివరాల ప్రకారం అమ్మలగన్న అమ్మ శ్రీ కనకదుర్గమ్మ ది.15-10-2023, ఆశ్వీయూజ శుద్ధ పాడ్యమి ఆదివారం మొదటిరోజున శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి గాను, ది.16-10-2023, ఆశ్వీయూజ శుద్ధ విదియ సోమవారం రెండవరోజున శ్రీ గాయత్రీ దేవి గాను, ది.17-10-2023, ఆశ్వీయూజ శుద్ధ తదియ మంగళవారం మూడవరోజున శ్రీ అన్నపూర్ణదేవి గాను, ది.18-10-2023, ఆశ్వీయూజ శుద్ధ చవితి బుధవారం నాలుగవ రోజున శ్రీ మహాలక్ష్మి దేవి గాను, ది.19-10-2023, ఆశ్వీయూజ శుద్ధ పంచమి గురువారం అయిదవ రోజున శ్రీ మహా చండీదేవిగాను,
ది.20-10-2023, ఆశ్వీయూజ శుద్ధ షష్టి శుక్రవారం మూల నక్షత్రం ఆరవ రోజున శ్రీ సరస్వతి దేవి గాను, ది.21-10-2023, ఆశ్వీయూజ శుద్ధ సప్తమి శనివారం ఏడవ రోజున శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి గాను, ది.22-10-2023, ఆశ్వీయూజ శుద్ధ అష్టమి ఆదివారం ఎనిమిదవ రోజున శ్రీ దుర్గాదేవి గాను, ది.23-10-2023, సోమవారం తొమ్మిదవ రోజున తిదిద్వయం, ఆశ్వీయూజ శుద్ధ మహర్నమి సందర్భంగా ఉదయం 4 నుండి 12 గంటల వరకు శ్రీ మహిషాసురమర్దినీ దేవి, అదే రోజున మధ్యాహ్నం 2 నుండి 11 గంటల వరకు ఆశ్వీయూజ శుద్ధ విజయ దశమి సందర్భంగా శ్రీరాజరాజేశ్వరి దేవి గాను ఇంద్రకీలాద్రి మూలమూర్తి శ్రీ అమ్మవారు మరియు ఉపాలయం శ్రీ శివకామ సుందరీ దేవి అమ్మవార్లు దర్శనమివ్వనున్నారు.

- ప్రత్యేక ఖడ్గమాలార్చన ఉభయ రుసుము, సమయాలు :
మహామండప 6వ అంతస్థులో ఉదయం 5 నుండి 6 గంటల వరకు ఖడ్గమాలార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.5116/-లు నిర్ణయించడమైనది.
- ప్రత్యేక కుంకుమార్చన ఉభయ రుసుము, సమయాలు :
మహామండప 6వ అంతస్థులో మొదటి రోజు ఉదయం 10 నుండి 12 గంటల వరకు ది.16 నుండి 23-10-2023 వరకు ఎనిమిది రోజులు 2 షిఫ్టులుగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు మరియు ఉదయం 10 నుండి 12 గంటల వరకు కుంకుమార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.3000/-లు, మూల నక్షత్రం రోజున రూ.5,000/-లు నిర్ణయించడమైనది.
- ప్రత్యేక శ్రీచక్రార్చన ఉభయ రుసుము, సమయాలు :
నిత్య లక్ష కుంకుమార్చన వేదికలో ఉదయం 9 నుండి 12 గంటల వరకు శ్రీచక్రార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.3000/-లు నిర్ణయించడమైనది.
- ప్రత్యేక చండీయాగం ఉభయ రుసుము, సమయాలు :
నిత్య చండీహోమ యాగశాలలో ఉదయం 9 నుండి 12 గంటల వరకు ఖడ్గమాలార్చనలో పాల్గొనుటకు ఉభయదాతలకు ఉభయ రుసుము రూ.4000/-లు నిర్ణయించడమైనది.
- పరోక్ష ప్రత్యేకపూజలు :
దసరా నవరాత్రి మహోత్సవాల్లో పరోక్ష పూజలు 9 రోజులు జరుపుకొనుటకు ఒక్కో పరోక్ష పూజకు రూ.20,000/-లు చెల్లించిన ఎడల పరోక్ష పూజ అనంతరం సేవదారునికి ప్రసాదం పోస్టుద్వారా పంపబడుతుంది.
- ప్రత్యేక పూజ టికెట్లు వివరం :
పరోక్ష మరియు ప్రత్యక్ష ప్రత్యేక పూజల్లో పాల్గొనువారు 7వ అంతస్థులో అమ్మవారి దర్శనానంతరం మల్లిఖార్జున మండపమునకు వెళ్లు దారిలో మొదటగా చీరల కౌంటరు ఎదురుగా గల ఆర్జిత సేవా కౌంటరు నందు గాని లేదా వెబ్‌సైట్ 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.కనకదుర్గమ్మ.వోఆర్‌జి' నందు గాని పొందవచ్చును.
- లోక సంక్షేమానికి సూర్యోపాసన:
దుర్గమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, సౌర, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠించిన వేదపండితులు సూర్యునికి ప్రీతిపాత్రమైన ఎర్రని పూలు, గోధుమ నూక పాయసం, అన్నపాయసం నైవేద్యాలు సమర్పించి ధూప, దీప అర్చనలు నిర్వహించి, పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు ప్రసాదంగా అందచేశారు.
- శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ప్రముఖులు :
ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో కొలువైయున్న శ్రీస్వామి అమ్మవార్ల దర్శనార్థం ఆదివారం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్‌లు రాగా, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి,
దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. కార్యక్రమంలో పైవారితో పాటు ట్రస్ట్‌బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు పాల్గొన్నారు.

# పనిచేసే నాయకుడు జగన్..మరోసారి పట్టం కట్టండి

## రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వండి- మాజీ మంత్రి తోట నరసింహం



**కాకినాడ,అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలోనూ అభివృద్ధి చేస్తూ ప్రజా సంక్షేమం కోసం వినూత్న పథకాలనున ప్రవేశపెడుతూ పనిచేసే నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి మరోసారి అవకాశం ఇచ్చి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మాజీ మంత్రి తోట నరసింహం పేర్కొన్నారు. కాకినాడ జిల్లా గండేపల్లిలో తొండాపు రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నరసింహం ఆయన తనయుడు తోటరాంజీలో మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన జగ్గంపేట నియోజకవర్గం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలో తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను అందించి వేలాది ఎకరాలను సస్యశ్యామల ం చేయడం జరిగిందన్నారు. కోట్లాది రూపాయలతో త్రాగునీరు, ఫైర్ స్టేషన్, డిగ్రీ కళాశాల, గ్రామీణ ప్రాంత రోడ్లు అభివృద్ధి, ఇళ్ల స్థలాలు , గృహ నిర్మాణం పథకంలో ఇండ్లు, సంక్షేమ ఫలాలతో ప్రతీ ఒక్కరిని ఆదుకోవడం జరిగిందన్నారు. దీంతో తనను రెండు సార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ , ఎంపిగానూ ఆదరించిన ప్రజలకు ప్రతీ ఒక్కరికి రుణపడి ఉంటానన్నారు. నేడు జగన్మోహనరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషిచేస్తానన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో మరోసారి జగన్‌కు పట్టం కట్టి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జోనల్ కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు, అత్తులూరి సాయిబాబు, రామకుర్తి మూర్తి, తోట అయ్యన్న, గపూర్, తులా రాము, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, నరసింహం , అభిమానులు పాల్గొన్నారు.

# పెరిగిన భక్తుల రద్దీతో హుండీ ఆదాయం రూ.113.98కోట్లు

**తిరుమల,అక్టోబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** రోజు వారీగా కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వర స్వామి దర్శనానికి లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుంటున్నా....రోజుకు సరాసరి 80వేలమందికి దర్శనం చేయిస్తున్నారు. స్వామివారి దర్శనంలో సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు 25వేలు, దివ్యదర్శనం టోకెన్లు 15వేలు, ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు టిక్కెట్లు 25వేలు, ఆర్జితసేవలు మరో ఐదువేల వరకు ,విఐపి బ్రేక్ దర్శనాలు మరో ఐదువేలమంది వరకు ఉంటున్నారు. దేశవిదేశాల్లోని ఇష్టదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను గమనిస్తే గణాంకాలు మాత్రం భక్తుల సంఖ్యతోబాటు వెంకన్న హుండీ ఆదాయం కూడా పెరుగుతోంది. ఈ ఏడాది ప్రతినెలా 25లక్షలమంది వరకు భక్తులు దేవుడ్ని దర్శనం చేసుకున్నా గత నెలలో స్వామివారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు తొమ్మిదిరోజులు జరిగాయి. అయినా భక్తుల సంఖ్య మాత్రం నామ మాత్రంగానే ఉంది. సెప్టెంబర్ నెలలో మొత్తం 21,01,758మంది భక్తులు తమ ఇష్ట దైవాన్ని దర్శించుకోగా మొక్కుబడుల రూపంలో కానుకలుగా హుండీలో సమర్పించిన ఆదాయం సుమారుగా 113.98కోట్ల రూపాయలు చేకూరింది. సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన తొమ్మిదిరోజులు రోజువారీగా హుండీ ఆదాయం 3కోట్లు దాటలేదంటే అతిశయోక్తి లేదు.





# కొండపై లక్షకుపైగా భక్తులు

## -వెంకన్న సర్వదర్శనానికి 36గంటలు

**తిరుమల,అక్టోబర్ 1 ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన పెరటాసి మాసం....ఆపై వారాంతం వరుసగా శని,ఆదివారాలతో బాటు సోమవారం కూడా దేశవ్యాప్తంగా సెలవులు రావడంతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. గత రెండురోజులుగా తిరుమలలో రెండులక్షలమందికి పైగా భక్తులు వెంకన్న దర్శనార్థం గంటలుగంటలు వేచిఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. టిటిడి అదికారుల పర్యవేక్షణ కొరవడి ...భక్తులు వెలుపల క్యూలైన్లలో కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. ఆదివారం మధ్యాహ్నానికి భక్తుల లైన్లు మూడుకిలోమీటర్లు దూరం వరకు విస్తరించి కల్యాణవేదిక వద్దకు చేరాయి. తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు వెలుపలకు చేరాయి. వెలుపల క్యూలైన్లులో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 40గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 10గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకొంటున్నారు. ఆదివారం సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.
**-నేడు ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు..** పెరటాసి నెల రద్దీ కారణంగా నేడు ఎస్ఎస్‌డి టోకెన్లను టిటిడి రద్దు చేసింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ తీర్థయాత్రను రూపొందించుకోవాల్సిందిగా టిటిడి విజ్ఞప్తి చేసింది.

# ఆధారాలు లేని అక్రమ కేసులు ఎత్తివేయాలి

## - చంద్రబాబు నాయుడి మాస్కులతో వికలాంగుల నిరసన





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ఆధారాలు లేని అక్రమ కేసులు ఎత్తివేయాలని మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడి మాస్ ్కలతో వికలాంగులు వినూత్న నిరసన తెలిపారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద 19వ రోజు వికలాంగులు, క్లస్టర్-7 ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డు పెట్టుకుని జగన్ చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టడం కాదని ఆధారాలు చూపించాలని వికలాంగులు కోరడాన్ని అభినందించారు. ఆధారాలు లేని కేసులు ఎత్తివేయాలని జగన్ ప్రభుత్వాన్ని వికలాంగులు కోరుతున్నారంటే చంద్రబాబు నాయుడిపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ -7 వాడపాలెం, పలివెల, గంటి గ్రామాల నాయకులు, దివ్యాంగులతో పాటు రాష్ట్ర కార్యదర్శి కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

# చంద్రబాబు విషయం పై కామెంట్ చేయను మళ్లీ అక్కడే స్పీకర్ తమ్మినేని ఘాటు వ్యాఖ్యలు



**తిరుమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :** తిరుమల శ్రీ వారిని స్పీకర్ తమ్మినేని సీతారాం దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యులు అసెంబ్లీలో ప్రవర్తించిన తీరుని ప్రజలందరూ చూశారని, టిడిపి సభ్యుల ప్రవర్తనను మీడియా సమర్థిస్తుందా అని ప్రశ్నించారు. శృతి మించిన వ్యవహారాన్ని ప్రజలు క్షమించరని సీతారాం అన్నారు. గతంలో ఎందరో ప్రతి పక్ష సభ్యులు అసెంబ్లీలో ఎంతో గౌరవప్రదంగా వ్యవహరించారని, ప్రతిపక్ష సభ్యులు వేసే ప్రశ్నలకు ప్రభుత్వానికి నరాలు తెగిపోయేవని అన్నారు. రాజకీయ చౌకబారు అయ్యాయంటూ మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేసిన వ్యాఖ్యాలు నిజమేనని ఈ సందర్భంగా ప్రస్తావించారు.
స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులో మాజీ సిఎం, టిటిడి అధినేత చంద్రబాబు అరెస్టు పై స్పందించాల్సిన అవసరంలేదనంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు.





తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) రాష్ట్ర తృతీయ మహాసభలో మాట్లాడుతున్న పెనుగొండ లక్ష్మీనారాయణ

# కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరం

## 'అరసం' జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:** దేశంలో నెలకొన్న దారుణమైన పరిస్థితుల్లో కవులు, రచయితల ఐక్య సంఘటన అవసరమని అఃల భారత అరసం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు.పాలకులు ద్వారానే భారతదేశంలో ఫాసిజం,అడుగు పెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం(అరసం) రాష్ట్ర మూడవమహాసభలు హైదరాబాద్ బొగ్గుల కుంట డాక్టర్ సి.నారాయణరెడ్డి నగర్ సారస్వత పరిషత్తు ఆదివారం ప్రారంభమయ్యాయి. తొలుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ అరసం ప్రధాన కార్యదర్శి ఏటుకూరి ప్రసాద్ నారాయణరెడ్డి నగర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అరసం పతాకాన్ని ఆవిష్కరించారు. అరసం వర్ధిలాల్లి నినాదించారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలను జాతీయ ఇష్టా ఉపాధ్యక్షులు కందిమళ్ల ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వి.రామారావు సభాధ్యక్షతన జరిగింది.ఈసందర్భంగా పెనుగొండ లక్ష్మినారాయణ మాట్లాడుతూ ఆర్థిక ప్రయోజనాల కోసం మణపూర్‌లో రెండు తెగాల మధ్య అల్లర్లను సృషించారని, మెజార్టీ తెగను ప్రభుత్వమే ప్రొత్సహిస్తోందని విమర్శించారు. అ రాష్ట్రంలో ఆటవీక కార్యకలాపాలు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజా సాంస్కృతిక పునర్నిర్మాణం అవసరమని కె.శ్రీనివాస్ అన్నారు.పాలకులు మారినా వారు వేసిన విష బీజాలను తొలగించేందుకు దశాబ్దాల కాలం పడుతుందని, వాటిని తొలగించడం సాంస్కృతిక ఉద్యమం ద్వారానే సాధ్యమన్నారు..గౌరీ లంకేష్ ఘటన ఇందులో భాగమన్నారు.అదివాసులు,దళితులపైన కూడా మతత్వం ప్రభావం పడుతుందని ఆవేధన వ్యక్తం చేశారు.ఔదేశ్ రాణి మాట్లాడుతూ మనుషులను చంపాలని ఏమతం చెప్పడం లేదన్నారు..ఎటుకూరి ప్రసాద్ మాట్లాడుతూ జాతీయ వాదం,మతోన్మాదం అనేరెండు కాళ్లపై కేంద్ర ప్రభుత్వం పయనిస్తుందన్నారు..ఆర్.వి.రామారావు మాట్లాడుతూ జాతీయ పేరుతో మతోన్మాదం వెయ్యి పడగలతో వచ్చిందన్నారు. ఈ సమావేశంలో అరసం ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్ ఆహ్వానం పలుకగా,అరసం రాష్ట్ర కార్యదర్శి డి.కమలారెడ్డివందన సమర్పణ చేశారు. కమలారెడ్డి రచించిన నా జ్ఞాపకాలు,నాలేశ్వరం,శంకరం రచించి కవితా స్రవంతి పుస్తకాలను కె.శ్రీనివాస్ పాటు అరసం నేతలు ఆవిష్కరించారు.

# 29న చంద్రగ్రహణం - దర్శనాలు నిలుపుదల మూసివేయనున్న శ్రీవారి ఆలయం

**తిరుమల, అక్టోబర్ 1 ప్రభాతవార్త ప్రతినిధి :** పాక్షిక చంద్రగ్రహణం కారణంగా ఈనెల 29వ తేదీ తెల్లవారుజామున తిరుమల శ్రీ వారి ఆలయ అక్టోబర్ 28 రాత్రి మూసివేస్తారు. అక్టోబర్ 29న తిరిగి తెరవబడుతుంది. 29వ తేది తెల్లవారు జామున 1.05 నుండి తెల్లవారుజామున 2.22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం గంటలకు పూర్తవుతుంది. కాబట్టి అక్టోబర్ 28న రాత్రి 7.05 గంటలకు ఆలయ తలుపులు మూసివేయనున్నారు. గ్రణ సమయానికి 6 గంటల ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ.ఈనెల 29వ తేది తెల్లవారుజామున 3.15 గంటలకు ఏకాంతంలో శుద్ధి, సుప్రభాత సేవ నిర్వహించి ఆలయ తలుపులు తెరుస్తారు. చంద్రగ్రహణం కారణంగా ఎనిమిది గంటల పాటు ఆలయ తలుపులుమూసి వుంటాయి. ఈ కారణంగా సహస్ర దీపాలంకార సేవ, వికలాంగులు, వయోవృద్ధుల దర్శనం అక్టోబర్ 28న రద్దు చేశారు.

అవినీతికి పాల్పడిన

# చంద్రబాబుకు మద్ధతా?

**లోకేష్, అచ్చెన్న, యనమల గుండు చేసుకుని స్వామిభక్తి చాటుకోవాలి : ఎంపీ విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి

ప్రజాధనం దోచుకుని అడ్డంగా దొరికిపోయిన సామాన్యులను డబ్బుకు ప్రలోభపెట్టి గుండుగీయించడం ఇంకా పెద్ద నేరం అవుతుందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. వివిధ అంశాలపై ఆయన ఆదివారం సోషల్ మీడియాలో స్పందిం చారు. ప్రభుత్వంపై నిరసన పేరుతో డబ్బులిచ్చి గుండు గీయించిన ఘటనపై ఆయన స్పందించారు. జుట్టు అనేది ఒక వ్యక్తి మిగతా 11లో



విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా దామా సుబ్బారావు నియమితులైన శుభసందర్భంగా ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని విశాఖపట్నం విమానాశ్రయంలో దామా సుబ్బారావు మర్యాదపూర్వకంగా తన అనుచరులతో కలిసి వై.వి.సుబ్బారెడ్డి ఆశీస్సులు తీసుకొని ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖపట్నం ప్రభాతవార్త

# కళాకారులకు కొత్త గుర్తింపు కార్డులు

**అక్టోబరు 8లోగా దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున**



విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

కళలను, కళాకారులను ప్రోత్సహించే చర్యల్లో భాగంగా కళాకారులకు కొత్త గుర్తింపు కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర డాక్టర్ ఎ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రభుత్వ పథకాలను సబ్సిడీలను సంక్షేమ కార్యక్రమాలను వినియోగించుకొనేందుకు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర స్థాయి గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని వివిధ కళారూపాల కళాకారులు తమ (1) పేరు (2) తండ్రిపేరు, (3)జెండర్, (4) పుట్టిన తేదీ, (5) బ్లడ్ గ్రూపు (6) శాశ్వత చిరునామా, (7) ప్రావీణ్యత ఉన్న కళ, సంబంధిత కళలో అనుభవం (8) ఫోన్ నెంబర్, (9) ఆధార్ నంబరు (10) ఇ-మెయిల్ తదితర వివరాలతో రెండు పాస్పోర్టు ఫోటోలను జతచేసి ధరఖాస్తు చేసుకోవాని సూచించారు. పూర్తి చేసిన దరఖాసులను ఉపసంచాలకులు జిల్లా సమాచారపౌర సంబంధాల కార్యాలయం విశాఖపట్నం చిరునామాలో అక్టోబరు 8వ తేదీ లోపు అందజేయాలని కోరారు. ఇతర వివరాలకు జిల్లా సమాచార పౌర సంబందాల శాఖా కార్యాలయంలో ఎవి సూపర్‌వైజర్ సెల్ నెం. 9441249410ను సంప్రదించాలని సూచించారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపు ఇచ్చిన వై.వి.సుబ్బారెడ్డి







విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భీమిలి నియోజకవర్గంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు వంద సచివాలయాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్ లో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి ఆధ్వర ్యంలో మూడు జిల్లాల కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పరిశీలకులు పసుపులేటి బాలరాజు ముఖ్య అతిధులుగా నియోజకవర్గం స్థాయి వైసీపీ శ్రేణులు తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అతిధులుగా వైసీపీ శ్రేణులతో సమీక్ష సమావేశం నిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా అతిధులు దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి సమాంజలి ఘటించి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది. ఈసందర్భంగా వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ప్రజలను కేవలం గెలిపించే ఓటు బ్యాంకు గానే చూసాయని ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా వారి స్వలాభం కోసం చూసుకుంటే వైసీపీ ప్రభుత్వం పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మెనుప్యాస్టోను బైబిల్, భగవద్గీత మిగతా 11లో

# క్రీడల్లో రాష్ట్రం ఆదర్శంగా నిలవాలి





విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

క్రీడల్లో ఆంధ్ర రాష్ట్రం ఆదర్శంగా నిలవాలని ఉమ్మడి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు అక్కయ్యపాలెం పోర్టు ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 36వ జాతీయ అండర్ 11చెస్ ఛాంపియన్ షిప్ క్రీడలను ఆయన ప్రారంబించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులను విద్యతో పాటుగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే ఒక విశాఖపట్నంకి సంబందించి చెస్ ఛాంపియన్ షిప్‌లో విజయం సాదించిన అలక మీనాక్షి అనే క్రీడా కారిణికి కోటి రూపయల రివార్డును ప్రకటించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా క్రీడా కారిణి అలక మీనాక్షిని శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న వైవి సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి చెస్ క్రీడలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన వెంట ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు తదితరులు పాల్గొన్నారు.

లంచాలు తీసుకుని

# కంచాలు మోగిస్తారా..

**చంద్రబాబు ఐదు సవంవత్సరాలు అవినీతి మోత మోగించారు -తప్పు చేయలేదని భావిస్తే కోర్టులో విచారణ ధైర్యంగా ఎదుర్కోవాలి -స్టే తెచ్చుకున్న పది కేసుల్లోను స్టే ఎత్తివేయాలని కోర్టులను ఆశ్రయించాలి -కంచాలు మోత మోగించి రాష్ట్ర ప్రజలకు ఏం చెబుతారు? -ఢిల్లీలో దాక్కున్న లోకేష్ ఉత్తరకుమారుడు -చంద్రబాబుకు విదేశాల్లో 5,6లక్షల కోట్లు ఆస్తులు -ముందస్తు ఎన్నికల ప్రసక్తేలేదు -రాష్ట్ర ప్రయోజనాల కోసమే బిజెపితో సత్సంబంధం**

జగదాంబ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

కంచాలు మోత మోగించి చంద్రబాబు అవినీతిపై రాష్ట్రప్రజలకు, తేదేపానేతలు ఏంచెప్పాలనుకుంటున్నారని, ఏ తప్పుచేయలేదని భ్రావిస్తేకోర్టులో విచారణను ధైర్యంగా ఎదుర్కోవాలని వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ దక్షిణకోస్తాజిల్లాల రీజినల్‌కోఆర్డినేటర్, పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి సవాల్ విసిరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు స్టేలు తెచ్చుకున్న పది కేసుల్లోను స్టేలు ఎత్తివేయాలని కోరుతూ తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. లంచాలు మింగి కంచాలు మోగిస్తారా అన్నారు. చంద్రబాబు మిగతా 11లో



# రైల్వేలో స్వచ్ఛతాహి సేవ-2023

**పాల్గొన్న కేంద్రమంత్రి దర్శన జర్దోష్**



జగదాంబ, అక్టోబర్ 1 ,ప్రభాతవార్త

విశాఖపట్నం స్టేషన్‌లో జరిగిన స్వచ్ఛతాహి సేవలో పాల్గొన్నరైల్వే శాఖ మంత్రి దర్శనజర్ధోష్. ప్రస్తుత విశాఖపట్నంలోమూడురోజుల పర్యటనలో ఉన్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి సహాయ మంత్రి దర్శనజర్ధోష్ ఆదివారం రైల్వేస్టేషన్‌లో వాల్తేరు స్వచ్ఛతాహి సేవాకార్యక్రమంలో పాల్గొన్నారు. 'స్వచ్ఛతాహి సేవల-2023యొక్క థీమ్ 'చెత్తరహితభాతరదేశం' థీమ్ దృశ్య పరిశుభ్రత, సఫాయిమిత్రల సంక్షేమంపై దృష్టిపెడుతుంది. సంవత్సరాల స్వచ్ఛ భారత్ మిషన్‌ను మిగతా 11లో

# శ్రమదానంతోనే పరిసరాల పరిశుభ్రత

**నగర మేయర్ గొలగాని**





విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

నగర పౌరులు శ్రమదానముతోనే విశాఖ నగర పరిశుభ్రత సాధ్యమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. విశాఖ నగరంలోని ఆదివారం ఏక్ తారీక్ ఏక్‌గంట శ్రమధాన్ మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ చేపడుతున్న ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమదానానికి జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున జివిఎంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ లతో కలిసి ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ ఏర్పడి 9సంవతసరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవా ్యప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేసుతన్నారని తెలిపారు. ఏక్ తారీక్ ఏక్ గంట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని పేర్కొన్నారు. కేవలం పారిశుద్ధ్య కార్మికులు మాత్రమే కాకుండా ప్రజలు కూడా భాగస్వాములు కావాలని తెలిపారు. నగర పరిధిలో ప్రతి వార్డు సచివాలయం పరిధిలో ఇటువంటి కార్యక్రమాలు నేడు జరిగాయని తెలిపారు. దినచర్యలో భాగంగా ప్రతి ఒక్కరూ ఇటువంటి కార్యక్రమాలు చేపడితే మన నగరం మరింత సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ అభియాన్ పిలుపు మేరకు స్వచ్ఛత హీ సేవా మిగతా 11లో

# స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న విదేశీ నౌకా సిబ్బంది

**డాక్ ఏరియాలో స్వచ్ఛభారత్ -పాల్గొన్న పోర్టు ఉన్నతాధికారులు ఉద్యోగులు**





విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి కేంద్ర పోర్టులు నౌకాయాన జలరవాణా మంత్రిత్వ శాఖ పరిధిలోని విశాఖపట్నం పోర్టు ఆధారిటీలో స్వచ్ఛభారత్ అభియాన్ స్పెషల్ క్యాంపెయిన్ 3.0ను లాంఛనంగా అక్టోబర్ 1వ తేదీన ప్రారంబించారు. అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకూ ఈ కార్యక్రమం కొనసాగనుందిడాక్ ఏరియాలో జరిగిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ దుర్గేష్‌కుమార్ దూబే ప్రారంబించారు ముందుగా పోర్టు ఉద్యోగులతో ఆయన స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. ఈకార ్యక్రమంలో శబరిమలి, సింగపూర్‌కు చెందిన స్ట్రాటజిక్ విజన్ నౌకలకు చెందిన విదేశీ సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛతా హీ సేవ థీమ్ తో కేంద్ర నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రం చేసుకునేందుకు అక్టోబర్ 1వ తేదీన ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకూ ఒక గంట సమయాన్నిమిగతా 11లో

# వ్యక్తిగత కక్షతో పథకం ప్రకారం హత్య

ఎస్.రాయవరం, అక్టోబర్1 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెద ఉప్పలం గ్రామంలో జరిగిన హత్య వ్యక్తిగత కారణాలతో పథక ం ప్రకారం జరిగిందని అనకాపల్లి డియసీ ్పి శ్రీనువాసరావు తెలిపారు. ఆదివారం సాయత్రం అడ్డురోడ్డులోని నక్కపల్లి సర్కిల్ కార్యాలయంలో ఈ మేరకు విలేఖరులమిగతా 11లో



# గంజాయి అక్రమ రవాణాకు చెక్..



11లో

**అంతరాష్ట్ర గంజాయి ముఠా గుట్టురట్టు -3లక్షల విలువ చేసే 129 కేజీల గంజాయి పట్టివేత తమిళనాడుకు చెందిన 9 మంది అరెస్టు ఒకరు పరార్ -ముందస్తు సమాచారంతో మాటువేసి కంటైనర్, కారుతో సహా 8 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్న సీలేరు పోలీసులు**

## పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్యం

### అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాసు



పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త:

మన పరిసరాలు మనమే శుభ్రపరుచుకోవాలని ,పరిసరాలు పరిశుభ్రతోనే ఆరోగ్యం మెరుగుపడు తుందని సంయుక్త కలెక్టర్ జె.శివశ్రీనివాసు పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు మేరకు ప్రధాని మోడీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత హై సేవా కార్యక్రమాల్లో భాగంగా పాడేరు ఐటిడిఎ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెసి శివశ్రీనివాసు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు.ప్రజా ఆరోగ్యానికి సహకరించాలన్నారు.పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమం ఏదో తూతూ మంత్రంగా కాకుండా గత 15 రోజులుగా అన్ని గ్రామాల్లో జరుగుతుందని వాటి వివరాలు ఎప్పటి కప్పుడు జాతీయవెబ్సైట్ లో కూడా అప్‌లోడ్ చేయడం జరుగుతుందని పిఒ తెలిపారు.ఇతర దేశాలలో రోడ్డు సుందరంగా ఉంటాయని అందుకు కారణం అక్కడ ప్రజలు అవగాహనతో మెలగడమే కాకుండా వారి సహకారం కూడా కారణమన్నారు.ఇక్కడ ప్రజలు అవగాహన చేసుకుని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పిఒ అభిషేక్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో పాడేరు సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి,డిపిఒ కొండలరావు,పాడేరు ఎటిడబ్ల్యుఒ ఎల్,రజని,ఐటిడిఎ అధికారులు.ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ తమర్భ నరసింగరావు నియామకం

పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త:



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు వైసిపి 'రాష్ట్రడాక్టర్లవిభాగకమిటీ'ని నూతనంగా ఏర్పాటు చేసారు.రాష్ట్ర డాక్టర్ల విభాగ కమిటీ ప్రెసిడెంట్‌గాడాక్టర్ బాతులఅశోక్ కుమార్ రెడ్డి(ప్రకాశం),ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఉలల శేషు యాదవ్(శ్రీకాకుళం),డాక్టర్ మహబూబ్‌శేఖ్(ఎన్టీఆర్),డాక్టర్ఆదిమూలపు సతీష్(కర్నూల్),జోనల్ ఇన్‌చార్జి(జోన్-1)డాక్టర్ పైడి మహేశ్వరరావు, జోనల్ఇన్‌చార్జి-2గా డాక్టర్ తమర్భనరసింగరావు(అల్లూరిజిల్లా),జోనల్ -3 ఇన్‌చార్జిగా డాక్టర్ వై.మురళీకృష్ణ(డాక్టర్ బిఆర్ అవబేద్కర్ కోనసీమ),జోన్-4ఇన్‌చార్జిగా డాక్టర్ కొల్లి శివరామరెడ్డి(గుంటూరు),జోన్-5 ఇన్‌చార్జిగా డాక్టర్ జీవన్‌చిట్టితోటి(ప్రకాశం),జోన్-6 ఇన్‌చార్జిగా డాక్టర్ వారణాసి ప్రతాప్ రెడ్డి(వైఎస్ఆర్ జిల్లా),జోన్-7 ఇన్‌చార్జిగా డాక్టర్ బి,హరికృష్ణ రెడ్డి (కర్నూల్),జోన్-8 ఇన్‌చార్జిగా డాక్టర్ డివి నాగేంద్ర కుమార్‌రెడ్డి(శ్రీసత్యసాయి జిల్లా),ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ యాడలల అశోక్(ప్రకాశం),ప్రతినిధులుగా డాక్టర్ మాదాసి వెంకయ్య(ప్రకాశం),డాక్టర్ ఎస్ఎం భాషా(ప్రకాశం),డాక్టర్ సనివరపు సాహిత్య(పలానాడు జిల్లా) లకు చెందిన వైద్యులను ఈ కమిటీలో నియమించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో స్వచ్ఛతా హీ సేవా అభియాన్



అరకులోయ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు మహిళా డిగ్రీ కళాశాల లో ఆదివారం కళాశాల జాతీయ సేవా పథకం ఆద్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోడి చెప్పినట్లు మహాత్మునికి మనం చేయగలిగే నివాళి ఏదంటే అది పరిశు భ్రతే నని చెప్పారు. పిఎం మాట ప్రకారం ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, వీధులను శుభ్రం చేయాలన్నారు. దీనిలో బాగంగా గానే కళాశాల ఆవరణ లో స్వచ్ఛతా హీ సేవా కార్య క్రమం ను నిర్వహించినట్లు తెలియజేసారు. ఎన్ఎస్ఎస్ పిఒ లు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనితా కుమారి లు మాట్లాడుతూ పరిశుభ్రతా కార్యక్రమంలో లో బాగంగా కళాశాల తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్ మరియు క్యాంపస్ లో చైతని, ప్లాస్టిక్ ను శుభ్రం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పుష్పరాజు, పట్టాసి చలపతి రావు, ఐక్యూఏసి కో ఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అద్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరీ రాణీ, డాక్టర్ కృష్ణ మోహన్, ఎస్ రాజు, వి కామేష్, ఎస్ అప్పారావు, బి లచ్చన్న, జి సంద్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో మన గ్రామం స్వచ్ఛ గ్రామం

కశింకోట,అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండలంలోని ఏఎస్ పేట గ్రామంలో మన గ్రామం స్వచ్ఛ గ్రామం అనే కార్యక్రమం సర్పంచ్ మనసాల ధనమ్మ డైరీ డైరెక్టర్ మనసారా రమణరావు ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో గల వీధులను గ్రామస్తులతో కలిసి శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రమదానంతో చేస్తే పరిశుభ్రం..గ్రామాలన్నీ ఆరోగ్యమయం!

### సచివాలయాల్లో 'స్వచ్ఛతాహి సేవా'-రాజేంద్రపాలెం ర్యాలీలో ఎంపిపి బడుగురమేష్

కొయ్యూరు, అక్టోబర్1, ప్రభాతవార్త




ప్రతీఒక్కరూ అంకితభావం తోకూడిన శ్రమదానంతో తమతమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే తద్వారా గ్రామాలన్నీ యాధృచ్ఛికంగానే ఆరోగ్యమయ మవుతాయని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. అక్టోబర్2 గాంధీజయంతి నేపథ్యంలో ప్రభుత్వఆదేశాలమేరకు మండలంలోని పలుసచివాలయాల పరిధిలో ఆదివారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులోభాగంగా మండలకేంద్రమైన రాజేంద్రపాలెం సచివాలయంసిబ్బందితో కలిసి ఎంపిపి బడుగురమేష్, సర్పంచ్ పీటాసింహాచలం, వైస్ఎంపిపి అంబటినూకాలమ్మ, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు తదితరులు కార్యక్రమం నిర్వహించి సచివాలయం, మండలపరిషత్‌కార్యాలయం, ప్రాథమికారోగ్యకేంద్రం పరిసరాల్లోని పిచ్చితుప్పలను తొలగించివేసారు. అలాగే పరిశుభ్రత, పచ్చదనం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంపిపి రమేష్ మాట్లాడుతూ-పచ్చదనం,పరిశుభ్రతల యొక్క ప్రాముఖ్యతలను ప్రతీఒక్కరూ తెలుసుకోవాలని కోరారు. మనచేతుల్లోనే మన ఆరోగ్యం దాగిఉందన్నారు. అలాగే మండలంలోని మూలపేటపంచాయితీలోని మర్రిపాలెం, బొంకులపాలెంగ్రామాల్లో సర్పంచ్ రావులవెంకటలక్ష్మి, వార్డుమెంబరు నీలాపునూకరాజు, సచివాలయకన్వీనర్, జిల్లాపార్టీఎగ్జిక్యూటివ్ మెంబరు నీలాపుసూరిబాబు, పంచాయితీకార్యదర్శి రవీంద్రకుమార్,సిబ్బంది కార్యక్రమం నిర్వహించగా, డౌనూరుపంచాయితీలో సర్పంచ్ పొట్టికభవాని, వైసిపినేత పొట్టికపోతురాజు తదితరుల ఆధ్వర్యంలోనూ, అలాగే చిట్టింపాడు పంచాయితీలో కన్వీనర్ పెట్లగాంధీ, ఉపసర్పంచ్ పాడిదారలక్ష్మి నేతృత్వంలోనూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని మర్రివాడ, యు.చీడిపాలెం, ఆడాకుల, కంతారం తదితర పంచాయితీల్లో స్థానికసర్పంచులు, ప్రజాప్రతినిధులు, సచివాలయసిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

## మహాజనసభ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు

చోడవరం, అక్టోబరు 1, ప్రభాతవార్త



ఏపీ రైతు సంఘం అనకాపల్లి జిల్లా సమావేశం చోడవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు మాట్లాడుతూ చోడవరంలో వున్న షుగర్ ఫ్యాక్టరీ మహాజనసభను తూతూ మంత్రంగా అధికార పార్టీ నాయకులు మరియు ప్రతిపక్ష పార్టీ నాయకులు కుమ్మకుయి ఫ్యాక్టరీని మూసివేయాలని దురాలోచనతో నష్టాలు ఊబిలోకి చేరే పద్ధతుల్లో తీసుకున్న నిర్ణయాలు రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. గతంలో తుఫాన్‌లో హుదూద్ తుపానులో పంచదార తడిసిపోయిందని వందల కోట్ల నష్టం వాటిల్లిందని నేటివరకు చెప్పుకుంటూ వస్తున్న అధికార ప్రతిపక్ష నాయకులు రైతులను పూర్తిగా నష్టాలు ఊబిలోకి కూరుపోయినట్టు చేసి ఈ రోజు ఫ్యాక్టరీ క్రషింగ్ సామర్థ్యం పూర్తి తగ్గిపోయే పద్ధతిలో ఫ్యాక్టరీ యాజమాన్యం మరియు అధికార పార్టీ ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయాలు పట్ల రైతు సంఘం వ్యతిరేకిస్తుందన్నారు. ఏదైతే హుదూద్ తుపానులో జరిగని కుంబకోణాన్ని బయటకు తీసి అప్పుడు వున్న పాలకవర్గాన్ని వందల కోట్ల రూపాయలను తినేసిన అధికార పాలకవర్గాన్ని తిరిగి ఆ డబ్బును రైతులకు పంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులు సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో విత్తనాలు పోతురాజు, మరియు నరాల శెట్టి సత్యనారాయణ, వియ్యపు రమణ పాల్గొన్నారు.

## శ్రీ మోదకొండమ్మకి 101 ఘటాల సమర్పణ

పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,టిడిపి అధినేత నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా అలాగే కడిగిన ముత్యంలా చంద్రబాబు జైలు నుండి విడుదల కావాలని కోరుతూ పాడేరు మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి 101 ఘటాలను అమ్మవారికి మహిళలంతా సమర్పించారు. డప్పు వాయిద్యాలతో మహిళలంతా పసుపు చీరలను కట్టుకుని ఘటాలను తో కుమ్మరిపుట్టు గిడ్డి ఈశ్వరి నివాసం నుంచి అమ్మవారి ఆలయం వరకూ ఘటాలను శిరస్సు పై పెట్టుకుని ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి గిడ్డి ఈశ్వరితో పాటు మహి ళలంతా సమర్పించారు.టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా జైలు నుంచి వచ్చి రాష్ట్రాన్ని పాలించాలని అమ్మవారిని కోరినట్టు గిడ్డి ఈశ్వరి పేర్కొన్నారు.పాడేరు శ్రీ మోదకొం డమ్మ అమ్మవారికి ఘటాలు సమర్పణ.ఘటాలు ఊరేగింపు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ పరిశీలకులు రాజమండ్రి నారాయణ,టిడిపి నాయకులు చల్లంగి జ్ఞానేశ్వరి,చల్లంగి లక్ష్మణరావు,కోడా సురేష్, సోమెలలి చిట్టిబాబు,డప్పోడి వెంకటరమణ (బుజ్జి), గబ్బాడ సింహాచలం, జగదీష్,కుమారి,కొట్టగుల్లి రమేష్‌నాయుడు పార్టీ నాయకులు, ఝకార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హై సేవలో పాడేరు పోలీసులు



పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త:

స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో భాగంగా పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ ఆధ్వర్యంలో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వ్యర్థాలను,మద్యం సీసాలను,ప్లాస్టిక్ కవర్లను తొలగించి గ్రౌండ్ అంతా శుభ్రం చేసారు.ఈ సందర్భంగా సిఐ సుధాకర్ మాట్లాడుతూ గ్రౌండ్‌లో ఇక మీదట మద్యం సేవించినా వ్యర్థాలను ఎక్కడి పడితే అక్కడ పడేసినా కఠిన చర్యలు తీసుకుంటా మని సిఐ హెచ్చరించారు.కాలేజీ మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్య వంతమైన వాతావరణం ఉంటుందని సిఐ అన్నారు. ఈకార్యక్రమంలో పాడేరు ఎస్ఐలు లక్ష్మణరావు,రంజిత్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫీ తోటలను సందర్శించిన అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ

### అమ్మవారిని దర్శించుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ

పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త:



అటవీశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పివి చలపతిరావు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారిని ఆదివారం దరున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి గర్భగుడిలోకి తీసుకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేసారు.అనంతరం మినుములూరు కాఫీ ఎస్టేట్‌ను,సంగోడి కాఫీ తోటలను సందర్శించారు. అలాగే కాఫీ దిగుబడిపై అలాగే మిరియాలు సాగుపై సంబందిత అధికారులను చీఫ్ సెక్రటరీ అచలపతిరాగావు అడిగి తెలుసుకున్నారు.స్పెషల్ చీఫ్‌సెక్రటరీ పివి చలపతిరావు వెంట పాడేరు డిఎఫ్ఒ కె.వినోద్‌కుమార్,కాఫీ డిఎం కృష్ణ బాబు, పాడేరు అటవీశాఖ రేంజ్ అధికారి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడాకుల బస్‌షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన



కొయ్యూరు, అక్టోబర్1, ప్రభాతవార్త

అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవి ద్వారా మంజూరైన రూ.5లక్షల నిధులతో మండలంలోని ఆడాకుల గ్రామంలో బస్‌షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు. నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, అరకుఎంపి గొడ్డేటిమాధవి భర్త కె.శివప్రసాద్‌తో కలిసి ఆడాకులసర్పంచ్ అప్పారావు బస్‌షెల్టర్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసారు.కార్యక్రమంలో వైస్‌సర్పంచ్ రాంబాబు, రమణ, స్థానికప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలీసులకు చిక్కిన అక్రమకలప..అటవీశాఖకు అప్పగింత

కొయ్యూరు, అక్టోబర్1, ప్రభాతవార్త



యధాప్రకారం వాహనతనిఖీలు నిర్వహిస్తున్న కొయ్యూరు పోలీసులకు అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న 30మారుజాతి కలపదుంగలు పట్టుబడటంతో స్థానిక అటవీశాఖ అధికారులకు అప్పగించారు. కొయ్యూరు ఎస్ఐ రాజారావు తమసిబ్కబందితో కలిసి ఆదివారం తెల్లారుజామున గుడ్లపల్లిజంక్షన్‌లో వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఎపి35 డబ్ల్యు 2095 నెంబరుగల బొలేరోపికప్ వ్యాన్‌లో 30కలపదుంగలు అక్రమంగా తరలిస్తుండటంతో పోలీసులు వ్యాన్‌తోసహా పట్టుకుని స్థానిక అటవీశాఖ అధికారులకు సమాచారమివ్వడంతో కొయ్యూరు సెక్షన్‌అధికారి సింహాద్రి, బీట్‌అధికారులు రాజేష్, దుర్గాప్రసాద్‌లు పోలీసులనుండి వ్యాన్‌ను, కలపను స్వాధీపర్చుకుని, చింతపల్లి డిఎఫ్ఒ సూర్యనారాయణ, పెదవలసరేంజర్ జగదీష్‌ల ఆదేశాలమేరకు ఫారెస్టుయాక్టుక్రింద కేసునమోదుచేసి లోతుగెడ్డ కలపడిపోకు తరలిస్తున్నట్టు వివరించారు.

**కలప పక్కదారి పట్టిందంటూ పుకార్లు :**

కాగా పోలీసులనుండి అటవీశాఖ అధికారులకు అప్పగించబడిన కలప పక్కదారిపట్టిందంటూ ఆదివారం పుకార్లు షికారుచేసాయి. విలువైన రోజ్‌వుడ్ కలపస్థానే సాధారణ మారుజాతి దుంగలు చేర్చబడ్డాయంటూ విమర్శలు వినబడ్డాయి. అయితే ఈ విషయమై అటవీశాఖ అధికారులను వివరణకోరగా, ప్రస్తుతం అటువంటిదేమీలేదని. అయితే తమ సిబ్బంది తప్పుచేస్తే చర్యలుతప్పవని, గతంలోకూడా ఇద్దరుపై చర్యలు తీసుకున్న విషయాన్ని డిఎఫ్ఒ సూర్యనారాయణ, రేంజర్ జగదీష్, సెక్షన్‌ఆఫీసర్ సింహాద్రి గుర్తుచేసారు. కాగా అక్రమకలప తరలిస్తే అటువంటివారిపై కఠినచర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## ఉద్యమాలకు రాష్ట్రంలో ఎక్కడా స్పందన లేదు

### వైఎస్సార్‌సిపి ప్రచారవింగ్ జిల్లాఅధ్యక్షులు దగ్గుపల్లిసాయిబాబా



పాయకరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

స్వాతంత్రం కోసం పోరాడిన సమరయోదుడు మహాత్మాగాంధీ జయంతిరోజున అవినీతి పరుడైన చంద్రబాబునాయుడుకు మద్దతుగా టిడిపి నాయకులు రిలేనిరాహారదీక్షలు చేపట్టడం టిడిపి నేతలకు సిగ్గు అనిపించడంలేదా అని వైఎస్సార్‌సిపి ప్రచారవింగ్ అనకాపల్లి జిల్లాఅధ్యక్షులు దగ్గుపల్లిసాయి బాబా విమర్శించారు. స్కిల్‌స్కాం కేసులో చంద్రబాబునాయుడు అవినీతికి పాల్పడినట్లు సాక్షాదారా లతో దొరికిపోయారని అందుకే కోర్టులో కూడా ఆయనకు వ్యతిరేకంగా తీర్పులు వస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబునాయుడు అవినీతి తెలుగుదేశంపార్టీలోకూడా చాలామంది నమ్ముతున్నారని అందుకే ఆయనకు మద్దతుగా చేస్తున్న ఉద్యమాలకు రాష్ట్రంలో ఎక్కడా స్పందన ఉండటం లేదన్నారు. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా టిడిపి చేస్తున్న నిరసన కార్యక్రమాలు కూడా ప్రజలు అసహ్యాంచుకుంటున్నారని అన్నారు. ఎవరైనా విజయం సాధిస్తే ఆనందంతో మనసాంప్రదాయం ప్రకారం విజిల్స్‌వేస్తారని అలాగే బూరలు ఊదుతారని డప్పులుకొడతారని కానీ టిడిపి నాయకులు విచిత్రంగా చంద్రబాబునాయుడు జైల్లో ఉంటే ఈతరహాలో కార్యక్రమాలు చేయడం సిగ్గుచేటుగా అనిపించడంలేదా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి తనతండ్రిని అన్యాయం చేసి చంద్రబాబునాయుడు పార్టీ లాక్కొన్నప్పుడు తండ్రికి ఏనాడూ మద్దతుగా నిలబ డలేదని ఇప్పుడు అవినీతిపరుడైన చంద్రబాబునాయుడుకు మద్దతుగా నిలబడి భువనేశ్వరి తనకు ఉన్న విలువలు దిగజార్చుకుంటున్నారని అన్నారు. టిడిపిలో ఎంతమంది ఎన్ని నిరసనలు చేసినా అవినీతిలో కూరుకుపోయిన తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడిని నమ్మే పరిస్థితిలో రాష్ట్రప్రజలు లేరని సాయిబాబా అన్నారు. 2024 ఎన్నికల్లో జగన్ న్యాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ విజయఢంకా మ్రోగించడం ఖాయమని మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని సాయిబాబా ఈసందర్భంగా ధీమావ్యక్తం చేసారు.

## బిల్లులు,కాస్మోటిక్ బిల్లులు తయారీపై ఒక రోజు వర్క్‌షాప్

పాడేరు,అక్టోబర్ 01,ప్రభాతవార్త:

పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ ఆదేశాలు మేరకు పాడేరు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు ఆధ్వర్యంలో డైట్ బిల్లులు,కాస్మోటిక్ బిల్లులు తయారీపై ఒక వర్క్ షాపును పాడేరు ఐటిడిఎ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ వర్క్ షాపులో పాడేరు డివిజన్ పరిధిలోఉన్న 11 మండలాల ఎటిడబ్ల్యుఒలు, ప్రధానోపాధ్యాయులు, హెచ్‌డబ్ల్యుఒలు,డిప్యూటీ వార్డెన్లు పాల్గొన్నారు.

## మాకవరపాలెం గ్రామ,గ్రామాన పారిశుధ్య పనులు



మాకవరపాలెం అక్టోబరు 1 ప్రభాతవార్త ః మాకవరపాలెం మండలంలో స్వచ్ఛసర్వేన్ సందర్భంగా పలు గ్రామాల్లో ప్రజలు అధికారులు స్వచ్ఛంధ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈమేరకు అదివారం ప్రభుత్వ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతీ వీదిలోను ప్రధాన కూడళ్లు వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారం ప్రజలు స్వయంగా పాల్గొని చెత్తను ఊడ్చారు.ప్రదానంగా తామరంలో గ్రామపెద్దలు గొందిన హరిబాబు పంచాయితీ కార్యధర్శి బాలదొర సమక్షంలో పారిశుధ్య పనులు చేపట్టారు.అదే విదంగా మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలం రాము కార్యదర్శి సుధర్శన్‌రావు అధ్వర ంలో ప్రతీ వీదిలో పారిశుధ్యం కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. తూటిపాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ కార్యకర్తలు వబ్బలిరెడ్డి రాజబాబు గ్రామపెద్దలు సమక్షంలో చెత్తాచెదారం ఊడ్చారు.స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర్యంలో విధ్యార్థులు కళాశాల ప్రాంగణమంతా చెత్తా,చెదారం లేకుండా పరిశుభ్రం చేసారు. కార్యక్రమంలో అవంతి పరిపాలనాధికారి దానియేల్‌రాజ్ అవంతి సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూకోలనీలో వినాయక అన్నసంతర్పణ



పాయకరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

స్థానిక రాజుగారిబీడు వెనుకవైపున ఉన్న న్యూకోలనీలో ఆదివారం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అన్నవరం దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ దోమాడసుందర్రావు ఆధ్వర్యంలో న్యూకోలనీలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా వినాయకుని గరిక పత్రి పూజ, కుంకుమపూజ తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించిన అనంతరం వినాయకుని నిమజ్జనం చేసి అన్నసంతర్పణ కార్యక్రమానికి విచ్చేసారు. ఈకార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ గూటూరుశ్రీను, వైసిపినాయకులు జగతాశ్రీను, కేశనకుర్తిసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల్లారా..రాజీనామాచేసి గెలవండి చూద్దాం!

### రాజకుమారికి సర్పంచ్‌పదవి రాజులమ్మ చలవే-నల్లగొండగ్రామస్థుల ఫైర్

కొయ్యూరు, అక్టోబర్1, ప్రభాతవార్త



ప్రస్తుతం సర్పంచ్‌లుగా గెలిచినవారంతా రాజీనామాలుచేసి మరలా ఎన్నికలకు వెళ్తే, అప్పుడు వెనకుండి ఎవరు గెలిపించారో తెలుస్తుందని, మండలంలోని సర్పంచులం దరికీ నల్లగొండపంచాయితీతో పనేంటని మండలంలోని నల్లగొండపంచాయితీ ప్రజలు ప్రశ్నించారు. సర్పంచ్ జంపారాజకుమారి మరికొంతమంది మండలంలోని సర్పంచులతో కలిసి ఎఎంసిచైర్మన్ రాజులమ్మపై విమర్శలు గుప్పించడంపై గ్రామస్థులు ఇలా ప్రతిస్పందించారు. నల్లగొండసర్పంచ్ రాజకుమారికి వాలంటీర్, అటుపై సర్పంచ్‌పదవి అన్నీ జైతిరాజులమ్మ చలవేనన్నారు. రాజులమ్మ చెబితేనే తాము రాజకుమారిని గెలిపించామన్నారు. అటువంటి రాజులమ్మపై రాజకుమారి విమర్శలు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. విమర్శలుచేసిన సర్పంచులంతా మరి బినామీ విషయమై ఎందుకు నోరుమెదపలేదన్నారు. సర్పంచులందరూ కలిసి బినామీ గిరిజనులకు దృవపత్రాలు ఇప్పిస్తారా?అని ప్రశ్నించారు. సర్పంచ్ రాజకుమారి ఏనాడు పార్టీకార్యక్రమాలు నిర్వహించలేదని, అన్నీ రాజులమ్మ ఆధ్వర్యంలో సాగుతున్నాయన్నారు. సర్పంచ్ రాజకుమారి కుటుంబం ప్రస్తుతం ఏ పార్టీవారితో అంటకాగుతుందో? తెలుసుకోవాలన్నారు. రాజులమ్మ ఎన్నటికీ వైసిపిని వీడేదిలేదన్నారు. రాజులమ్మ ప్రక్కపార్టీలవైపు చూసే ప్రసక్తేలేదన్నారు. మండలంలోని సర్పంచులంతా వచ్చి నల్లగొండ గ్రామస్థులమద్య గొడవలు పెట్టడంఏమిటని ప్రశ్నించారు. రాజులమ్మపై సర్పంచ్ రాజకుమారిగాని, మరెవరైనా అవాకులు,చవాకులు పేలితే ఊరుకోబోమని గ్రామస్థులు వార్డుమెంబరు కె.లక్ష్మి, జి.దేవి, సచివాలయకన్వీనర్ నాగేంద్ర, కె.అచ్యుత్, కె.చిన్నబ్బాయి, మాజీసర్పంచ్ జగదీశ్వరి, మాజీవార్డుమెంబరు సత్యవతి, చంద్రమ్మ, చింతల్లి, అచ్చియమ్మ, రాజేశ్వరి, మణి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల ప్రేమ,గౌరవం కలిగి ఉండాలి

మాకవరపాలెం అక్టోబరు 1 ప్రభాతవార్త



మనిషి జీవితంగా వృద్ధాప్యం అనేది చాలా క్లిష్టమైన జీవనవిదానమని సమాజంలో ప్రతీఒక్కరూ వారిపట్ల ప్రేమ,గౌరవం కలగి ఉండాలని తహశీల్దార్ ఎం.వి.ప్రసాద్‌రావు పిలుపు నిచ్చారు. ఈమేరకు అదివారం అక్టోబరు1 తేది ప్రపంచ వృద్దుల దినోత్సవం సందర్భంగా మండలంలో అత్యధిక వయస్కులైన ముగ్గురిని ఎంపిక చేసి వారిని ఉచిత రీతిన సత్కరించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తికి తనజీవితంగా భాల్యం యవ్వనం వృద్ధాప్యం అనే దశలు ఉంటాయన్నారు.చివరిది అఖరిదశ అయిన వృద్ధాప్యాన్ని జయించడమే మనిషికి అత్యంత క్లిష్టతరమైనదన్నారు.ప్రస్తుత జీవన విదానంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ దాదాపు కనుమరుగైయ్యిందన్నారు.దీని కారణంగా మనిషి వృద్ధాప్యంలో ఒంటరి జీవనం సాగించవలసి వస్తుందన్నారు. అస్తులు అంతస్తులు ఉన్నప్పటికి అసన్నసమయంలో అధరణ చూపే మనుషులు కరువౌతుందన్నారని తెలిపారు. కార్యక్రమంలో వృద్దుల సత్కారంలో పాల్గొన్న మండల వైసిపి అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు మాట్లాడుతూ కన్నతల్లిదండ్రులే బిడ్డలలకు భారమయ్యే పరిస్థితులు రావడం దుదృష్టకరమన్నారు. కుటుంబంలో వృద్దు నిర్లక్ష్యానికి గురౌతున్నారని చెప్పేదుకు ఇటీవల పెరుగుతున్న వృద్ధాశ్రమాలే నిదర్శనంగా నిలుస్తాయన్నారు.ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ మాట్లాడుతూ వృద్దుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్యాయత అనురాగం చూపించాలన్నారు. ఈసందర్భంగా మండలంలో ఎంపిక చేసిన 80సంవత్సరాల పైబడిన ముగ్గులు వృద్దులను శాలువతో సత్కరించారు. మండల వైసిపిసీనియర్ నాయకులు కార్యక్రమంలో పెట్ల బద్రాచలం రెవిన్యూ కార్యాలయ సిబ్బంది కృష్ణ సత్య తదితరులు పాల్గోన్నారు.

## ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ



పాయకరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

టిడిపి మాజీముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసారంటూ టిడిపి రాష్ట్రతెలుగుమహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆదేశాలమేరకు పాయకరావుపేట టిడిపి మండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ కరపత్రాల ను పంపిణీచేసారు. స్థానిక వ్యావర్సుకోలనీ 65వబూత్ కన్వీనర్ కెశ్రీను, క్లస్టర్ మలిపెద్దివెంకటరమణ, మహాలక్ష్మి, జయ, పొన్నగంటిశ్రీను, 2వసెగ్మెంట్ ఎంపిటిసి మలిపెద్ది మల్లేశ్వరి పరిధిలోగల ప్రాంతాల నివాసీయులవద్దకు వెళ్ళి చంద్రబాబును అక్రమంగా అరెస్టులు చేసారని ఈఅరెస్టు అమానుషంగా తెలియచేసారు. అలాగే బాబుతోనేను అనే కరపత్రాలను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు లెక్కలగోవిందు, జూరెడ్డిప్రసాద్, గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, రాజాన ఆది, పెదిరెడ్డిపండు, చిరుకూరిపేర్రాజు, కట్టాశ్రీను, బంగారిలక్ష్మణ్, రత్నకుమార్, కుంచెసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగసభను జయప్రదం చేయండి!!

పాయకరావుపేట, అక్టోబర్ 1 ప్రభాతవార్త



విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ అక్టోబర్ 5వతేదీన విశాఖపట్నంలో కూర్మన్నపాలెం వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం పాయకరావుపేటలో సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు ఎంఅప్పలరాజు, నాయకులు బినాగేశ్వరరావు, ఎంరాజేష్‌లు గోడపత్రికను ఆవిష్కరించారు. సిపిఎం జిల్లాకార్యదర్శివర్గసభ్యులు ఎంఅప్పలరాజు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 20వతేదీనుండి అక్టోబర్ 1వతేదీవరకూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్రా ఆరుజిల్లాల్లో ఉక్కురక్షణ బైక్‌యాత్ర సాగిందని ఈసందర్భంగా అక్టోబర్ 5వతేదీన విశాఖపట్నం కూర్మన్నపాలెంవద్ద బహిరంగసభ జరగనుందని ఈసభకు ముఖ్యఅతిధిగా సిపిఎం అఖిలభారత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ సీతారాం యేచూరిహాజరవుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు యెలిపేరాజబాబు, జీవెంకటరమణ పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శిగా జగ్గుపిల్ల

**ఆరిలోవ, అక్టోబర్ 1, ప్రభావార్త:**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు విశాఖ జిల్లా పార్టీ కమిటీని నియమించారు. విశాఖ జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జగ్గుపిల్ల అప్పలరాజును అధిష్టానం నియమించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మరింత బాధ్యతను అప్పగించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డికి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు అమర్నాధ్‌కు, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరల సీఎం కావడం కాయమని, పార్టీ బలోపేతానికి అహర్నిశలు నా శక్తి మేరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల హెరిటేజ్ క్లబ్ ప్రారంభం



**విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

విద్యార్థులలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, ప్రాచీన కట్టడాలు వాటి గొప్పతనాన్ని తెలియజేయడం కోసం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విద్యార్థులు సభ్యులుగా హెరిటేజ్ క్లబ్ ను ఆదివారం నగరంలోని ప్రాచీన కట్టడాలలో ఒకటైన హవా మహాల్ ప్రారంభించారు. ఇండియన్ నేషనల్ ట్రస్ట్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ హెరిటేజ్ (ఇంటాక్) గీతం హెరిటేజ్ క్లబ్‌ల సంయుక్త నిర్వహనలో విశాఖలోని ప్రాచీన కట్టడాలలో ఒకటైన హవామహల్‌లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి జైపూర్ వంశానికి చెందిన రాజమాత ముఖ్య అతిధిగా హాజరయ్యారు కార్యక్రమంలో పాల్గొన్న ఇంటాక్ విశాఖ సభ్యుడు విశ్వేశ్వరపు ఎడ్వర్డ్ పాల్ విశాఖపట్నం చరిత్ర అందులో హవామహల్ నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించారు ఈకార్యక్రమంలో పాల్గొన్న గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ మరియు డీన్ ప్రొఫెసర్ విభూతి సచ్చదేవ్ మాట్లాడుతూ ప్రాచీన కట్టడాలను పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ భారతీయ వారసత్వ సంపద లో ప్రాచీన కట్టడాలు కూడా ఒక అంతర్భాగమని పేర్కొన్నారు. జైపూర్‌లోని హవామాల్ పునరుద్ధరణ కార్యక్రమంలో తాను స్వయంగా పాల్గొని నిర్వమించిన అభివృద్ధి కార్యక్రమాలను దానికి లభించిన గుర్తింపును ఆమె విద్యార్థులకు వెల్లడించారు. కార్యక్రమంలో ఇంటాక విశాఖ కో కన్వీనర్ డాక్టర్ సురేంద్రకుమార్ పాల్గొని విద్యార్థులను ప్రాచీన కట్టడాలపై అధ్యయనం చేయాల్సిందిగా సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ హెరిటేజ్‌క్లబ్ సభ్యులు భవిష్యత్తులో తాము మరిన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అలాగే ప్రాచీన వారసత్వ సంపదను పరిరక్షించడానికి హెరిటేజ్ వాక్ వంటివి నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## రసజ్ఞ ప్రదర్శనలతో పలు అంశాలపై అవగాహన

### -పలు అవార్డులు సొంతం చేసుకున్న జివిఎంసి , రసజ్ఞ

**జగదాంబ, అక్టోబర్ 1, ప్రభాతవార్త**




స్వచ్ఛభారత్ కార్యాచరణలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మహా విశాఖ నగర పాలక సంస్థ ఆర్థిక సహకారంతో రసజ్ఞ సాంస్కృతిక సేవాసంస్థ ప్రదర్శిస్తున్న వీధినాటిక 'ఇకో వైజాగ్ 2023 సంవత్సరంలో 'ఇండియన్ స్వచ్ఛతా లీగ్2.0 4.9.2023లో ప్రారంభించారు. 2022లో ఇండియన్ స్వచ్ఛతా లీగ్‌లో జివిఎంసికి 'టాప్ ఇంపాక్ట్ క్రియేటర్' అవార్డును కైవసం చేసుకుని జాతీయస్థాయిలో కీర్తిని చాటిచెప్పింది. రసజ్ఞ అదే స్ఫూర్తితో 2023సంవత్సరం కూడా ఇండియన్ స్వచ్ఛతాలీగ్-2.0లో పాల్గొని సంకల్పించి నగర మేయర్ గొలగాని హరివెంక టకుమారి నాయకతవంలో స్వచ్ఛ అంబాసిడరి కరణం మల్లేశ్వరితో కలిసి విశాఖ నగరమంతా పలు కార్యక్రమాలు సెప్టెంబర్ 14 నుండి అక్టోబర్2 వరకు 'ఇకోవైజాగ్ వీధి నాటికను రసజ్ఞడైరెక్టర్ డా.వేమలి త్రినాధ్‌రావు ఆధ్వర్యంలో కదురమ్యంగా ప్రదర్శించారు.2022 సంవత్సరంలో దేశంలో 4355నగరాలు పోటీపడగా అందులో మన జివిఎంసికి 4వ స్థానం పొందడం జరిగిందని డా.వేమలి త్రినాధ్‌రావు తెలిపారు. అందులో భాగంగా భావితరాల భవిష్యత్‌తోపాటు మానవ మనుగడకు అత్యంత కీలకమైన ఐదుఅం శాలకు అధిక ప్రాధాన్యతను కల్పించడం జరిగిందన్నారు.దీనిలో 1ఇకోక్లీన్, 2 ఇకోగ్రీన్, 3 ఇకోబ్లూ,4 ఇకో జీరో ప్లాస్టిక్, 5.ఇకో జీరోపొల్యూషన్ వంటి వీధినాటికలను ప్రదర్శిస్తున్నామని రసజ్ఞ సంస్థ డైరెక్టర్ త్రినాధ్ తెలిపారు. దీనిలో భాగంగాఈ ప్రదర్శనల్లో దప్పురమణ సందర్భోచితంగా ఆలపించిన జానపద గీఆలు అందరి మన్ననలు అందుకున్నాయి.ప్రపంచాన్ని వేధిస్తున్న అతిపెద్ద సమస్యల ప్లాస్టిక్‌ను విశాఖలో పూర్తిగా నిషేధించే విధంగా నాటికలు రూపొం దించారు.బీచ్ సుందరీకరణ, తదితర అంశాలను, నీటి సంరక్షణలో భాగంగా ఇంకుడు గుంతలు ద్వారా నీటిపొదుపు తదితర వీధి నాటికలను అద్భుతంగాప్రదర్శించి అందరి మన్ననలు పొందారు. ఈ వీధినాటికల్లో డా.వేమలి త్రినాధరావు, దప్పురమణ హేమ, మహేంద్ర, మోహిద్దీన్, జయలక్ష్మి, పోలిరెడ్డి తదితర నటీనటులుపాల్గొన్న ఈ నాటికను దండునాగేశ్వరరావు నాటకీకరించగా డా.వేమలి త్రినాధరావు దర్శకత్వం వహించారు.




## తెలుగు అనువాద సిరీస్‌ల ప్రకటన

**ఆరిలోవ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

యానిమే డెస్టినేషన్ అయిన కంచైరోల్, భారతదేశంలోని అభిమానుల కోసం మూడు కొత్త తెలుగు డబ్బింగ్ సిరీస్ల ప్రీమియర్ తేదీలను ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. జూలై తెలుగు డబ్ల స్ట్రీమింగ్ ప్లాట్ఫామ్ రానున్నాయని కంచైరోల్ గతంలో ప్రకటించిందని అభిమనులు యమేతో నిమగ్నమైనప్పుడు స్థానికీ కరణ డబ్బింగ్ అనే రెండు భిన్నమైన అంశాలు ఎంతో ఆదరిస్తారని మాకు తెలుసు అని కంచైరోల్ ప్రెసిడెంట్ రాహుల్ పురిని అన్నారు. తాము భారత దేశంలో విస్తరించి, ఎదుగుతున్న ఈ దశలో ఎక్కువ మంది అభిమానులను యానిమే పర్యావరణ వ్యవస్థలోకి తీసుకు రావడానికి తెలుగులాంటి అనేక ప్రాంతీయ భాషల్లో మాండలికాల్లో అందించడం కూడా ముఖ్యమని డెమోన్ స్లేయర్ , విన్ ల్యాండ్ సాగా సీజన్ 2, జుజుట్సు కైసెన్ అనే మూడు హిట్ సిరీస్ లు తెలుగులో ప్రారంభించేందుకు మంచి మార్గం అన్నారు.

## క్రిస్పీ డేస్ ఆఫర్‌ను ప్రకటించిన కేఎఫ్‌సి

**విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

కెఎఫ్‌సి ఇండియా క్రిస్పీ డేస్‌ని సమర్పిస్తోంది మీ చికెన్ కోర్కెను తీర్చేందుకు రుచికరమైన ఇది పరిమిత కాల ఆఫర్‌గా అందుబాటులోకి తీసుకువచ్చింది. చికెన్ ప్రియులు 29 సెప్టెంబర్, 7 అక్టోబర్ మధ్య గరిష్టంగా 54 శాతం పొదుపును అందుకుంటారు. 9రోజులు 9పెరిపెరి స్ట్రిప్స్ రూ. 199మాత్రమే ఈ ఆఫర్ అన్ని కెఎఫ్‌సి లాగానే కెఎఫ్‌సి 5ఇంటు సేఫ్టీ ప్రామిస్ ఆప్ శానిటైజేషన్ స్క్రీనింగ్ సోషల్ డిస్టెన్సింగ్ టాకా టీమ్‌లతో కాంటాక్ట్‌లెస్ సర్వీస్ అదనపు హామీతో వస్తుంది.ఈ పరిమితి వ్యవధి ఆఫర్ ముగిసేలోపు మీ ఆకాంక్షను నెరవేర్చుకోండి మీకు సమీపంలోని కెఎఫ్‌సిరెస్టారెంట్‌కి వెళ్లండి లేదా సరి కొత్త యాప్ లేదా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఆన్‌లైన్.కెఎఫ్‌సి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేయండి.

## యువరాజ్‌తో గీతం విక్స్ ఖోల్ ఇండియా బోల్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

భారతదేశానికి ఖిచ్ ఖిచ్ రహిత స్వర్వాన్ని అందించాలన్న తన నిబద్ధతతో గుర్తింపు దక్కించుకున్న విశ్వసనీయ బ్రాండ్ విక్స్ కాఫ్ డ్రాప్స్ ఇప్పుడు క్రికెట్ ఐకాన్ యువరాజ్ సింగ్‌తో చేతులు కలిపి తన కొత్త విక్స్ ఖోల్ ఇండియా బోల్ ఛీర్ గీతాన్ని ఆవిష్కరించింది క్రికెట్ పట్ల మన దేశం చూపించే అపరిమితమైన ఉత్సహాన్ని ఈ విక్స్ ఖోల్ ఇండియా బోల్ గీతం కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. ఈ క్రికెట్ సీజన్‌లో 142కోట్ల మంది వాయిస్ ఛాంపియన్‌లు తమ జట్టును ఉత్సాహపరిచేలా చేయడాన్ని ఈ గీతం లక్ష్యంగా పెట్టుకుంది.అలోక్ కేజీవాల్ వ్యవస్థాపకుడు సీఈఓ ఇండియా సైనింగ్ హ్యాండ్స్ మాట్లాడుతూ వినికిడి లోపం ఉన్న ఒక వ్యక్తిగా నేను వ్యాఖ్యాతలు ఉపశీర్షికలు యాకెసిబిలిటీ సాధనాల కొరత బధిరులు ఎదుర్కొంటున్న యాక్సెసిబిలిటీ సమస్యలకు పరిష్కారాలను అందించే లక్ష్యంతో మా బృందం కలిసి ఇండియా సైన్నింగ్ హ్యాండ్స్ ప్రారంభించాము. విక్స్ టీమ్‌తో భాగస్వామ్యమైంది వారు మా కోసం అన్ని విధాల సహకారాన్ని అందించి మద్దతు ఇచ్చారు. అని ఎల్ కె సాచి సాచి జాయింట్ నేషనల్ క్రియేటివ్ డైరెక్టర్ రోహిత్ మల్కాని వివరించారు.

## గాంధీ జయంతి రోజున ఉచిత వైద్యశిబిరం

**విశాఖపట్నం అక్టోబర్ 1, ప్రభాతవార్త**

గాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ హర్షవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 2న అక్కయ్యపాలెం సమీప రామచంద్రానగర్ ఫోర్‌లైన్‌లో నిర్వహించనున్న ఉచిత వైద్యశిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఎంపీ బోయిన శ్రీనివాసరావు కోరారు. ఈ శిబిరానికి వైద్యులు డాక్టర్ వి.మన్మధరావు, డాక్టర్ ఆనందకుమారి, దొండపర్తికి చెందిన శ్రీనివాస్ ల్యాబ్ ప్రతినిధులూ హాజరవుతారన్నారు. శిబిరంలో ఉచిత వైద్యపరీక్షలతో పాటు అవసరమైన వారికి మందులూ ఉచితంగానే అందజేస్తామని శ్రీనివాస్‌రావు స్పష్టం చేశారు.

## ఉద్యోగ అవకాశాలు కల్పిస్తేనే ప్రాంతాలభివృద్ధి

### -పల్సస్ సిఇఒ డాక్టర్ గేదెల శ్రీనుబాబు

**జగదాంబ, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



విశాఖపట్నంలో మానవ వనరుల లభ్యత గురించి విశ్వవ్యాప్తంగా ప్రచారం చేస్తేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పల్సస్ సంస్థ సిఇఒ గేదెల శ్రీనుబాబు అన్నారు. ఉద్యోగ అవకాశా లతోనే ఆ ప్రాంత అభివృద్ధి సాధ్యపడు తుందన్నారు. సత్యం జంక్షన్లోని పల్సస్ సంస్థలో తనను కలిసిన మీడియా ప్రతినిధులతో డాక్టర్ శ్రీనుబాబు మాట్లా డారు. వృత్తి నిపుణుల లభ్యత ఈ ప్రాంతంలో తో ఉందని, జి 20 సదస్సులోను, గ్లోబల్ టెక్ సమ్మిట్‌లో ఈ విషయాన్ని అందరికి తెలిసే విధంగా ప్రచారం చేశామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఐదు లక్షల మంది విద్యార్థులు డిగ్రీ కోర్సులు పూర్తిచేసుకుని బయటికి వస్తారని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పల్సస్ సంస్థ ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. కొత్తగా కంపెనీలు ఏర్పాటు చేసే వారికి నైపుణ్యమైన అభ్యర్థులను అందచేసేందుకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. దీనికి ప్రభుత్వ సహకారం కూడా ఉండాలన్నారు. ఆరిటఫిషియల్ ఇంటిలెజెన్స్ డిజిటల్ మార్కెటింగ్ హెల్త్, ఫార్మా,ఐటి,ఐటీ ఆధారిత రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. విశాఖలో ఉన్న అవకాశాలను బయట ప్రపంచానికి చాటిచెప్పడం ద్వారా తగిన ఉపాధి అవకాశాలు పొందేవిధంగా తాము ప్రయత్నిస్తున్న దీని నిమిత్తం 2024 జనవరి,ఫిబ్రవరి నెలల్లో సమ్మిట్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమలను ఆకర్షించి ఆయా సంస్థల ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు పెంచవచ్చన్నారు. మానవ వనరులు అపారంగా ఇక్కడ ఉన్నాయనే విషయాన్ని చాటిచెప్పడమే పల్సస్ సంస్థ ఉద్దేశం అన్నారు. వైజాగ్‌లో వచ్చే ఐదేళ్ళలో 5 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో తాము పని చేస్తున్నామన్నారు. కొత్తగా కెరీర్‌ను ప్రారంభించే వారికి వైజాగ్‌ను స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ1), దాని సంబంధిత రంగాలలో తమకెరీర్ జర్నీని ప్రారంభించే నిపుణుల కోసం విశాఖపట్నం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోం దన్నారు. ఫార్మాస్యూటికల్,హెల్త్‌కేర్, ఐటి, ఐటి ప్రారంభించబడిన సేవల రంగాలకు వైజాగ్‌ను విస్తరిస్తామన్నారు. కృత్రిమ మేధస్సులో ఉన్న ప్రతిభకు, వ్యాపారాలకు ఎదురులేని గమ్యస్థానంగా శాఖ మారు తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న రంగం రాబయే ఐదేళ్ళలో 50,000 ఉద్యోగాలకు వైజాగ్ వేదిక కానుంది. వైజాగ్ ప్రపంచ వేదికపైకి ముందుండి నడిపించి అంతరాజతీయ ప్రశంసలు పొందామన్నారు. జి20 సమ్మిట్, గ్లోబల్‌టెక్ సమ్మిట్‌వంటి ప్రతిష్టాత్మక ఈవెంట్‌లలో వైజాగ్ అవకాశాలను చర్చించి 5 లక్షల ఉద్యోగాల వచ్చే ఐదేళ్ళలో కల్పనకు పునాది వేశామన్నారు. గ్లోబల్ సమ్మిట్‌ల ద్వారావైజాగ్ ఆవశ్యకతను ప్రపంచానికి చెప్పడం తమ ఉద్దేశ్యం అన్నారు. వైవిధ్యమైన కెరీర్ ద్వారా ఎకోసిస్టమ్ ఐటికి మించి, హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్స్,మైరైన్ ఇండస్ట్రీస్, టూరిజం, ఎడ్యుకేషన్, డిఫెన్స వంటి రంగాలు కలిసి వైజాగ్‌లో సుమారు లక్షమంది వ్యక్తులకు ఉపాధి కల్పిస్తు న్నాయి. ఈ సంఖ్య వచ్చే ఐదేళ్ళలో 5 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వస్తున్నారు. పల్సస్ గత ఐదేళ్ళలో ఐదు వేలు ఉద్యోగాలను విజయవంతంగా సృష్టించింది. 4 వేల మంది మహి ళలకు లబ్ది చేకూర్చింది. ఇండియి బిజినెస్ ప్రమోషన్ స్కీమ్ కింద అదనంగా ఐదువేలు ఉద్యోగా లను సృష్టించేందుకు సంస్థ సిద్ధంగా ఉందన్నారు. మన సంస్కృతి, శ్రేయస్సును కాపాడుకోవడం, మెట్రోపాలిటన్ నగరాలకు వలస వెళ్ళడం కంటే ఉన్న ఊరులో ఉపాధి ఉంటుందని శ్రీనుబాబు తెలిపారు.

## ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన చొక్కాకుల అప్పారావు



**జగదాంబ,అక్టోబర్ 1,ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు స్వచ్ఛహే భారత్ సేవా కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గం, కొత్తవలస మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు చొక్కాకుల అప్పారావు ఆధ్వర్యంలో ఆదివారం కాటకపల్లిగ్రామంలో శ్రీబంగారమ్మ తల్లి గుడివద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కంటకాపల్లి గ్రామంలో స్వర్గీయ సేనాపతి గణేష్ జ్ఞాపకార్థం సేనాపతి సునీత్‌కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించి రోగులకు ఉచిత మందులు పంపిణీ చేసారు. సుమారుగా వంద మంది రోగులు ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు చొక్కాకుల జగదీశ్వరీ, కొత్తవలస మండలబిజెపి పార్టీ ఉపాధ్యాక్షుడు తమటపురాము,యువమోర్చ అధ్యక్షుడు శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిలోకి బిజెపి నేత డాక్టర్ మంచా నాగమల్లేశ్వరి

**జగదాంబ, అక్టోబర్ 1,ప్రభాతవార్త:**



బిజెపి నాయకురాలు, న్యూహోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మంచా నాగేమల్లేశ్వరి ఆదివారం వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ డా.వైవి.సుబ్బారెడ్డి నివాసంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి డాక్టర్ మల్లేశ్వరికి పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందరభంగా డా.మల్లేశ్వరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షే పథకాలతో పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో మహిళ లకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, ఈ ప్రభుత్వంలో సామాజిక వర్గాలకు అన్యాయం జరుగు తుందన్నారు. రాబోయే 2024 ఎన్నికలలో పార్టీ గెలుపునకు కృషిచేస్తానని,తప్పకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.

## కడుపుబ్బ నవ్వించిన వినోదాల విందు కామెడీ షో



**జగదాంబ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

ఫ్రెండ్స్ కామెడీక్లబ్ ప్రతినెలా మొదటి ఆదవారం 'వినోదాల విందు కామెడీ షో'లో భాగంగా ఆదివారం ద్వారకానగర్ పౌర గ్రంధాలయంలో ముందుగాఫ్రెండ్స్ కామెడీక్లబ్ సభ్యులు, విశాఖ హ్యూమర్‌క్లబ్, క్రియేటివ్ కామెడీక్లబ్,విశాఖరత్న కామెడీక్లబ్, హాస్య ప్రియా, హాస్యదర్బార్ క్లబ్‌సభ్యులు లఘు నాటికలు ప్రద ర్శించారు. అందులో 'లాయర్ పరాంకుశం' 'బట్టలషాపు', పేకాటరాదన్నావు, కవితలు ఆవిష్కరణ, మూడు మాత్రలు, సిల్క్ ప్రేక్షకులను నవ్వులు పూయించాయి. ఈ కామెడీ స్కిట్‌స జబర్దస్త్ ప్రకాష్, యం.వి.సుబ్రహ్మణ్యం,డేవిడ్‌రాజు, శజవజ్యోతి,నాయుడు,పుష్యమి, అనూరాధ,కుమారి, పోర్టు శేషు,రావిగోపీకృష్ణ, శ్రీధర్ నటించారు.ఈకార్యక్రమానికి విశిష్ట అతిధులుగా డా.నందూరిరామకృష్ణ,తిలక్ పట్నాయక్,జి.వి.శివప్రసాద్, బి.మాట్యాద్రి, నటులను అభినందించి జ్ఞాపికలు అందచేసారు. అనంతరం ఇటీవల విజయవాడలో 30 సంవతరాలలోపు యువ నాటకోత్సవాల్లో 2వ ప్రదర్శనగా వచ్చిన' ముళ్ళతీగలు' బృందం,రంగస్థల విభాగం విద్యార్థులు నటించి'ఇంతింతై' నటులను అభినందిస్తూ రచయిత, దర శకులకు దండునాగేశ్వరరావు,నవరసమూర్తి, మీగడ శశిభూషణ్ స్వామి)లను శాలువలతో నటులను అతిధులు సత్కరించారు.

## సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయవచ్చు

### -సీనియర్ అంకాలజిస్టు డా.రవిశంకర్




**జగదాంబ, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

తొలిదశలోనే క్యానసర్‌ను గుర్తించడం ద్వారా సకాలంలో వ్యాధి తీవ్రతను తగ్గించి త్వరగా నయం చేయవచ్చునని 'ఓమేగా' ఆసుపత్రి సీనియర్ అంకాలజిస్ట్ డాక్టర్ రవిశంకర్ అన్నారు.హెల్త్‌సిటీలోని ఓమేగా ఆసుపత్రిలో క్యాన్సర్ వ్యాధిపై తీసుకోవాల్సిన జాగ్రత్లపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధిపట్లప్రజల్లో అవగాహన లేకపోవడమే ప్రధాన కారణంగా చెప్పవచ్చునని, గ్రామస్థాయినుంచి విస్త్రత అవగాహన ఉంటే వ్యాధిని తగ్గించగలమన్నారు. ఉత్తరాంధ్ర, ఒడిశా, చత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో రోగులు క్యాన్సర్ మూడో దశ తర్వాత వైద్యసేవల నిమిత్తం ఆసుపత్రికి వస్తున్నారని, అలా కాకుండా వారు తొలిదశలోనే వైద్యసేవలు తీసుకుంటే త్వరగా క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ హెల్త్ సిటీలోని క్యాన్సర్‌వ్యాధికి అందుతున్న వైద్యసేవలపై విస్త్రత ప్రచారం కల్పించాలన్నారు. అత్యాధునిక వైద్యపదుపాయాలతో ఓమేగా ఆసుపత్రిలోకిమోథెరపి ఇతర వ్యైసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. అన్నిరకాల వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని, 45 ఏళ్ళు దాటిన ప్రతి మహిళా విధిగా ఏడాది ఒక్కసారి అన్నిరకాల వైద్యపరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఆసుపత్రి వైద్యుడు రవిశంకర్‌ను ఘనంగా సత్కరించారు.

## అగనంపూడికి రైతుబజార్ తెచ్చేందుకు కృషి

### -ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి పౌర సన్మానం

**అగనంపూడి, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి పూర్ణానంద శర్మ ఆధ్వర్యంలో అగనంపూడి ప్రాంతానికి చిరకాల కోరిక రైతు బజార్‌కు సర్వేనెంబర్ 56 లో 60సెంట్లు స్థలము రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తూ జీవో నెంబర్ 571విడుదల చేయడం పట్ల ఇంతటి బహుత కార్యక్రమాన్ని విజయానికి కృషి చేసిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి జీవీఎంసీ 79వ వార్డు అగనంపూడి వేపచెట్టు దగ్గర పౌర సన్మానం ఏర్పాటు చేయడం జరిగింది. తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ అగనంపూడి అగ్రగమ్యముగా ఉందని పూర్వం నుంచి అగనంపూడి బుధవారసంత ఉండేదని 1989లో ఉక్కు నిర్వాసిత కాలనీకి సుమారు 16 గ్రామాలతో పాతికవేల మంది తరలి వచ్చారని అదేవిధంగా ఫార్మాసిటీ కాలనీ ఐదు గ్రామలు నిర్వాసితులు ఉన్నారని అంతేకాకుండా 79వ వార్డు అగనంపూడి ప్రాంతంలో చాలామంది వ్యాపారస్తులు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఫార్మసిటీ కార్మికులు స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని మూడు దశాబ్దాల నుంచి సరైన బజారు లేక ఉక్కునగరం గాజువాక వెళ్తు చాలా ఇబ్బందికి గురవుతున్నారని జి పూర్ణానంద శర్మ అగనంపూడి తప్పనిసరిగా రైతు బజారు ఏర్పాటు చేయాలని రెండు సంవత్సరాలు నుంచి తిరుగుతున్న నేపథ్యంలో నేను కలెక్టర్‌కి మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి రైతు బజారు ఏర్పాటుకు కృషి చేయడంతో ఇప్పటికీ ప్రభుత్వం అధికారికంగా జీవో ఇవ్వడం జరిగిందని అన్నారు. రాజకీయాలకు కచ్చితంగా స్మశానాలు రోడ్లు డ్రైనేజీస్ నిర్మాణానికి కోట్లాది రూపాయలు ఈ ప్రాంతానికి వెచ్చించడం జరిగిందని అన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి పేదవారికి విద్య వైద్యం సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఆరు నెలల్లో అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడా లోటు లేకుండా చురుగ్గా జరుగుతాయన్నారు. గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్చార్జి తిప్పల దేవన్‌రెడ్డి మాట్లాడుతూ 2019లో జరిగిన ఎన్నికలలో గాజువాక నియోజకవర్గం ఒక చరిత్రతమైన పోటీలో నాగిరెడ్డి గాజువాక నియోజకవర్గం పురప్రజలు ఆశీస్సులతో నాగిరెడ్డి గెలవడం జరిగిందని ఇంత ఆదరించి నన్ను గెలిపిం చిన ప్రనజలు రుణము తప్పకుండా తీర్చుకోవాలని 73సంవత్సరాలు వయసులో నాగిరెడ్డి నిరంతరం అభివృద్ధి ప్రజా సంక్షేమం గురించి పాటుపడుతున్నారు. ఇదేస్ఫూర్తితో ప్రజలు మద్దతు ఇవ్వాలని అన్నారు పారదర్శక పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దగ్గర నాగిరెడ్డికి మంచి పేరు ఉందన్నారు. 79,85 వార్డుల ఇన్‌చార్జిలు అర్సికొండ మహాలక్ష్మీనాయుడు, ఇల్లపు ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మంచినీరు, విద్యుత్ రోడ్‌లో డ్రైనేజ్‌స ప్రజలకు ఇబ్బంది లేకుండా నెరవేర్చటములో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి. పూర్ణ సభ అధ్యక్షతన జరిగినపౌర సన్మానంలో జగన్నాధస్వామి ఆలయ కమిటీ చైర్మన్ జెర్రిపోతుల సోమినాయుడు ఏడిసి చైర్మన్ బలరెడ్డి సత్యనారాయణ, అగనంపూడి ఏరియా ఆసుపత్రి కమిటీ సభ్యులు దానబాల చిన్నప్పల నాయుడు నక్క రమణబాబు సీనియర్ నాయకులు గుర్రం శ్రీను, మామిడి రాము, ఎలమంచిలి చినప్పారావు, సాలాపు అచ్చిబాబు తమ్మిన హర్షచైతన్య, అప్పారావు, పోల్‌రెడ్డి, రవిచంద్రరెడ్డి అగనంపూడి రెసిడెన్‌స వెల్ఫేర్ అసోసియేషన్ లైన్స్ క్లబ్ స్టీల్ ప్లాంట్ రిటైర్మెంట్ ఎంప్లాయిస్ మహిళా సంఘాలురైతు బజారు ఏర్పాటుకు కృషి చేసిన తిప్పల దేవన్‌రెడ్డికి జి పూర్ణానందశర్మకి కూడా సన్మానం చేశారు.

## నేడు కూడా అక్రిడేటెడ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు



**జగదాంబ, అక్టోబర్ 1, ప్రభాతవార్త:**

విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్‌సొసైటీ సభ్యత్వనమోదు ప్రక్రియ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం మరింత జోరుగా సాగింది. ప్రభుత్వ పెద్దలు సూచించిన సమయం కన్నా ఇప్పటికే ఆలస్యం అయ్యింది. అక్రిడేషన్ 2006 నుంచి 2023 లోపల ఉన్నవారు సోమవారం ఉదయం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటలవరకు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని నమోదుచేసుకోవాలని అధ్యక్షుడు రవికాంత్, మనభూమి సత్యనారాయణ,శివప్రసాద్ తెలిపారు. మరోసారి గడువు పొడిగించే అవకాశం వీలు లేదని తెలిపారు. జర్నలిస్టులు ఈ సదవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

## వినూత్నంగా నిరసన

**అగనంపూడి , అక్టోబర్ 1, ప్రభాతవార్త**



విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 85వ వార్డు దిబ్బపాలెం ఆర్‌ఎచ్ కాలనీలో 85వ వారుడ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి దశేంద్ర ఆధ్వర్యంలో నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మోకాళ్లపై నించోని వినూత్నంగా నిరసన తెలపడం జరిగింది ఈసందర్భంగా దశేంద్ర మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నిత్యం ప్రజల కోసమే పని చేసిన నాయకుడని ప్రపంచంలోనే ఆయనకు ఒక ఉన్నత స్థానము ఉన్నదని అటువంటి నాయుడిని అక్రమంగా జైల్లో పెట్టించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివారం మోకాళ్లపై నిరసన తెలపడం జరుగుతుందని అన్నారు. ఇన్చార్జ్ గంతుకోరు అప్పారావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం చేతకాక ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలను అణిచివేయాలని చూస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరణం సత్యారావు వార్డు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, పార్లమెంటు టీఎన్టీయూసీ కార్యదర్శి శీరంశెట్టి బాబ్జీ, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, బంధం ధనాబాబు, తలారి వెంకటరమణ, ముచ్చురాజు, ఇల్లపు ఈశ్వరరావు, దానబాల అర్జున్, గొల్లవిల్లి నూకరాజు చందురమేష్, యలమంచిలి రమణ, గజ్జల నూకరాజు, శీరంశెట్టి జగదీష్, చట్టి నాగరాజు యలమంచిలి శ్రీను రమణ తదితరులు పాల్గొన్నారు.

## పంది కిడ్నీ మనిషికి మార్పిడితో సత్ఫలితం



**విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**

న్యూయార్క్‌లోని లాంగోన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఇన్‌స్టిట్యూట్ కు చెందిన డాక్టర్ విశిష్ట తాతపూడి ఆదివారం రాడిసన్ బ్లూ హోటల్‌లో జరిగిన ఏపీ సొసైటీ ఫర్ నెఫ్రాలజీ రెండో రోజు రాష్ట్ర సదస్సులో కీ నోట్ అడ్రస్ ఇచ్చారు. పిగ్ టు హ్యూమన్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌పై ఆయన అమెరికా నుంచి వర్చుయల్‌గా మాట్లాడుతు కిడ్నీ మార్పిడి ఇటీవల వారి సంస్థలో జరిగింది. జన్యుపరంగా మార్పు చెందిన పంది కిడ్నీ బాగా పనిచేసింది ఇది మామూలుగా అందుబాటులోకి రాకముందే ఇలాంటి మరికొన్ని మార్పిడి చేయాల్సి మరికొన్ని మార్పిడి చేయాల్సి ఉందని వివరించారు. మార్పిడి కోసం ప్రస్తుతం ఉన్న అవయవాల కొరత భవిష్యత్తులో రావచ్చన్నారు. ఈసదస్సులో డా.శ్యామ్ బన్సల్ , డా.వివేక్ కుటే కిడ్నీ మ్యాచింగ్ టెక్నిక్‌లు జత చేసిన అవయవ మార్పిడి పద్ధతులపై మాట్లాడారు ఏపీ నలుమూలల నుంచి 150మంది ప్రతినిధులు హాజరయ్యారు. డా. నికేష్‌కామత్ గోపికా మీనన్ , ఆశిష్, పెద్దులకు ఉత్తమ సైంటిఫిక్ పేపర్ అవార్డులు లభించాయి. ఈసదస్సులో ఏపీ అసోసియేషన్ ఆఫ్ నెఫ్రాలజీ అధ్యక్షులు డా. టి రవిరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. జి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో స్వచ్ఛభారత్ మిషన్, ఏక్ తారీక్ ఏక్ గంట

### -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు

**విశాఖపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త**



గాంధీ మహాత్ముని స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన స్వచ్ఛ భారత్ మిషన్ అక్టోబర్ 2 2023న 9 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకోనున్న సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ అర్బన్ అఫైర్ వారి మార్గదర్శకత్వాల మేరకు ఆదివారం ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమధాన్ కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గం 14వ వార్డు సీతమ్మధార హిల్ వ్యూ పార్కు వద్ద బహిరంగ ప్రదేశాలు పబ్లిక్ ప్లేసులు సచివాలయం పరిధిలో 14వ వార్డు కార్పొరేటర్ కె అనిల్‌కుమార్‌రాజు ఆధ్వర్యంఓ శ్రమదానం చేపట్టారు. కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని శ్రమధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆదరణతోపాటు అమూల్య సహాయ సహకారాలతో జాతీయ స్థాయిలో స్వచ్ఛనగరంగా ముందుకు సాగుతూ పరిశుభ్ర నగరంగా 4వ స్థానంతో పాటు టాప్ ఇంపాక్ట్ క్రియేటర్‌గా సిటీగా మన విశాఖ నగరం నిలిచిందన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, కిరణ్‌రాజు, ఆళ్ల శివగణేష్, యం. సునీల్, గాలి ప్రసాద్, చిన్న, పారిశుధ్య కార్మికులు సచివాలయం సిబ్బంది వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే మా లక్ష్యం : కారం సీతారామన్న దొర

రంపచోడవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త



స్వచ్ఛ భారత్ నిర్మించాలనే బాపు కలను నెరవేర్చాలని దేశ ప్రజానీకానికి ప్రధాని మోదీ పిలుపు మేరకు అల్లూరి సీతారామ రాజు జిల్లా, రంపచోడవరం గ్రామం, శివాలయం వీధిలో స్వచ్ఛ తా హి సేవా కార్యక్రమం. ఆదివాసి సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్న దొర ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, చెత్త ను తొలగించారు. స్వచ్ఛతా హీ సేవ..కార్యక్రమం పరిస రాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి గ్రామం, వీధి, పట్టణం.. అంతటా స్వచ్ఛతను పాటించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కారం సీతారామన్నదొర తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరం ఆదిలక్ష్మి, కొండేపూడి సుబ్బలక్ష్మి, జిఎస్ఎస్ నాయకులు అరేం ప్రశాంత్, కాక శివశంకర్ దొర, ముల్ల సాయి పాల్గొన్నారు.

## గాయపడిన భవన నిర్మాణ కార్మికులకు ఆర్థిక సహాయం



అడ్డతీగల, అక్టోబరు1, ప్రభాతవార్త

స్థానిక అడ్డతీగల మండల కేంద్రంలో గల శ్రీ వినాయక తాపీ పనివార్ల సంక్షేమ సంఘం సమావేశం అధ్యక్షులు నక్కా పెంటా రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఇటీవల కాలంలో పని చేస్తూ ప్రమాదవశాస్తు కాలుజారి పడిన బెల్లం సూరిబాబు కాలు విరిగిందని, మరో కార్మికుడు బట్ట శ్రీను పనికి వెళ్లి తిరిగి వస్తుండగా యాక్సిడెంట్ అయ్యిందని తెలియ డంతో ఆ ఇద్దరు కార్మికులకు యూనియన్ ద్వారా ఆర్థిక సహా యం అందించాలని తీర్మానం చేసి అధ్యక్షులు నక్కా పెంటారావు, వైస్ ప్రెసిడెంట్ చాగంటి ఆదినారా యణ, కార్యదర్శి జి.సురేష్ బాబు ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్లి సూరిబాబుకు రెండు వేల రూపా యలు, బట్టా శ్రీనుకు వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. యూనియన్‌లో ఉన్నటువంటి సభ్యులందరికీ ఏ కష్టం వచ్చినా యూనియన్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగం పెద్ద కాపు, వీరబాబు, రాజు, తలారి శ్రీను, ఉప్పులూరి సురేష్ మొదలగు కార్మికులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైన అడ్డతీగల యుటిఎఫ్ నాయకులు

అడ్డతీగల,అక్టోబరు1, ప్రభాతవార్త



విజయవాడలో జరుగుతున్న యుటిఎఫ్ 50 సం.ల స్వర్ణోత్సవ వేడుకలకు అడ్డతీగల మండల కేంద్రంలో నుండి యుటిఎఫ్ అధ్యక్షుడు బి.దొర బాబు ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు పాల్గొ న్నారని తెలిపారు. సీనియర్ నాయకులైన అడపా రామారావు, అబ్బులు, నాగప్రసాద్, తేజ, మంగ రాజు, రాఘవులు, సడేల మూర్తి, ఎన్.ఈశ్వరరావు, కుంజం శ్రీను, రవణమ్మ, గంగాభవాని, వెంకట ప్రభ, సత్యవతి, లావణ్య, చంటమ్మ, మొదలగు నాయకులు పాల్గొన్నారని తెలిపారు.

## నేడు అడ్డతీగలలో జాతీయ అల్లూరి యువజన సంఘం మహాసభ

అడ్డతీగల, అక్టోబరు 1, ప్రభాతవార్త

జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నిక, ప్రమాణస్వీకారోత్సవం అడ్డతీగల మండల కేంద్రంలో గల శ్రీ సూర్య పాఠశాల ఆవరణలో జరుగుతుందని సంఘం కార్యదర్శి రామన శ్రీనివాసరావు తెలియజేశారు. ఉదయం 9గం.కు అల్లూరి దాడి చేసిన అడ్డతీగల వాస్తవ పోలీస్ స్టేషన్ వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పిస్తారని అనంతరం అడ్డతీగల పోలీస్ స్టేషన్ పై దాడికి వ్యూహ రచనలు చేసిన మల్లవరం మామిళ్ళు గ్రామ సమీపంలో ఉన్న తెల్ల మద్ది చెట్టు ప్రాంతాన్ని సందర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, ఎమ్మెల్యే నాగులా పల్లి ధనలక్ష్మి, విశ్రాంత ఏపీ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొంటారని తెలి పారు. ఈ కార్యక్రమంలో అల్లూరి అభిమానులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని జయ ప్రదం చేయాలని రామన శ్రీనివాసరావు కోరారు.

## అన్నసమారాధన కార్యక్రమం

గొలుగొండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త



ఎర్రవరం అడవి రాజుబాబు గుడి వద్ద ఆదివారం ఏఎల్ పురం మత్యకారుల సంఘం ప్రత్యేక పూజలు సభ్యులకు అన్నసమారాధన కార్యక్రమమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, సంఘం అధ్యక్షుడు కొండబాబు, కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## చదవడం మాకిష్టం కార్యక్రమం

గొలుగొండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

చదవడం మాకిష్టం కార్యక్రమం సందర్భంగా గొలుగొండ శాఖ గ్రంథాలయంలో బుక్ రీడింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో గొలుగొండ బాలుర హాస్టల్ నుండి 17 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి రాజబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడినది.

## వారాంతపు సంత ప్రాంతంలో జనసైనికుల శ్రమదానం

వి.ఆర్.పురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త



మండల కేంద్రం వి.ఆర్.పురంలోని వారాంతపు సంత ప్రాంతంలో ఆదివారం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రమదానం చేశారు. అక్టోబర్ 1 స్వచ్ఛ భారత్‌ను పురస్కరించుకొని, జనసైనికులు సంత ప్రాం తంలో పేరుకుపోయిన వ్యర్థాలను ఊడ్చి, పోగుచేసి, తగలబెట్టారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు మలకాల సాయికృష్ణ మాట్లాడారు. అధికారులు, పంచాయతీ సిబ్బంది సంబంధిత ప్రదేశంలోని కాల్చిన వ్యర్థాలను తక్షణమే దూరంగా తరలించాలని సూచించారు. గ్రామాల్లో విచ్చల విడిగా పేరుకోని పోతున్న ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, గ్లాసుల లాంటి వ్యర్థాలతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అన్ని గ్రామాల్లో పంచాయతీ పాలకులు, అధికారులు, సిబ్బంది చొరవ తీసు కొని యుద్ధప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపించి, బ్లీచింగ్ పౌడర్ చల్లించి, దోమల నివారణకు పొగ పదాలని కోరారు. జనసేన ఆధ్వర్యంలో ఇక నుండి ప్రజాశ్రేయస్సు కోసం నిరంతర కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. జనసేన సీనియర్ నాయకులు జీడిగుప్ప పంచాయతీ సర్పంచ్ అబ్బిరెడ్డి కొట్ల రామ్మోహన్ రెడ్డి, మండల నాయకులు బాగుల అంజనరావు, గుటాల సోమేష్, ముంజువ్వ శ్రీరామ్, కాపారపు పవన్, కొట్ల సాయిబాబు, గొర్లొంద సంతోష్, వినోద్, కార్తిక్ పాల్గొన్నారు.

## హుకుంపేటలో స్వచ్ఛభారత్ కార్యక్రమం




హుకుంపేట, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఈనెల 2న జరగనున్న మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మేకిన్ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి ఇచ్చిన పిలుపుమేరకు మండల కేంద్రంలో ఎంపీడీవో వెంకట్రావు, స్థానిక సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండల కేంద్రంలోపాటు, గ్రామాల్లో పేరుకు పోయిన పారిశుధ్యాన్ని తొలగించి గ్రామం మట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు నినాదాలతో ఎంపీ డీవో కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా ప్రధాన కూడలి వరకు ర్యాలీతో వెళ్లి మానవ హారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈవోపీ ఆర్డీ అశోక్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సాగర్, వైస్ సర్పంచ్ గోవింద్, కన్వీనర్ అనిల్, సూరిబాబు వార్డ్ మెంబర్స్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్రమంత్రికి వినతి

గాజువాక,అక్టోబర్ 1, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లాలో పర్యటించిన కేంద్ర జౌళి శాఖ, రైల్వే శాఖ సహాయ మంత్రి వర్యులు దర్శన జర్దోష్‌కు ఉత్తరాంధ్ర చేనేత సమస్యలపై, విశాఖ ఉమ్మడి అనకాపల్లి జిల్లాలో గల రెండు జిల్లాలో చేనే తలకు నూతన పద్ధతిలో క్లష్టర్లు ఏర్పా టు, స్థానిక బ్రాండ్స్ కంపెనిలో ఉపాధి ఉద్యోగాలు అవకాశాలు కల్పించాలని చేనే తల వృత్తిపై ఉన్న నూలు, రంగు, రసాయనాలపై జీఎస్టీని రద్దు చేయాలని గతంలో చేనేతల కేంద్ర ప్రభుత్వం సర్వే చేసి ఫైనాన్ కార్డులు పంపిణీ చేయాలని, వృత్తి పరిరక్షణలో భాగంగా అవసరమైన నూతన విధానాన్ని క్లష్టర్లు ఏర్పాటు చేసి చేనేతలను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, విశాఖ జిల్లా చేనేత అధ్యక్షులు పప్పు రాజారావు ఆదివారం వినతి పత్రం ద్వారా కోరడం జరిగింది. మంత్రి స్పందిస్తూ తక్షణమే క్లష్టర్లు అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు రాజారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీవీఎన్ మాధవ్, దక్షిణ నియోజకవర్గ కన్వీనర్ కొప్పల రామ్ కుమార్, విజయనగరం జిల్లా చేనేత విభాగం నాయకులు నాలి అప్పారావు, నునపర్తి ఆలయ కమిటీ కన్వీనర్ తేడ్డప సతీష్, డా.రాజు, అనకాపల్లి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మాడెం సూరి అప్పారావు, కొప్పల నాగేశ్వరరావు, మాడెం అప్పలరాజు, విశాఖ జిల్లా, అనకాపల్లి జిల్లా చేనేత విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

## హింసకు తావులేని రోజు, శాంతికి ప్రతి రూపమైన రోజు

### -నేడు గాంధీజీ జన్మదినం



వి.ఆర్.పురం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

సత్యమేవ జయతే.. సత్యం ఎప్పటికైనా గెలుస్తుందన్నదే ఆ పదంలోని సారాం శం. సత్యం, శాంతి, అహింసలనే ఆయుధాలుగా మలుచుకున్న గాంధీజీ, అదే మార్గం లోనే దేశానికి 1947లో స్వాతంత్ర్యం రావటంలలో కీలక పాత్ర పోషిం చారు. ఆ మహనీయుడు ఆచరించిన హింసకు తావులేని, శాంతికి ప్రతి రూప మైనదే ఈ రోజు 1869. అక్టోబర్ 2న సరిగ్గా ఇదే రోజు గాంధీజీ పోర్‌బందర్ లో పుతిలీబాయి, కరంచంద్ గాంధీ దంపతులకు జన్మించారు. 1891లో లండన్‌లో బారిష్టర్ పట్టా పొందారు. 1893లో కోర్టు కేసు నిమిత్తం దక్షిణాఫ్రికా వెళ్లారు. 1915లో భారత దేశానికి తిరిగివచ్చారు. పరాయి దేశస్తుల పాలనలో భారతీయుల అగచాట్లను చూసి గాంధీజీ చలించి పోయారు. దేశమంత కలియతిరిగి ప్రజలను జాతీయోద్యమం దిశగా చైతన్యవంతులను చేశారు.

**శాంతియుత పోరాటమార్గాన్ని ఎంచుకొని..........**

గాంధీజీ శాంతియుత పోరాట మార్గాన్ని ఎంచుకున్నారు. విదేశి వస్తువుల బహిష్కరణ, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, సత్యాగ్రహం వంటి ఉద్యమాల్లో ముందుండి పోరాటం చేశారు. జాతీయోద్యమాన్ని తీవ్రతరంచేసి 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం తేవటంలో కీలకపాత్ర పోషించారు. దేశానికి స్వాతంత్ర్యం తేవటం కోసం శాంతి మార్గాన్ని ఎంచుకున్న జాతిపిత మహాత్మా గాంధీ, హింస మార్గంలోనే, గాడ్సే చేతిలో 1948 జనవరి 30న, అంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడాది గడవక ముందే కన్నుమూశారు.

**శాంతి సందేశమే గాంధీజీకి నిజమైన నివాళి......**

గాంధీజీ కోరుకున్న శాంతి, అహింస మార్గాలే మనం గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి. నేడు జాతిపిత మహాత్మా గాంధీ 154వజయంతి సందర్భంగా, గాంధీజీ ఆశయాలకు పాటుపడదాం! వారు ఎంచుకున్న మార్గంలో పయనిద్దాం!! నేడు మహాత్మాగాంధీ జన్మదినం సందర్భంగా పాఠక దేవుళ్ళ కోసం ప్రభాతవార్త అందిస్తుంది ఈ ప్రత్యేక కథనం.

## స్వచ్ఛత కొరకు శ్రమదానం



అరకులోయ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సిహెచ్ రామ కృష్ణ, కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డా.కె.భరత్ కుమార్ నాయకుల ఆదేశాల మేరకు ఆదివారం స్వచ్ఛత కొరకు ఒక గంట శ్రమదానం కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా మంచి ఆరోగ్యాన్ని మనం పొందగలమని ఈ సందర్భంగా మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానంతో కళాశాలలో వివిధ పరిసరాలు కళాశాల తరగతి గదులు శుభ్రం చేశారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ విధిగా శుభ్రతను పాటించి స్వచ్ఛతను పొందాలని కో ఎడ్యుకేషన్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుష్పరాజ్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ కే నాగబాబు విజయలక్ష్మి, అనిత కుమారి, అధ్యాపకులు గణేష్, ఐ క్యూ ఏసి కో-ఆర్డినేటర్ కొండబాబు, సుందరి రాణి, లచ్చన్న, గురవయ్య, సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## వృద్ధుల పట్ల ప్రేమతో మెలగాలి : ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త



వృద్ధుల పట్ల ప్రేమతో మెలగాలని, వృద్ధులు చిన్న పిల్లల మనస్తత్వంతో ఉంటారని, వారి పట్ల నిర్లక్ష్యం వహించ కూడదని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా గాజువాక వరిష్ఠ పౌరుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం గాజువాక లయన్స్ క్లబ్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న దని అన్నారు. వృద్ధులను రక్షించు కోవలసిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. సమాఖ్య చైర్మన్ టి.వి.నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 72వ వార్డు కార్పొరేటర్ ఏ.జె.స్టాలిన్, నాయకులు చిక్కా సత్యనారాయణ, ప్రతినిధులు బాలాజీ, కె.వి.ప్రసాద్, విశ్వనాథ్, కాళిదాస్, డా.సుజాత, ఎల్డర్ లైన్ ప్రతినిధులు శిరీష, అరుణ్, చిన్న మ్మలు, సీపీఐ నాయకులు జి.ఆనంద్, అపారీ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

## నేర నియంత్రణపై అవగాహన

### అపార్ట్‌మెంట్ వాసులు తప్పనిసరిగా సిసి కెమేరాలు అమర్చుకోవాలి : సిఐజిడి బాబు



గాజువాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మల్కాపురం స్టేషన్ పరిధిలో పలు అపార్ట్మెంట్ లో ఉంటున్న నివాసితులకు నేర నియంత్రణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం రామకృష్ణాపురం అపార్ట్మెంట్ వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో మల్కాపురం శాంతి భద్రతల విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు పాల్గొని మాట్లాడుతూ విశాఖపట్నం సిటీ కమిషనర్ రవిశంకర్ ఆదేశాల మేరకు ప్రతీ అపార్ట్మెంట్‌కి వెళ్లి సీసీ కెమెరాలు కోసం అవేర్నెస్ ప్రోగ్రాంలను కండక్ట్ చేయడం జరిగిందని తెలిపారు. నేరం జరిగిన తర్వాత కేసులు పెట్టి విచారణ చేసే కంటే ముందస్తుగానే నివారణ చర్యలు చేపట్టాలని, దానికోసం పోలీసువారికి ప్రజలు, షాపు యజమానులు అపార్ట్మెంట్ వాసులు కాలనీవాసులు అందరూ సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. వారికి నోటీసులు ఇచ్చి సీసీ కెమెరాల ఆవశ్యతను మల్కాపురం సిఐ జీడి బాబు తెలియజేయడం జరిగింది. నేరం జరిగిన తర్వాత నేరస్థులు పట్టుకోవడానికి సిసి కెమెరాలోని పుటేజ్‌లతో చాలా ఈజీ అవుతుందని సిఐ జీడి బాబు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ వాసులు, స్థానికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

గాజువాక,అక్టోబర్ 1, ప్రభాతవార్త



మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ఉద్యోగులు నడుచుకోవాలని హిందూస్తాన్ షిప్ యార్డ్ చెర్మన్ హేమంత్ ఖత్రి అన్నారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అక్టోబర్ ఒకటో తేదీ ఒకగంట శ్రమదానంలో కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆది వారం ఆర్కే బీచ్ కాళిమాత ఆలయం ఎదురుగా ఉన్న బీచ్ ఆవరణలో సుమారు రెండు టన్నుల చెత్తను షిప్ యార్డ్ ఉద్యోగులంతా సేకరించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ హేమంత్ ఖత్రి మాట్లాడుతూ పరిశ్రమ ఆవరణలో కూడా ప్రతీ నెల ఈ కార్యక్రమం చేపడుతున్నామని పరిశుభ్రతలో ఉత్తమ విభాగంనకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పర్సనల్ జెపి గుప్తా, ఇతర ఉన్నతధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి: రైతు సంఘం డిమాండ్



నక్కపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో ఎన్నడూ లేని విధంగా కరువు నెల కొని ఉందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అనకాపల్లి జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం నక్కపల్లి మండలంలో సీతమ్మపాలెం, వెదుళ్ళపాలెం గ్రామాలలో రైతులతో కలిసి పంటలు వేయకుండా ఖాళీగా ఉన్న భూములను పరిశీలించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌కు ఈ సమయానికి 2 లక్షల 4 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయాల్సి ఉండగా కేవలం ఇప్పటి కి 82 వేల ఎకరాల్లోనూ, నక్కపల్లి మండలంలో 4,688 ఎకరాలకు గాను కేవలం 1,219 ఎకరాల్లో మాత్రమే వరి పంట వేసారని దీనిని బట్టే అనకాపల్లి జిల్లాలో కరువు ఎంత తీవ్రంగా ఉందో అర్థం అవు తుందని తెలిపారు.కరువు నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, రైతుల రుణాలు మాఫీ చేయాలి, తేలికపాటి పంటలు వేయడానికి విత్తనాలు అందించాలని, రైతులను, కూలీలను ఆదుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు ఎం.రాజేష్, రైతులు ఈ.కొండయ్య, వై.సన్యాసిరావు, జీ.నూకరాజు, జీ.అప్పలనాయుడు, ఎం.నాగేశ్వరరావు, సిహెచ్.సింహాచలం, కె.రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేట సముద్ర తీరంలో టిడిపి నిరసన

నక్కపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ మండలంలోని రాజయ్యపేట సముద్ర తీరంలో ఆదివారం మండల స్థాయిలో టిడిపి జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఇంత దుర్మార్గమైన ఆలోచన ఎవరికి ఉండదని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి మాత్రమే ఇటువంటి కక్ష పూరితమైన ఆలోచన ఉంటదని అన్నారు. న్యాయం గెలుస్తుందని చంద్రబాబు బయటకు వస్తారని ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ ధ్యక్షులు గింజల లక్ష్మణరావు, ఎంపీటీసీ కనకారావు, రాజయ్యపేట ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పిక్కి గంగరాజు, బొంది బాబూరావు, మదదా రాంబాబు, అద్దూరి లోవరాజు, పీక్కి చిన్నారి పీక్కి గోపి, చేపల రామకృష్ణ, పీక్కి బుజ్జి, కారే నల్ల, చొడిపల్లి అప్పలరాజు, చొడిపల్లి కోదండరావు, పీక్కి రమణ, వాసపల్లి అప్పారావు, చోడిపల్లి రాజారావు, పీక్కి తాతాజీ, వాసపల్లి సత్యారావు, దైలపల్లి శ్రీను, చొక్కా కాశి, మైలపల్లి నల్ల, మైలపల్లి తాతీలు, కారే తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## వేంపాడు సచివాలయం పరిధిలో స్వచ్ఛతా...



నక్కపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సచివాలయం పరిధిలో స్వచ్ఛతా దివాస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిం చారు. సర్పంచ్ ఏడిద నూకరత్నం, కార్యదర్శి మజ్జి శ్రీనుల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో పాఠశాలతో పాటు పలు వీధుల్లో నిర్వహించారు. గ్రామంలో అన్నిచోట్ల చెత్త ఎత్తివేసి శుభ్రం చేశారు. భారత ప్రధాని పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక గంట ఇటువంటి కార్యక్రమం చేస్తే స్వచ్ఛతా దివాస్‌ను విజయవంతం చేసిన వాళ్లమవు తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని జెడ్పీహెచ్ స్కూల్, అంగన్వాడీతో పాటు గ్రామము పురవీధులో ప్లాస్టిక్ నిషేధంపై గ్రామస్తులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపిటీసీ కుంచె మధు, వార్డు సభ్యులు అయినంపూడి సురేష్ రాజు, స్కూల్ చైర్మన్ ఎం.శ్రీను, సచివాలయం సిబ్బంది. వాలంటీర్లు, వెలుగు సిబ్బంది, డ్వాక్రా, ఉపాధి హామీ కూలీలు ఏడిద సూర్యనారాయణలు ఈ శ్రమదాన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇది ఇలా ఉండగా న్యాయం పూడి, కాగిత గ్రామాల్లో స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని సర్పంచ్‌లు పోతంశెట్టి రాజేష్, రెడ్డి వరహాలు, ఎంపీటీసీ ఆకేటి గోవిందరావుల ఆధ్వర్యంలో గ్రామంలో చెత్తను తొలగిస్తూ శుభ్రం చేశారు. అంగన్వాడీ పిల్లలకు శుభ్రతపై పలు సూచ నలు చేశారు. ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని సచివాలయాలు పరిధిలో ఈ స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రజాప్రతి నిధులు, పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## నక్కపల్లి సచివాలయం పరిధిలో స్వచ్ఛతా కార్యక్రమం

నక్కపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని నక్కపల్లి సచివాలయం పరిధిలో స్వచ్ఛతా దివాస్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎండిఓ శ్రీనివాసరావు ఏవో దెందుకూరు సీతారామరాజుల సారధ్యంలో పెద్ద ఎత్తున ఆదివారం నిర్వహించారు. సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, కార్యదర్శి పీవీపీ రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు పలు వీధుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో అన్నిచోట్ల చెత్త ఎత్తివేసి శుభ్రం చేశారు. భారత ప్రధాని పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు ప్రతిరోజు ఒక గంట ఇటువంటి కార్యక్రమం చేస్తే స్వచ్ఛతా దివాస్‌ను విజయవంతం చేసిన వాళ్లమవుతామని ప్రతిజ్ఞ చేశారు. హైస్కూల్ ప్రాంగణంలో రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నంలతోపాటు పలువురు పేరుకుపోయిన తప్పులను తొలగించారు. ఈ శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని జెడ్పీహెచ్, అంగన్వాడీతో పాటు గ్రామము పుర వీధులో ప్లాస్టిక్ నిషేధంపై వీధుల్లో తిరుగుతూ గ్రామస్తులకు వివరించారు. ఉప సర్పంచ్ వీసం రాజు వార్డు సభ్యులు అల్లాడ కొండ బాబు కోలనాటి నానాజీ, గొడుగులు బంగార్రాజు, సురేష్, సీనియర్ అసిస్టెంట్ కుమార్ స్వామి, సచి వాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలతోపాటు వాలంటీర్లు, వెలుగు సిబ్బంది, డ్వాక్రా, ఇది ఇలా ఉండగా రాజయ్యపేట గ్రామాల్లో స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని సర్పంచ్ పిక్కి అప్పల నరస తోపాటు జడ్పిటిసి గోసలకాసులమ్మ తదితరులు ప్రారంభించి గ్రామంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో గ్రామంలో చెత్తను తొలగిస్తూ శుభ్రం చేశారు. అంగన్వాడీ పిల్లలకు శుభ్రతపై పలు సూచనలు చేశారు. ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజులు పాల్గొన్నారు.



## వృద్ధులకు సత్కారం..

నక్కపల్లి, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామ రాజు, డిటి నీరజల ఆధ్వర్యంలో ఆదివారం వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సీనియర్ ఓటర్లను అధికారులు గౌరవించారు. వృద్ధులకు కుటుంబ సభ్యులు తగిన తోడ్పాటును ఇస్తే వారిని గౌరవించి నట్లు ఉంటుందని మండల పరిషత్ ఏవో సీతారామరాజు, డీటీ నీరజాలు అన్నారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద నవర నూకరాజు శర్మ, కోల్నాటి అప్పారావు, కర్రి సూర్యారావులను ఘనంగా సన్మానించారు. ఆర్ఐ శివ, డిటి అశోక్, సర్వేర్ మూర్తి, రెవెన్యూ సిబ్బంది ఎన్నికల విభాగపు అధికారి బంగారు పాప ఉన్నారు.

## జీకేవీధిలో స్వచ్ఛత హీ కార్యక్రమం

### పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత -పరిశుభ్రతతో అనారోగ్య సమస్యలు దూరం : ఈవోపీఆర్డి పాపారావు

గూడెంకొత్తవీధి,అక్టోబర్ 1, ప్రభాతవార్త



పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్యాల నుండి భద్రత ఉండవచ్చుని పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని పిఓపిఆర్డి పాపారావు అన్నారు. ఆదివారం జీకేవీధి మండల కేంద్రంలో స్వచ్ఛత హీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సుభద్ర ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది స్థానిక ఎస్ఐ అప్పలసూరి సిఆర్పిఎఫ్ సిబ్బంది పరిశుభ్రత పనులను చేయి చేయి కలిపి చేపట్టారు. పరిశుభ్రంగా ఉంటే వ్యాధుల భారీ నుండి రక్షించుకోవచ్చని ఎస్ఐ అప్పలసూరి తెలిపారు. ఈ సందర్భంగా ఈవోపీఆర్డి పాపారావు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండడం వలన ఎటువంటి క్రిమి కీటకాలు చేరవని ప్రజలు ప్రతి శుక్రవారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం కింద తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆయన అన్నారు. అలాగే గూడెంకొత్తవీధి మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు స్థానిక ఆసుపత్రి పోస్ట్ ఆఫీస్ ఎంపీడీవో ఎమ్మార్వో బ్యాంకు వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో పరిసరాలను పరిశుభ్రంగా స్వచ్ఛతహి కార్యక్రమంలో శుభ్రం చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామ పంచాయితీల్లో గ్రామపంచాయితీ సర్పంచులు గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమాన్ని ఆయా పంచాయితీల పరిధిలో ఘనంగా నిర్వహించారు.



## ఘనంగా అన్నదాన కార్యక్రమం

మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త

గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా మాడుగుల మూడు రోడ్ల జంక్షన్లో ఏర్పాటుచేసిన శ్రీ బాల వినాయక విజయం సేవ సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిం చిన అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది గ్రామంలో గల అనేక మంది భక్తులు హాజరై స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గత 60 సం.గా ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. గణపతి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు.

## ఎం.కోడూరులో శ్రమదానం మొక్కలు నాటే కార్యక్రమం

మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు ఆధ్వర్యంలో గ్రామం లో గల మోదమాంబ ఆలయం, హెూమియో వైద్యశాల పరిసరాల్లో తుప్పలను డొంకలను తొలగించి శ్రమదాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆ పరిసరాల్లో వివిధ రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు అనంతరం గ్రీన్ అంబాసిడర్‌తో కలిసి 16టీ కార్యక్రమాలు నిర్వహించారు. సహకార సంఘ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేష్, గ్రామ కార్యదర్శి కోరుకొండ జగదీష్, నీటి సంఘం అధ్యక్షుడు కలిమి గౌసమ్మ, చింతా వెంకటనారాయణమూర్తి పడాల అప్పలనాయుడు, పి.అప్ప నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులు అందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలి

### సహాయ కార్మిక శాఖ అధికారి సూర్యనారాయణ



మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులందరూ తమ పేర్లను దగ్గరలో గల సచివాలయంలో కాని, సహాయ కార్మిక శాఖ అధికారి కార్యాలయంలో కానీ సివిఎస్‌సి కేంద్రంలో గాని నమో దు చేసుకుని ఉచితంగా ఈ శ్రమ కార్డు పొందాలని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి.సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మాడుగుల జగ్గయ్యపేట ప్రాంతంలో గల శ్రీ మోదమాంబ కనకదుర్గ భవన నిర్మాణ కార్మిక సంఘ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. ఈ కార్డు వలన కార్మికులందరికీ అనేక ప్రయోజనాలు ఉన్నాయని ముఖ్యంగా ప్రమాదవశాత్తు కార్మికుడు మరణించిన పూర్తి అంగవైకల్యం చెందిన ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తాదని చెప్పారు అలాగే జాతీయ భద్రత ఆహార పథకం కింద ఆహార దినుసులు కార్మికులకు ఉచితంగా అందిస్తారని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి సమయోగి నెలవారి పెన్షన్ సదుపాయం కూడా లభిస్తాదని చెప్పారు. అలాగే ప్రభుత్వం అందించే అన్ని రకాల ప్రయోజనాలు చేకూర్తాయని వివరించారు. ఈ శ్రమ కార్డు సంబంధించి జిల్లాస్థాయిలో కలెక్టర్ అధ్యక్షతన డిఆర్‌డిఏపిడి ఉప కార్మిక శాఖ కమిషనర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా ఎస్పీలతో కూడిన కమిటీ ఉందని, ఇసుమ కార్డు ఉన్న కార్మికుల ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఈ కమిటీకి దరఖాస్తు చేసుకుంటే ఆర్థిక సాయం అందిస్తారని చెప్పారు. అలాగే కార్మికులకు సంబంధించి వివిధ విషయాలను వివరించారు. చోడవరం కార్మిక శాఖ పరిధిలో సబ్బవరం దేవరపల్లి కె.కోటపాడు బుచ్చయ్యపేట రావికమతం చీడికాడ మాడుగుల మండలాలు ఉన్నాయని ఈ పరిధిలో గల అసంఘటిత కార్మికులు ఎవరైనా తమ పేర్లను కార్మిక శాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చల్ల నాగేశ్వరరావు, జె రమేష్ జి.తాతారావు సింహాద్రి వెంకటేశ్వర్లు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన ..

7వ పేజీ తరువాయి..

ఆత్మగౌరవానికి సంబంధించినదన్నారు. అంతగా ప్రభుత్వంపై నిరసన తెలపాలనుకుంటే టీడీపీ నేతలు నారా లోకేష్, అచ్చెన్న, యనమల లాంటి ఉద్దండులు కేశ సమర్పణ చేసి టీడీపీ అధినేత చంద్రబాబుపై భక్తిని చాటుకోవాలన్నారు. అవినీతి పంకిలలో చిక్కుకుని జైలు పాలైతే అనా ్యయం జరిగినట్టా? పళ్లేలు, విజిల్స్, వాహనాలతో హారన్ల శబ్దాలు చేయమని ఆ సామాజిక వర్గం పిలుపునిచ్చిందన్నారు. 371 కోట్లు దోచుకున్న వ్యక్తికి సంఘీభావం ఎందుకు? ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర జనాభాకు అనుగుణంగా వైద ్యవిద్య సీట్లును కేటాయించాలన్న జాతీయ వైద్యమండలి నిర్ణయం అన్యాయమన్నారు. జనాభా పెరుగదలను నియంత్రించినందుకు ఏపీనీ శిక్షించకూడదన్నారు. వైద్య సీట్లు కేటాయింపుల్లో దేశవ్యాప్త దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొఇ రాష్ట్రాల వారీగా పరిణలోకి తీసుకోవాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రికి ట్విట్టర్ వేదికగా ఆయన కోరారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపు ఇచ్చిన వై.వి.సుబ్బారెడ్డి

7వ పేజీ తరువాయి..

ఖురాన్ లా భావించి ఇచ్చాన హామీలతో పాటు ఇవ్వని వాటిని 98శాతం పూర్తి చేసి పేదల కళ్ళల్లో ఆనందం చూసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఆయన పాలనలో వివక్ష చూపకుండా లంచం లేకుండా సేవలు అందిస్తున్నారని పేదలకు మంచి చేయడానికి కావల్సింది పెద్ద వయసు అనుభవం కాదు పెద్ద మనసు ఉండాలని అది ముఖ్యమంత్రి జగన్‌కి ఉందని సంక్షేమం అభివృద్ధి ఆనకు రెండు కళ్ళు లాంటిది అని చంద్రబాబు ను ఆయన దత్తు పుత్రుడు పవన్ కళ్యాణ్ ని ప్రజలు నమే ్మస్థితిలో లేరని ప్రజలంతా వైసీపీ వెంటే ఉన్నారని రాబేయేది వైసీపీ వెంటే ఉన్నారని రాబోయేది వైసీపీ ప్రభుత్వం అని అవంతి ఎప్పుడు జగన్ ని కలిసినా భీమిలి నియోజకవర్గం అభివృద్ధి కోసమే మాట్లాడే వారిని అవంతి ని రాబోయే ఎన్నికల్లో భీమిలి లో గెలిపించుకునే బాద్యత మీదే అని అన్నారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు తోడ్పాటు తో భీమిలి నియోజకవర్గం లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దిగ్విజయంగా వంద సచిఆలయాలు పూర్తి చేయడం జరిగిందని పర్యటనలో గుర్తించిన సమస్యలను చాలా వరకూ పరిస్కారం చేయడం జరిగింది. ఎన్నో అభివృద్ధి పనులు చేయడం జరిగింది. కణమాం పంచాయితీలో ఎంఐఎమ్ పార్కు, గోరింట గ్రామంలో ఎక్సైజ్ శాఖ గోడాన్ తీసుకురావడం జరిగిందని ఎంఐఎం పార్కు వస్తే చాలా అభివృద్ధి చెందుతుందని అని ఎవ్వరు నిలబడినా నేను పోటీ చేసి మీ అందరి తోడ్పాటు ప్రజలు దీవెనలతో గెలిచి మంచి సేవలతో మరింత అభివృద్ధి పథంలో నడుపుతానని నా బలం మీరే అని నాధైర్యం కార్యకర్తలే అని అన్నారు. అనంతరం వై వి సుబ్బారెడ్డి ని ముత్తంశెట్టి శ్రీనివాసరావు కేకు కటింగ్ చేసి శిలాఫలకం స్థాఫించడం జరిగింది. ఈకార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు మూడు జిల్లాల యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివనందీష్ భీమిలి నియోజకవర్గం వైసీపీ నాయకులు, వైషీపీ శ్రేణులు సచివాయం కన్వినర్లు గృహసారధులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్నవారు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లంచాలు తీసుకుని ...

7వ పేజీ తరువాయి..

2014నుంచి 2019 వరకు మోగించిన అవినీతి మోతకారణంగానే నేడు ఒట్లో ఈగలమోత, జైల్లో దోమల మోత అన్నచందంగా ఆయన రిస్థితి తయారయ్యిందని ఎద్దేవాచేసారు. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా అరెస్టయి న వ్యక్తికి కొమ్ముకాస్తు ఏ విధంగా కంచాల మోత మోగిస్తారని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశంపార్టీనేతలకు చట్టం మీద న్యాయం మీద అసలు గౌరవం లేదన్నారు. సంఘ వ్యతిరేకశక్తులుగా ప్రవర్తిస్తున్నారన్నారు. చంద్రబాబు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కాంలో చేసిన అవినీతికి సిఐడి అరెస్టు చేసిందని అయితేఅరెస్టని, రిమాండ్‌ని క్వాష్ చేయాలని కోరుతూ చంద్రబాబు సిఐడి కోర్టుకి, హైకోర్టుకి, సుప్రీంకోర్టుకి ఆశ్రయించాడని, అన్నిచోట్ల ఆయనకు చుక్క ఎదురయ్యిందన్నారు. చంద్రబాబు దోషిగాప్రాథమిక ఆధారాలు ఉన్నాయని కోర్టులు నమ్మినం దుకే ఆయన పిటీషన్‌ను తిరస్కరించాయన్నారు. చంద్రబాబు చేసిన అవినీతికి కేంద్రప్రభుత్వ దర్యాప్తు సంస్థ ఈడినలుగరికి అరెస్టుచేసిందని, అలాగే ఎంద్రబాబు అవినీతికి పాల్పడ్డాడన్న ఇన్‌కంటాక్స్ కార్యాలయం ముందు, ఐటీకార్యాలయం ముందు లోకేష్, టిడిపి ఎంపిలు, టిపికు తొతులుగా ఉన్న పురందేశ్వరి, సిఎం రమేష్, రేవంత్‌రెడ్డి, జయప్రకాష్‌నారాయణ, సత్యకుమార్, పిఐ నారాయణ, సిపిఎం రామకృష్ణ, అందరితో కలిసి ఆయా కార్యాలయాల ముందు మోత మోగించాలని అన్నారు. సిగ్గుపడాల్సి న చోట తల ఎగరేయడం టిడిపి నైజమన్నారు. తండ్రి అరెస్టు తర్వాత ఢిల్లీలో దాక్కుని అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన లోకేష్ ధైర్యవంతుడా అనిప్రశ్నించారు. అతను ఉత్తరకుమారుడన్నారు. చంద్రబాబు అవినీతికి మద్దతుగా పచ్చపత్రికలు, చానళ్ళ యజమానులు కూడా కంచాలు మోతమోగిస్తున్నారన్నారు. గత రెండురోజులుగా తిరుపతి జిల్లాలో 7 నియోజక వర్గాలకు సంబంధించి కార్యకర్తలు, నాయకులతో సమీక్ష సమావేశాలు నిర్వహించామనిఅన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుందకు కార్యకరర్తలు, అభిమానులు విలువైన సూచనలు సలహాలు అందించారని అన్నారు. కార్యకర్తల్లో, నాయకుల్లో ఎక్కడా నిరుత్సాహం లేదని, ఆంధ్రజ్యోతి, ఈనాడు దినపత్రికలు తప్పుడు రాతలు రాసాయని, విలువలతో కూడిన రాతలు రాయాలని సూచించారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులి స్తూ ప్రాజెకు లేకుండా చంద్రబాబు నిధులు మింగేసాడని, ఆయన స్కిల్డ్ క్రిమినల్ అని చెప్పడం అతిశయోక్తి కాదన్నారు. చంద్రబాబు జైలుకెళ్తే చాలా మంది చనిపోయారని, ప్రజలు తట్టుకోలేకపోయారని అనడం ఏంటి? అవినీతిచేసాడుజైలు కెళ్ళాడన్నారు. ముందస్తు ఎన్నికలు ప్రసక్తే లేదని, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరుగుతా యన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎవరితోను పొత్తుపెట్టుకోదన్నారు. రాష్ట్రప్రయోజనాలకోసం అధికారంలో ఉన్న బిజెపితో సత్సంబంధాలు మెయింటైన్‌చేస్తున్నామన్నారు. ఎంపి గురుమూర్తి, ఎమ్మెల్యే సంజీవయ్య, తిరుపతిజిల్లా అధ్యక్షుడు నేదురమల్లిరామ్‌కుమర్ రెడ్డి, తిరుపతిడిప్యూటీ మేయర్ అబినవ్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## రైల్వేలో స్వచ్ఛతాహి సేవ-2023

7వ పేజీ తరువాయి..

పురస్కరించుకుని స్వచ్చతా హే సేవా ప్రచారంలో భాగంగా 'ఏక్ తారీఖ్, ఏక్ ఘంటా, ఏక్‌సాథ్ కేంద్రమంత్రి మార్గదర్శకత్వంలో స్టేషన్‌లో పరిశీలించబడింది. స్టేషన్‌లో రైలులో 14 నిమిషాల క్లీన్‌అప్ మిరాకిల్ ప్రోటోకాల్‌ను కూడా పరిశీలించారు. రైల్వే శాఖ సహాయ మంత్రి దర్శన జర్దోస్ మీడియాతో మాట్లాడుతూ, ఆ భాగస్వామ్యం ద్వారా అవగాహన కలి ్పంచేలక్ష్యంతో శ్రమదాన కార్యక్రమాలను చేపట్టేందుకు సెప్టెంబర్ 15 నుంచి ఈనెల 2 వరకు రైల్వేల్లో స్వచ్చతా ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ యంత్రం అమలులో ఊపందుకోవడం, పారిశుద్యం ప్రతి ఒక్కరి వ్యాపారం అనే భావనను బలోపేతం చేయడానికి, దేశవ్యాప్త భాగస్వామ్యంతో స్వచ్ఛ భారత్‌దివస్‌కి నాందిగా, మహాత్మా గాంధీజీకి నివాళులు అర్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీజి స్వచ్ఛభారత్ దార్శనికతను కొనసాగించాలని, భారత్ గర్వపడేలా ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## శ్రమదానంతోనే పరిసరాల పరిశుభ్రత

7వ పేజీ తరువాయి..

కార్యక్రమంలో భాగంగా జివిఎంసీ చేపడుతున్న ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమదానానికి విశేష స్పందన వచ్చిందని స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విధిగా అలవాటు చేసుకోవాలని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఎంతో సుందర విశాఖ నగరానికి సువిశాలమైన తీరప్రాంతం ఉందని దీనికి పర్యాటకులు ఎంతోమంది వస్తున్నందున ఈ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనదే అన్నారు. జీవిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ మాట్లాడుతూ ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమదానం కార్యక్రమం ప్రతి సచివాలయం పరిధిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ బీచ్లు రోడ్లు వంటి చోట్ల ఒక గంటపాటు శ్రమదానం చేసి పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. తీర ప్రాంతాలలో పర్యాటక ప్రాంతాలలో వ్యర్థాలను కేవలం చెత్త కుండీలలో మాత్రమే వేసేటట్టు ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని అన్నారు. రేపు నేవీ సహకారంతో విశాఖలో రెండు లక్షల సీడ్ బాల్స్ ను హెలికాప్టర్ ద్వారా వేస్తున్నట్లు తెలిపారు. ఎకో వైజాగ్ కార్యక్రమానికి సహకరిస్తున్న నేవీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏక్ తారీక్ ఏక్ గంట శ్రమదాన్ కార్యక్రమం సంబంధించిన ప్రతిజ్ఞ నిర్వహించారు. మిస్ సౌత్ ఇండియా 2022 చరిష్మా కృష్ణ ఈ కార్యక్రమానికి ఓటే ఫర్ థ్యాంక్స్ తెలియజేస్తూ విశాఖ వాసిగా నా సేవలు ఎప్పుడు అవసరమైనా విశాఖ నగర అభివృద్ధికి అందిస్తానని అందరికీ స్ఫూర్తి నిచ్చింది. ఈకార్యక్రమంలో వైస్ అడ్మిరల్ చీఫ్ స్టాఫ్ ఇండియా నేవీ సమీర్ సక్సేనా, జీవీఎంసీ ఎడిషనల్ కమిషనర్ సన్యాసిరావు నేవీ అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛభారత్ అంబాసిడర్లు నివాస సంక్షేమ సంఘ సభ్యులు ఎన్ఎస్ఎస్ ,ఎన్సిసి విద్యార్థులతో పాటు పెద్ద ఎత్తున నగర పౌరులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న విదేశీ నౌకా సిబ్బంది

7వ పేజీ తరువాయి..

కేటాయించాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 2నుంచి 31వ తేదీ వరకూ వరకూ వారంలో రెండు గంటలు స్వచ్ఛభారత్ కొరకు కేటాయించాలని కేంద్రం పిలుపునిచ్చింది. ఈ అంశాన్ని గ్రామాలు పట్టణాలు నగరాలలో అందరికీ తెలియజేయాలని సూచించారు. ఈసందర్భంగా పోర్టు డిప్యూటీ చైర్మన్ దుర్గేష్‌కుమార్ దూబే మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు ఏరియాలో పరిసరాల పరిశుభ్రతకు ప్రధానంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ పోర్టు పరిసరాలలో గాలి కాలుష్యాన్ని నిరోధించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పోర్టులో భారీ ఎత్తున నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పోర్టు విభాగాధిపతులు అధికారులు, ఉద్యోగులు కార్మికులు, సిబ్బంది, ప్రైవేట ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డాక్ ఏరియాతో పాటు పోర్టులోని ఆర్ అండ్ డి యార్డ్ సిగ్నల్ స్టేషన్ గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ లలో కూడా స్వచ్ఛ భారత్ ను చేపట్టారు. ఈ వివరాలను పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ మీడియాకు వెల్లడించారు.

## వ్యక్తిగత కక్షతో పథకం ప్రకారం హత్య

7వ పేజీ తరువాయి..

సమావేశంలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు లండా జోగినాయుడు ఆదే గ్రామానికి చెందిన కుందూరు రాములు భార్యను వేధించడం, అతని కుమారుడైన అప్పలరాజుతో గ్రామంలో జరిగిన పండుగలో గొడవపడి కొట్టడంతో వారు జోగినాయుడు హత్యకు పథకం పన్నారన్నారు. హత్య జరిగిన రోజున నక్కపల్లిలో రిజి స్ట్రార్ ఆఫీసులో భూ రిజిస్ట్రేషన్‌లో పాల్గొని వస్తున్న హతుడు ఏ2 అప్పలరాజులు తిరిగి వచ్చి గుడివాడలో మద్యం సేవించారన్నారు. పథకం ఇప్పటికే హత్యాస్థలిలో తన తండ్రి కుందూరు రాములును పోటీకి జోగినాయుడు తీసుకెళ్ళగా మందం పట్టే కత్తితో తలపై బలంగా ఏ1 రాములు కొట్టడంతో మరణించాడన్నారు. హత్య చేసిన వీరు పారిపోయారు, నేర స్థలంలో ఆధారాలు సేకరించి అనుమానితులుగా ఆ వ్యక్తుల పేర్లు రావడంతో స్థానిక వీఆర్వో దగ్గర లొంగిపోయారన్నారు. ముద్దాయిలు నేరం అంగీకరించడంతో వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈయన వెంట నక్కపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అప్పన్న యస్ఐ ప్రసాదరావు ఉన్నారు.

## చోడవరంలో స్వచ్ఛత హీ ర్యాలీ




చోడవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

గాంధీ జయంతి పురస్కరించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఆదివారం చోడవరంలో స్వచ్ఛత హీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక పంచాయితీ కార్యాలయం నుండి బయలుదేరి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదగా కొత్త ఊరు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోడవరం మండల అభివృద్ధి అధికారి శ్యాంసుందర్, సర్పంచ్ బండి నూకాలమ్మ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి నారాయణరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## 19వ రోజు మాడుగులలో కొనసాగిన దేశం నిరసన

మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో 19వ రోజు ఆదివారం నిరసన నిరాహార దీక్ష కొనసాగించారు. ఈ దీక్షలో ఇంఛార్జి టీబీజీ కుమార్, సీనియర్ నాయకులు పైలప్రసాదరావు మాట్లాడుతూ స్థానిక మాడుగుల ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మ వారి దర్శనం చేసుకొని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేస్తున్న వారాహి యాత్ర విజయవంతం అవ్వాలని మాడుగుల నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయుకులు, జనసేన నాయకులు ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా, కేవలం ఆరోపణలతో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం చాలా దారుణం అని ఖండించారు. కేవలం ఈ రాష్ట్ర దౌర్భాగ్యపు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజకీయ కుట్రతో, కుతంత్రాలతో తెలుగుదేశం పార్టీ నాయకులు అందరి పైన అక్రమ కేసులు పెట్టి దౌర్జన్యానికి, రాజకీయ కుట్ర చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రాము నాయుడు, తెలుగు దేశం పార్టీ నాయుకులు పైలా ప్రసాదరావు, మండల పార్టీ సెక్రెటరీ ఉండరు దేవుడు, క్లస్టర్ ఇన్చార్జులు పుప్పాల రమేష్, గొల్లవెల్లి శ్రీ రామమూర్తి, నియోజక వర్గం పోల్ మేనేజ్మెంట్ ఇన్‌చార్జ్ జూ రెడ్డి రాము, కోణం మాజీ చైర్మన్ గండి ముసలి నాయుడు, ఎక్స్ సర్పంచ్ పంచడా దాలి నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు చిన్నఅమ్ నాయుడు సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌ఛార్జిలు అప్పన రమణ, జెల్లీ సూర్య ప్రకాష్ రావు, కాసుబాబు, రంజీత్ వర్మ, సింహాచలం నాయుడు, సర్పంచ్ గణేష్, యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ స్వామి నాయుడు, బుద్ధల రమణ, సంభ మూర్తి, మండల పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొబ్బిలి సత్తి బాబు, జనసేన నాయకులు రయపురెడ్డి కృష్ణ, అచ్యుతరావు, రొబ్బ మహేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జన సేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేజె పురంలో ఘనంగా లక్ష్మీ గణపతి గాయత్రీ హెూమం



మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజపురం గ్రామంలో ఆదివారం మహాత్మ యూత్ టాలెంట్ సమరసత సేవ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 17వ విఘ్నేశ్వర మహెూత్సవాలు పురస్కరించుకొని నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి గాయత్రి హెూమ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కేజీపురం గ్రామంలో గల ప్రధాన కూడలిలో సమరసత సేవ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి తవ్వ సన్యాసి శెట్టి పర్యవేక్షణలో 108 హెూమగుండా ఏర్పాటు చేసి దేవ పరివార రుత్విక బృందంచే 108 మంది దంపతులతో హెూమాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపకుల పతి మురు ముత్యాల నాయుడు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ప్రజలలో భక్తి భావం పెంపొందించాలని పోతున్న సాంస్కృతి సాంప్రదాయాలు ఆధ్యాత్మిక విలువలు పెంపొందించాలని, రోజురోజుకీ పెరిగిపో తున్న పైశాచిక హాస్టల్ కు చరమగీతం పలకాలన్న సంకల్పంతో మహాత్మ టాలెంట్ యూత్ ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్టు సమరసితా సేవ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి సన్యాసిశెట్టి తెలిపారు. స్థానికులు మాధవి కోలాట బృందం సభ్యులు ఈ కార్యక్రమంలో సేవలు అందించారు. గ్రామస్తుల నుంచి అపూర్వ స్పందన లభించింది. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులను పలు అభినందించారు.

## సిడివిఎం కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఘనంగా వృద్ధుల దినోత్సవం

మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



ప్రపంచ వృద్ధుల దినోత్సవ పురస్కరించుకొని చోడవరం కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం చీడికాడ మండలం అప్పల రాజపురంలో గల శ్రీ లలిత దేవి వృద్ధ ఆశ్రమం 12వ వార్షికోత్సవం వృద్ధుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సిడిపిఎం కమ్యూనిటీ ఆర్గనైజర్ కొప్పాక రాజేష్ ఆధ్వర్యంలో హ్యాపీ ఫేసెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆశ్రమంలో ఉన్న వృద్దులు అందరికీ ఒక ఆనందమైన వాతావరణం అందించుటకు వృద్ధులతో కామెడీ, సాంగ్స్, డాన్స్ మేజిక్ షో జరిపించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం కూడా వృద్ధులకి అందజేశారు. సందర్భంగా సిడివిఎం కమ్యూనిటీ కోఆర్డినేటర్, ఫౌండర్ కొప్పాక రాజేష్, రవికుమారులను ఆశ్రమ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఆశ్రమ నిర్వాహకురాలు యాళ్ళ వెంకటలక్ష్మినీ, వృద్ధులను విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ ఉపకులపతి మురు ముత్యాల నాయుడు, సిడివిఎం కమ్యూనిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



చోడవరం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

స్థానిక స్వైభో విఘ్నేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవ రాత్రి మహెూత్సవాలు ముగింపు సందర్భంగా ప్రతి ఏడాది వలె ఆదివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గల వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. వజ్జుల సూర్యప్రకాష్ రావు ఆర్థిక ప్రోత్సాహంతో జర్నీ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు పి జయదేవ్, ఆలయ కమిటీ చైర్మన్ పి సతీష్, కమిటీ సభ్యులు గనిరెడ్డి కార్యనిర్వాహణ అధికారి ఎస్‌వివి సత్యనారాయణమూర్తి, ప్రధాన అర్చకుడు కొడమంచిలి చలపతి పాల్గొన్నారు.

## వరాహ యాత్ర విజయవంతానికే ప్రత్యేక పూజలు

మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



జనసేనని పవన్ కళ్యాణ్ ఆదివారం నుంచి ప్రారంభించే నాలుగో విడత వారాహి విజయ యాత్ర విజయవంతం కావాలని కోరుతూ మాడుగుల నియోజవర్గ జనసేన నాయకులు రాయప్రోడి కృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం చీడికాడ మండలం అప్పలరాజుపురం గ్రామంలో వెలిసినశ్రీ లలితా దేవి అమ్మవారు ఆలయం వద్ద 108 కొబ్బరికాయలు, ఎల్.బి పట్నం గ్రామంలో వెలసియున్న శ్రీఉమా సహిత కాశీవిశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల జనసేన నాయకులు, జన సైనికులు పాల్గొన్నారు.



## గవరవరంలో దేశం రిలే దీక్షలు

చోడవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో భాగంగా 19వ రోజు ఆదివారం చోడవరం మండలం గవరవరంలో మాజీ సర్పంచ్ చొప్పదండి వెంకటస్వామి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తాతయ్య బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పూనుకుంటున్నారని ఏ తప్పు చేయని చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెడుతున్నా రని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ, తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లి నాయుడు, ఆ పార్టీ నాయకులు ద్వారా రమణ, ఎన్ రాజు, అడప రమేష్, మజ్జి గౌరీ శంకర్ జనసేన నాయకుడు జేర్రిపోతుల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి యాత్ర విజయవంతానికై అమ్మకి పూజలు

మాడుగుల, అక్టోబర్ 1, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదివారం నుంచి ప్రారంభించిన వారాహి యాత్ర నాలుగో విడత కార్యక్రమం విజయవంతం అవ్వాలని కోరుతూ ఆదివారం మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో తెలుగుదేశం జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 108 కొబ్బరికాయలు కొట్టి యాత్ర విజయవంతంగా సాగాలని అక్రమంగా అరెస్టు కాబడిన చంద్రబాబు బయటకు రావాలని నాయకులు పూజలు నిర్వహించారు. విశేషమేమిటంటే ఇప్పటివరకు ఎడమొహం పెడమొహంగా ఉన్న మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులు పివిజి కుమార్ పైలా ప్రసాదరావు, గవిరెడ్డి రామానాయుడులు ఒకే చోట కలిసి అమ్మవారిని దర్శించుకోవడంతో కార్యకర్తల్లో ఆనందం వెలువేరిసింది. ఇకనుంచి ఇదే విధానం కొనసాగిస్తే నియోజకవర్గం లో పార్టీ విజయానికి డోకా లేదంటూ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అలాగే జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ, రోబ్బా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి లాఫింగ్ క్లబ్ మళ్లీ మొదలైంది

అనకాపల్లి అక్టోబర్ 1, ప్రభాతవార్త



అనకాపల్లి లాఫింగ్ క్లబ్ పున: ప్రారంభం సందర్భంగా శనివారం రాత్రి ఆదివారం మల్ల జగన్నాధం కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బుద్ధ శివాజీ జ్యోతి ప్రజ్వలన చేసి నూతన కార్యవర్గాన్ని ప్రేక్షకులకు పరిచయం చేశారు. అనంతరం జబర్దస్త్ కామెడీ షో లాఫ్టర్స్ ఫన్ క్లబ్ విశాఖ వారి కోరుకొండ రంగారావు, పి ప్రవీణ్‌కుమార్ ఎమ్ రమకుమారి, కె జోషిత కామెడీ స్కిట్స్ అండ్ జోక్స్ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. ఈకార్యక్రమంలో అధ్యక్షులు దాడి వాసు కార్యదర్శి బొడ్డేడ మురళి కోశాధికారి రాపేటి నారాయణరావు, ముఖ్య ప్రోత్సహాకులు కొణతాల పూర్ణచంద్రరావు, బుద్ధ సత్యనారాయణ, కె ఎం నాయుడు బొడ్డేడ రాజేశ్, కాండ్రేగుల సీతారాం, బాబ్జీ, పెంటకోట రమేష్, దాడి స్వామి నాయుడు రుద్దగిరి శ్రీనివాసరావు బుద్ధ శ్రీనివాసరావు, వెలగా దవాన్ పాల్గొన్నారు.

## ఏక్ దిన్.....ఏక్ గంట......ఏక్ సాత్

### స్టీల్ ప్లాంట్ సిఐఎస్ఎఫ్ విభాగంలో 'స్వచ్ఛత్ సర్వేక్షణ్' -పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత -ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త:



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు కావాలని, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం జాతీయ స్వచ్ఛత్‌లో భాగంగా స్టీల్ ప్లాంట్ సి.ఐ.ఎస్.ఎఫ్ విభాగంలో 'స్వచ్ఛత హి సేవా అభయాన్' నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని చీపురు పట్టుకొని, చెత్తను ఊడ్చారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖ స్టీల్ ప్లాంట్ సి.ఐ.ఎస్.ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో ఎక్ దిన్...ఎక్ గంట...ఎక్ సాత్ అనే కార్యక్రమాన్ని మహాత్మాగాంధీ పార్క్ లో నిర్వహించడం, దేశ వ్యాప్తంగా జరిగిన ఈ శ్రమదానం కార్యక్రమంలో మనమందరం భాగస్వాములము కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. దేశం పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన భారత్ నిర్మితమవుతుందని, ఇది జాతిపిత మహాత్మాగాంధీ కన్న కల అని అన్నారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, సి.ఐ.ఎస్.ఎఫ్ కమాండెంట్ అత్తార్ మహమ్మద్ హనీఫ్, డిప్యూటీ కమాండెంట్ నవీన్ కుమార్, స్టీల్‌ప్లాంట్ లాఅండ్ ఆర్డర్ సి.ఐ., సి.ఐ.ఎస్.ఎఫ్ సిబ్బంది, సి.ఐ.ఎస్.ఎఫ్ కుటుంబ సభ్యులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది జనసేన....తెదేపా ప్రభుత్వమే



### -జనసేన పార్టీ పిఎసి సభ్యులు కోన

గాజువాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

రానున్న ఎన్నికలలో రాబోయేది జనసేన పార్టీ, తెలుగుదేవంపార్టీ ప్రభుత్వమే నని జనసేనపార్టీ పిఏసి సభ్యులు, గాజువాక జనసేనపార్టీ ఇంచార్జ్ కోన తాతారావు తెలిపారు. ఆదివారం జీవీయంసీ 75వ వార్డులో జనసేనా పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని వైకాపా అరాచక పాలనను అంతమొందించేందుకు జనసేన..తెదేపా ప్రభుత్వం రావలసిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. జనసేనా...తెదేపా శ్రేణులు వైకాపా పాలనలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, భూ కబ్జాలపై అలుపెరుగని పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం క్రియాశీలక సభ్యత్వం కిట్లును పంపిణీ చేసారు. జనసేనా పార్టీ వార్డు అధ్యక్షుడు కోన చినఅప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 64వ వార్డు కార్పోరేటర్ దల్లి గోవింద్‌రెడ్డి, జనసేనా పార్టీ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో భాషా పరిజ్ఞానం పెరుగుతుంది

ములగాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త:



చదవడం వలన భాషా పరిజ్ఞానం పెరుగుతుందని, ఆలోచన శక్తి విస్తృతం అవుతుందని జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి అన్నారు. మల్కాపురం ప్రకాష్‌నగర్ శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఆదివారం శాఖా గ్రంథాలయాలకు వచ్చి వివిధ రకాల పుస్తకాలను, కథలను పఠనం చేస్తే ఎంతో ఉప యోగకరంగా ఉంటుందన్నారు. గ్రంథాలయాధికారి వి. అజయ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నీతి కథలు, చందమామ కథలు దేశ నాయకుల చరిత్రలను చదవడంపై ఆసక్తి కనబర్చుతున్నారని, గ్రంథా లయంలో బాలలకు ప్రత్యేక విభాగం ఉందన్నారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.యస్ భాగ్యలక్ష్మి, ప్రముఖ రచయిత కె. సత్తిరాజు, విజ్ఞాన్ టాలెంట్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ సేవాభావం కల్గి ఉండాలి



ములగాడ, అక్టోబర్ 01, ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని, సేవాభావం కల్గి ఉండాలని తద్వారా సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విశాఖ పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. పశ్చిమ నియోజక వర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 59వ వార్డు హనుమాన్ నగర్‌లో వినాయకచవితి ఉత్సవాల సంధర్భంగా హెల్ప్ గైస్ ఆద్వర్యంలో భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భక్తులు, స్థానికులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాకు చెక్..

గూడెంకొత్తవీధి అక్టోబర్ 1 ప్రభాతవార్త

గంజాయి అక్రమ రవాణకు పోలీసులు ఎప్పటికప్పుడు చెక్ పెడుతున్నారు. దీనిలో భాగంగా ఒరిస్సా నుంచి అక్రమంగా తరలిస్తున్న మూడు లక్షల విలువచేసే 129 కేజీల గంజాయిని కంటైనర్‌లో తరలిస్తుండగా సీలేరు పోలీసులు స్వాధీనం చేసుకొని 9 మందిని అరెస్టు చేశారు. దీనికి సంబందించిన సీలేరు ఎస్ఐ రామకృష్ణ అందించిన వివరాలీల ఉన్నాయి. ఒడిశా నుంచి సీలేరు మీదుగా గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమకు అందిన ముందస్తు సమాచారం మేరకు స్థానిక జెన్‌కో చెక్ పోస్ట్ వద్ద శనివారం రాత్రి వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ 39 డబ్ల్యూ ఎండబ్ల్యూ 8786 నెంబర్ గల మారుతీ సుజీకి కారు దాని వెనుకనే టీఎన్ 024 ఎం 0282 నెంబర్ గల కంటూనర్ రావడంతో వాహనాన్ని తనిఖీ చెయ్యగా కంటైనర్ 5 తెల్ల గన్నీ బ్యాగుల్లో గంజాయి ఉన్నట్లు తమ సిబ్బంది గుర్తిచారన్నారని తమ సిబ్బంది గంజాయిని గుర్తించడంతో కారులో ఉన్న ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేస్తుండగా వెంబడించి అదవుపులో తీసుకుని విచారించగా గంజాయిని ఒడిశాలోని చిత్రకొండ పరిధిలోని చీడిపాకలలో కొఉగోలు చేసినట్లు ఈ గంజాయిని సీలేరు మీదుగా రాజమహేంద్రవరం, విజయవాడ దుగా చెన్నైకి తరలించడానికి పథకం రూపొందించినట్లు తవ విచారణలో వెల్లడైందని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. దీనికి సంబంధించి గుంటూరు జిల్లా మాచయపాలెంకు చెందిన బానావత్ భానుప్రకాష్ చెన్నై వ్యాసరపాడికి చెందిన జె.అంటోనియా, జీకె వీధి మండలం దుప్పులవాడ చౌడుపల్లికి చెందిన పాంగగి సంతోష్ రాజమహేంద్రవరంకు చెందిన బుడితి హంసరాజవినాష్ తమిళనాడు చిరువళ్లురుకుచెందిన ఏసంగయ్య, చెన్నై యసర్పడికి దిన ఆర్.కుమార్ వెల్, కొండమ్బకమ్‌కు చెందిన ఏమని కందప్రభు, చెన్నై నర్వాడికి చెందిన ఆకాష్, చెన్నైరెడ్కు చెందిన నసీర్ అను తొమ్మిది మంది గంజాయి ముఠా వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి8 సెల్‌ఫోన్లు రూ.2500 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని మరొకరు పరారీలో ఉన్నారని అందరిని కోర్టులో హాజరు పరిచామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడి గిరిజనులు ఇతాలు జైలు పాలు చేసుకోవద్దని ఆయన కోరారు. ఈ ఆపరేషన్ లోసీలేరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజవొమ్మంగి యూనియన్ బ్యాంక్ వద్ద ఫిక్సిడ్ బ్యాంకుమిత్ర ప్రారంభం

రాజవొమ్మంగి, అక్టోబరు 1, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి యూనియన్ బ్యాంక్ వద్ద పిక్సిడ్ బ్యాంకు మిత్రను బ్రాంచ్ మేనేజర్ మహేష్ 30 తేదీన ప్రారంబించారు. బ్యాంకు తరహాలోనే బ్యాంకు మిత్ర వద్ద ఆర్థిక లావాదీవీలను చేసుకోవచ్చునని మేనేజర్ అన్నారు. రూ.25 వేలు నగదుని డ్రాచేసి తీసుకోవచ్చచని, డిపాజిట్ రూ.49 వేలు చేసుకునే సౌలభ్యం ఉందని మేనేజర్ వివరించారు. లావాదీవీలకు ఏవిధమైన రుసుం ఇవ్వనవసరం లేదన్నారు. బ్యాంకులో ఎక్కువ సేపు సమయానికి వెచ్చించకుండా బ్యాంకుమిత్ర సేవలను వినియోగించుకోవాలని మేనేజర్‌ఖాతాదారులకు తెలియజేస్తున్నారు. బ్రాంచ్ మేనేజర్ మహేష్, అసిస్టెంట్ మేనేజర్ లోవరాజు, ఇంటిగ్రేషన్ సూపర్‌వైజర్ ఫణికుమార్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించకపోతే పరిశ్రమలను అడ్డుకుంటాం

### అమలాపురం మత్స్యకారులు హెచ్చరిక

నక్కపల్లి, అక్టోబర్ 1 ప్రభాతవార్త:

నక్కపల్లి మండలం వేంపాడు రెవెన్యూపరిధిలో అమలాపురం గ్రామానికి చెందిన శ్రీకనకమహాలక్ష్మి సాగరమత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి చెందిన సర్వేనెంబర్లు 410/4, 417, 418 సర్వేనెంబర్లలో 43.15 ఎకరాల భూమిని విశాఖ-చెన్నై కారిడార్‌లకు సేకరిస్తున్నందున మా ప్రక్క రైతులకు ఎలాగైతే నష్టపరిహారం ఇచ్చారో అదేవిధంగా మాకు కూడా తక్షణమే పరిహారం చెల్లించాలని లేనిపక్షంలో ఇక్కడ పెట్టే పరిశ్రమలను అడ్డుకుంటామని అమలాపురం మత్స్యకారులు ఈసందర్భంగా హెచ్చరించారు.

## స్వచ్ఛభారత్ జయహో జాతీయ కార్యక్రమం



పెదబయలు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

పెదబయలు మండలం సీకారి పంచాయితీ సీకారి గ్రామంలో స్వచ్ఛభారత్ జయహో జాతీయ కార్యక్రమం సీకారి పంచాయితీ సర్పంచ్ గుల్లెలి కృష్ణారావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ జయహో జాతీయ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జి.కృష్ణారావు సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భారీగా అన్న సమారాధన కార్యక్రమం



చోడవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి దేవాలయం వద్ద భారీగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రులు ముగింపు సందర్భంగా ప్రతి సంవత్సరం భారీగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జయదేవ్, ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పల సతీష్ ఆధ్వ ర్యంలో సుమారు 4000 మంది అన్న ప్రసాదం స్వీకరించారు.ఆలయ ఎండోమెంట్ అధికారి ఎస్‌వివి సత్యనారాయణ, గని రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అప్పారావు, రొంగలి లక్ష్మి, ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతి, శ్రీనివాస్, సంగీస మహేష్, విఘ్నేష్ భక్తులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం....



ఎటపాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త

మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చోడవరం ఎర్రగుంట గ్రామాలలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ డా.పుల్లయ్య స్థానిక సర్పంచ్ మణి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో దీర్ఘ కాలిక వ్యాధులకు, బీపీ, షుగర్, మలేరియా, డెంగ్యూ, కళ్లే పరీక్షలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అందుతున్న వైద్య సేవల గురించి అవగాహ కల్పించారు. అలాగే థైరాయిడ్ సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు కోటిరెడ్డి ప్రతుష్ దేవీనాగు విష్ణుప్రియ గౌతమీ పి.హెచ్.ఎన్. డి.అరుంధతి సూపర్‌వైజర్‌లు సీతమ్మ, ఎం.ఎల్.హెచ్.పిఏ.ఎన్.ఎం. హెల్త్ అసిస్టెంట్స్ ఆశ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లిపాకలో స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమం



ఎటపాక, అక్టోబర్ 1, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 212వ సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఏటపాక కమాండెంట్ దీపకుమార్ శ్రీవాత్సవ్ నోడల్ ఆఫీసర్ దినేష్ కుమార్ అన్ని ర్యాంకుల సిఆర్పిఎఫ్ అధికారుల అధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేసి గ్రామాల్లో పారిశుధ్య పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ, డా.పుల్లయ్య స్థానిక సర్పంచ్ కొర్సా భద్రమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష్ ఏఎన్ఎంలు సంధ్య వెంకటమ్మ, రమణ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపు కోసం ఐక్యంగా పనిచేయండి

### జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలి -వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రాధాన్యతను ప్రజలకు వివరించండి -వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సూచన




పాడేరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త

ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభు త్వం ప్రతి కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించి 2024లో తిరిగి మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా కార్యకర్తలు అంతా ఐక్యంగా పనిచేయాలని ఆ పార్టీ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమ న్వయకర్త వైవి సుబ్బారెడ్డి సూచించారు. విశాఖపట్నంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లూరి సీతారామ రాజు జిల్లాకు సంబంధించి జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, శాసనమండలి సభ్యులు కుంభా రవిబాబు ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి అరకు, పాడేరు నియోజకవర్గ మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, జేసిఎస్ కన్వీనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి? ఏ విధమైన పద్ధతుల్ని అవలంబించాలన్న దానిపై విస్తృతంగా చర్చించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం ఉండాలని శ్రేణులకు ఆదేశించారు. గడపగడపకూ వెళ్లి దేశంలో ఎక్కడా లేనటువంటి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం తీసుకొచ్చిన విధానాన్ని గురించి ప్రత్యేకంగా వివరించాలని చెప్పారు. ఇందులో సచివాలయ ఉద్యోగులు సచివాలయ కన్వీనర్లు వైఎస్ఆర్సిపి కేడర్ మొత్తాన్ని గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరిని వినియోగించుకోవాలని చెప్పారు. వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలని బాధ్యత క్యాడర్ పై ఉందన్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఏ మేరకు సాయం చేసిందన్న విషయాన్ని గణాంకాలతో సహా వివరించి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా మలుచుకునే విధంగా శ్రేణులంతా పనిచేయాలని చెప్పారు. గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి విషయంలో తేడాలను వివరించి ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు.

### మెడికల్ కాలేజీలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌కు వచ్చిన విద్యార్థినులపై

## లైంగిక దాడి చేసిన వారికీ కఠినంగా శిక్షించాలి

### టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి



పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌కు వచ్చిన విద్యార్థినులకు లైంగిక దాడికి పాల్పడిన బాధితులకి తెలుగుదేశం పార్టీ డివిజన్ నాయకుడి దగ్గర అన్నారు. బాధలను తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్‌కు సబ్బవరం అచ్యుతాపురం పోలిటెక్నిక్ కళాశాల నుండి వచ్చిన విద్యార్థినులకు రోజూ నారా తలారిసింగి ప్రాంతంలో ఉన్న రూమ్ నుండి మెడికల్ కళాశాలలకి వెళ్లి వచ్చేవారని అటువంటి బైక్ మెకానిక్ పవన్ కుమార్ అనే వ్యక్తి విద్యార్థినులకు స్నానం చేస్తుంటే ఫోటోలు వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడ్డారని లైంగిక దాడి చేస్తున్న వారికి కఠినంగా శిక్షించాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోందని పాంగి పాండురంగ స్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంపరంగి తిరుపతి రావు, విద్యార్థినులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ రాధాకృష్ణ ఆశయాలను నెరవేర్చేందుకు అందరూ కృషి చేయాలి

### సంతాప సభలో ఉమ్మడి జిల్లాల చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

### -ముంచంగిపుట్టులో ఘనంగా ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ సంతాప సభ



ముంచంగిపుట్టు, అక్టోబర్ 1 ప్రభాతవార్త

గిరిజన ముద్దుబిడ్డ స్వర్గీయ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాధాకృష్ణ ఆశయాలను గిరిజన ప్రాంతీయులు మనమందరం కృషి చేయాలని ఉమ్మడి జిల్లాల చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ రాధాకృష్ణ సంతాప సభకు ఉమ్మడి జిల్లాల చైర్పర్సన్ సుభద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాసేపు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ సుభద్ర మాట్లాడుతూ గిరిజన మారుమూల ప్రాంతంలో పేద కుటుంబంలో జన్మించిన ఆయన ఒక ఉన్నతమైన ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి ఈరోజు ఆయన మన ముందుకు లేకపోవడం చాలా బాధాకరమని, ఆయన లేని లోటు తీరనిదని ఆయన ఆశయాలను ఆదరణలో కొనసాగించాలి, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు గిరిజనులుగా మనం అందరూ కృషి చేయాలని ఆమె అన్నారు. అనంతరం పలువురు ఉద్యోగ సంఘ నేతలు ఆయన చేసిన సేవలపై కొనియాడారు. కుటుంబ సభ్యులు, మండల గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు, మండల వైస్ ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## కళాకారుల గుర్తింపు కార్డులకు దరఖాస్తులు ఆహ్వానం : డిపిఆర్ఓ పి.గోవిందరాజులు



పాడేరు అక్టోబర్1,ప్రభాతవార్త

జిల్లాలోని కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులు జారీ చేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా పౌర సంబంధాల అధికారి పి.గోవింద రాజులు శనివారం తెలియజేసారు. అక్టోబరు 7వ తేదీలోగా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. అభ్యర్దుల పేరు, తండ్రిపేరు, పుట్టిన తేదీ, పూర్తి చిరునామా, కళారూపం, అనుభవం, కళాకారులుగా పొందిన ధృవపత్రాలు, ఫోన్‌నంబరు, ఆధార్‌నంబరు, ఈమెయిల్ అడ్రాసుతో దరఖాస్తు చేయాలని చెప్పారు.

## గొండేలిలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

### రోగులకు వైద్య పరీక్షలు చేసిన డిఎంఅండ్ హెచ్‌ఓ డా.జమాల్



పాడేరు,అక్టోబర్1, ప్రభాతవార్త

పాడేరు మండలం గొండిలి గ్రామంలో సోషల్ ఆర్మీ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రక్తచైతన్య కర్త గణేష్ కొమ్మోజు సంపూర్ణ సహకారంతో మెడికవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో జరిగిన మెగా వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌ఓ డా.జమాల్ బాషా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి 220 మంది రోగులకు డాక్టర్స్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా రక్త పరీక్షలు, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యులను, వాలంటీర్స్‌ని డీఎంహెచ్‌ఓ అభినందించి సన్మానించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలి, సేవ చేసే మనసు అందరిలో రావాలని అన్నారు. ఈ కార్యక్రమనికి డీఎంహెచ్‌ఓ డా.జమాల్ బాషా, డా.నిరంజన్, డా.దీపక్, రక్తచైతన్య కర్త గణేష్ కొమ్మోజు, సోషల్ ఆర్మీ యూత్ ఫౌండర్ మనోజ్, పలసి పాలసీ కోటి, పురుషోత్తం, దీపక్, మెడికవర్ హాస్పిటల్ స్టాఫ్, అభి, వెంకట్రావు వాలంటీర్స్ గ్రామ ప్రజలు హాజరుఅయ్యారు.

## రోగులకు పరీక్షలు ఉచితంగా చేసి తక్షణ వైద్యం అందించాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స

పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త

రాష్ట్రమంతా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు వైరల్ ఫీవర్స్‌తో వణికిపోతున్న నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన ప్రాథమిక వైద్యకేంద్రాల్లో డాక్టర్లను నియమించాలని, మందులను సరఫరా చేయాలని సిపిఐ(ఎం) అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేషెంట్లకు పరీక్షలు ఉచితంగా చేసి తక్షణ వైద్యం అందించాలని సిపిఎం కోరుతుందన్నారు. ఈ వ్యాధుల తీవ్రత అర్థం కావడానికి డేటాను బహిరంగంగా ప్రకటించాలని ఆయన కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో కనీసం అంబులెన్సులు అందుబాటులో లేక ప్రసవవేదతో మరిణించిన తల్లులు, బిడ్డలున్నారు. డోలీ కట్టుకొని బాలింతలను తరలించిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ల్యాబ్‌లలో ఆధునిక పరికరాలున్నా వాటిని నిర్వహించే సాంకేతిక నిపుణులు లేక అవి వృథాగా పడి ఉంటున్నాయన్నారు.. ఆరోగ్యశ్రీ పేరుతో వేయి రూపాయిలపైన ఉచిత వైద్యం ఏ కార్పోరేట్ ఆస్పత్రికి పోయినా లభిస్తుందని వాగ్ధానం చేసి మూడేండ్లు అయినా ఇంతవరకు అమలు అతీగతీ లేదు. పైగా పాత ఆరోగ్యశ్రీ అమలుకు నోచుకోవడం లేదనీ అయన ఆరోపించారు. బిల్లులు రాక అనేక ఆస్పత్రులు దాన్ని వదులుకున్నాయి. అనేక ఆస్పత్రులలో వైద్యం చేయడానికి నిరాకరిస్తున్నారు. సకాలంలో నిధులు విడుదల చేసి ప్రభుత్వ వైద్యాన్ని పటిష్టం చేయకుండా ఆరోగ్యశ్రీని సమగ్రంగా అమలు చేయకుండా కొత్త పథకాన్ని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య హక్కు చట్టాన్ని తీసుకురావాలనీ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులలో ప్రజలకు ఉచితంగా వైద్యం లభించేలా చట్టం చేస్తే అది సమాజానికి ఉపయోగపడుతుందనీ బ్రిటన్‌తో సహా అనేక యూరోపియన్ దేశాల్లో ఉన్న ఉచిత ఆరోగ్య సేవలు ప్రతి పౌరునికి అందేలా చట్టం చేయాలని సిపిఎం కార్యదర్శి అప్పలనర్స డిమాండు చేశారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విఎన్ శ్రీనాథ్ శ్రీను ఘనంగా సత్కారం



పాడేరు, అక్టోబర్1, ప్రభాతవార్త

వాసవీ క్లబ్స్ 62వ వసంతాల్లోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విఎన్ శ్రీనాథ్ శ్రీను సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విఎన్ శ్రీనాథ్ శ్రీను మాట్లాడుతూ వాసవి మూవ్ మెంట్ 11 మంది సభ్యులతో ప్రారంభం అయినా వాసవీ క్లబ్స్ లక్ష మంది సభ్యులతో విస్తరించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. 62 వసంతాలు పూర్తి చేసుకుని 63వ వసంతంలోకి అడుగుపెడుతున్న వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీను అన్నారు. ఈ క్లబ్స్ అధ్వర్యంలో అనేక రకాల ఎన్నో పథకాలతో ప్రతి సంవత్సరం ఎన్నో కోట్ల రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక చేస్తుందన్నారు. వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు, ప్రతినిధులకు, సభ్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ విఎన్ శ్రీనాథ్ శ్రీను తెలియజేసారు.

## గిరిజన మోర్చా ఆధ్వర్యంలో వ్యర్థాల తొలగింపు



పాడేరు,అక్టోబర్1,ప్రభాతవార్త

భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ జన్మదిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి మురళి మోహన్ రాజు ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఆదివారం విఎంసి బీచ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీచ్‌లో వ్యర్థాలను నాయకులు తొలగించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యదర్శి మురళి మోహన్ రాజు, జిల్లా మహిళ, మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా క్లిన్‌నెన్ డ్రైవ్




పీఎం పాలెం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

స్వచ్ఛతా హీ సేవ 2023లో భాగంగా మెరైన్ అండ్ కోస్టల్ సర్వే డివిజన్, ఆపరేషన్స్ ఈస్ట్ కోస్ట్-2, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా విశాఖపట్నం, తొట్లకొండ, మంగ మారిపేట బీచ్‌లో ఉన్న శిలా తోరణం వద్ద క్లిన్‌నెన్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించింది. ఓపిఈసి-2, జిఎస్ఐ అధికారులు, సిబ్బంది, భీమిలి మున్సిపల్ కార్పొరేషన్ నుండి వాలంటీర్లు, సాధారణ ప్రజలతో సహా మొత్తం 150 మంది ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. స్వచ్ఛందంగా చేపట్టాల్సిన స్వచ్ఛ కార్యక్రమాల గురించి వాలంటీర్లకు వివరించారు. ముఖ్యఅతిథి ముస్తాక్ అహ్మద్, డైరెక్టర్, గనుల మంత్రిత్వ శాఖ సమక్షంలో కార్యక్రమం ప్రారంభమైంది. శిలా తోరణం పరిరక్షణకు సంబంధించి తీసుకోవలసిన నివారణ చర్యల గురించి, చెత్త రహిత జోన్‌గా మార్చడం గురించి సమావేశంలో ప్రసంగించారు. ఇతర విశిష్ట అతిథులు కె.రాము, భీమిలి మున్సిపల్ కార్పొరేషన్ జోనల్ కమిషనర్ బయోడిగ్రేడబుల్, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయడం ద్వారా వ్యవస్థీకృత పద్ధతిలో వ్యర్థాల తొలగింపు ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంగమారిపేట గ్రామ కార్పొరేటర్ డి.ఏడుకొండలరావు, భీమిలి మున్సిపల్ కార్పొరేషన్ శానిటరీ, హెల్త్ ఇన్‌స్పెక్టర్ శ్రీమహాలక్ష్మి నాయుడు పాల్గొన్నారు. ఓఈపిసి-2, జిఎస్ఎల్ విశాఖపట్నం అధికారులు, సిబ్బందికి బిదిషా గుప్తా, డిడిజి, ఓపిఈసి-2, నాయకత్వం వహించారు. డా.వి.అంబిలి, డైరెక్టర్, ఆఫీస్ హెడ్, శుభంకర్ దత్తా, డైరెక్టర్, విజయదుర్గా ఎన్.డైరెక్టర్, నిర్మల్య గోస్వామి, డైరెక్టర్ బిదిషా గుప్తా, డిడిజి, జిఎస్ఐ విశాఖపట్నం శిలా తోరణం ప్రాముఖ్యత, దాని పరిరక్షణకు ఈ సమయం ఆవశ్యకత గురించి సూచించారు. ఈ సందర్భంగా న్యాచురల్ ఆర్చ్‌లో ప్రజల సౌకర్యార్థం క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫలకాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 10గం.కు ప్రారంభమైన శ్రమదానం ఉదయం 11గం.కు విజయవంతంగా ముగిసింది. స్వచ్ఛత కార్యక్రమంలో తొట్లకొండ నుంచి శిలా తోరణం వరకు 1.5 కి.మీ. విస్తీర్ణంలో పాల్గొని, వివిధ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడిన శ్రమదానం వ్యవస్థీకృత పద్ధతిలో నిర్వహించారు. సాధారణ ప్రజానీకం, వాలంటీర్‌లతో పాటు, అక్కడ ఉన్న ఓపిఈసి-2, జిఎస్ఐ కార్యాలయంలోని ప్రతి సభ్యుడు శ్రమదానంలో హృదయపూర్వకంగా సహకరించారన్నారు. చెత్త మొత్తం బయోడిగ్రేడబుల్ బ్యాగుల్లో సేకరించారు. శుభ్రపరిచే కార్యకలాపం తర్వాత పేరుకుపోయిన చెత్తను భీమిలి మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయంతో క్రమపద్ధతిలో తొలగించారు.

### చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసిస్తూ.. మేము సైతం మీతో..

## మోకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు పూజలు



గొలుగొండ, అక్టోబర్ 1, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు నిరసిస్తూ టిడిపి నాయకులు మహిళలు భారీగా తరలివచ్చి లింగంపేట నూకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అధ్యక్షతన లింగంపేట మాజీ సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో నూకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించారు. తమ నాయకుడిని తక్షణం విడుదల చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా గుణపాఠం చెప్పాలంటూ నూకాలమ్మతల్లిని వేడుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కు చెల్లించారు. సైకోను రాష్ట్రం నుండి వెళ్లగొట్టేందుకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హత్యా రాజకీయా లను రాష్ట్రానికి అంటగట్టుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే విధంగా ప్రజలు టిడిపికి మద్దతు పలకాలని కోరారు. నేడు చంద్రబాబు నాయుడు అరెస్టు నిరసిస్తూ రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో నిరసన కార్యక్రమాలకు కొనసాగుతున్నాయని అన్నారు. ఇంతటి దుర్మార్గమైన పాలన మునుపేన్నడు ప్రజలు సవి చూడలేదని సైకో జగన్ పోయి సన్మార్గమైన మార్గం రావాలని ఒక్క టీడీపీ తోనే సాధ్యమని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి, గొర్లి సత్యనారాయణ, రమణ, సూరిబాబు గింజర్తి మాజీ సర్పంచ్ గడ్డం సత్యనారాయణ, టిడిపి కార్యకర్తలు మహిళలు తరలివచ్చి అమ్మవారికి మొక్కలు సమర్పించారు.

## సీతంలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్



మాధవధార, అక్టోబర్ 1, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌ను 29,30వ తేదిలలో రెండు రోజులు నిర్వహించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది భారతదేశంలోని వివిధ మంత్రిత్వ శాఖలు అందించిన 250 సమస్య ప్రకటనలకు పరిష్కారాలను అందిం చడానికి విద్యార్థులకు వేదికను అందించడానికి దేశవ్యా ప్తంగా ప్రారంభించిన కార్యక్రమం. ఈ అంతర్గత హ్యాక థాన్ ఐడియేషన్ అండ్ ఇన్నోవేషన్ కౌన్సిల్‌తో కలిసి సీతంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 30 బృందాలు పాల్గొన్నాయి. సనా ఇంజినీరింగ్ కళాశాల సి.ఇ.ఓ ఎం. రామారావు, సాంకేతిక సలహాదారుగా, స్టార్టప్ నిపుణుడు మత్తి నాగేశ్వరరావు, సమస్యలను అర్థం చేసుకోవడంలో, ఎంపిక చేయడంలో, పరిష్కారాలను అందించడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడం ద్వారా వారి సహాయాన్ని విద్యార్థులకు అందించారు. ఎంపికైన జట్లను జాతీయ స్థాయి పోటీలకు జ్యూరీ నామినేట్ చేస్తుందని కళాశాల డీన్ రీసెర్చ్ డా.వై.నరేంద్ర కుమార్ తెలియజేశారు.

## మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గంనకు అభినందనలు

### ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పల రామమోహనరావు



మదవధార, అక్టోబర్ 1, ప్రభాతవార్త

సమాజ అభివృద్ధిలో జర్నలిస్ట్‌ల పాత్ర కీలకమని ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పల రామమోహనరావు అన్నారు. ఇటీవల ఏర్పడిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను ఆదివారం నాడు స్థానిక మాధవధారలో గల అతని కార్యాలయంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గంను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు.

## సంఘ సేవకుడు శ్రీనివాసరాజుకి మహాత్మాగాంధీ ఫెలోషిప్ ప్రదానం



మాధవధార, అక్టోబర్1, ప్రభాతవార్త

గత 20ఏళ్లుగా సేవలందిస్తున్న సంఘ సేవకుడు చింతలపాటి శ్రీనివాసరాజును వాకర్స్ ఇంటర్నేషనల్ కేబినెట్ మహాత్మా గాంధీ ఫెలోషిప్ విశిష్ఠ పురాస్కారాన్ని అందించి సత్కరించిం ది. వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ అధ్యక్షతన మురళీనగర్, జయరామ ఫంక్షన్ హాల్లో ఆదివారం వాకర్స్ ఇంటర్నేషనల్ 4వ కేబినెట్ మీటింగ్ జరిగింది. కైలాసాపురం వాకర్స్ హెల్త్ క్లబ్ వ్యవస్థాపకునిగా నగరంలో అనేక ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ వాకర్స్ ఇంటర్నేషనల్ కో -ఆర్డినేటర్, జోనల్ చైర్మన్, చైర్‌పర్సన్, పబ్లిక్ రిలేషన్స్ తదితర పదవులను సమర్ధ వంతంగా నిర్వహించిన శ్రీనివాసరాజుని గౌరవించడం ఆనందనీయమన్నారు. శ్రీవారి సేవా వాలంటీర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక కో-ఆర్డినేటర్ గా పన్నెండు వేలకుపైగా శ్రీవారి సేవకులుగా తీర్చిదిద్దారని, ఇంటర్ నుండి పీజీ వరకు 2300 విద్యార్థులకు పైగా రాష్ట్ర ప్రభుత్వం, సామాజిక సేవా సంస్థ జనకులం ఫౌండేషన్ సహకారంతో స్కాలర్ షిప్స్ అందించడంలో శ్రీనివాస్ కృషి అద్వితీయమని, మాస్టర్ ఇ.కె.జనకులం, శ్రీవారి సేవాబృందం, గ్రేటర్ విశాఖసర్వోదయమండలి, విశాఖ వాలంటరీ వెల్ఫేర్ సొసైటీ తదితర సేవా సంస్థలకు సమన్వయకర్తగా,పలు స్వచ్ఛంద, ఆధ్యాత్మిక సేవా సంస్థల సమన్వయంతో సేవలందించడం శ్రీనివాస్ ప్రత్యేకత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్, బీచ్ క్లీనింగ్, ప్రముఖ హాస్పటల్స్ నేతృత్వంలో ఆరోగ్య అవగాహనా ర్యాలీలు, సదస్సులు, ఆధ్యాత్మిక, సామాజిక సేవా చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీనివాసరాజుని మహాత్మా గాంధీ ఫెలోషిప్‌తో తమసంస్థ గౌరవించడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. ఈ సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రసిడెంట్ డా.డి.డి.నాయుడు, సెక్రటరీజనరల్ శీలంఐజాక్, అడిషనల్ సెక్రటరీ జనరల్ ఆర్.సత్యనాథం, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉప్పలపాటి శుభ, డీజీఎలక్ట్ రంగారావు, పూర్వపు గవర్నర్స్ నందూరి రామకృష్ణ, చెక్కా అప్పారావు, వనితా వాకర్స్ అధ్యక్షులు ప్రభాశర్మ, పిఆర్ఓ విజయలక్ష్మి వాకర్స్ ఇంటర్నేషనల్ చైర్‌పర్సన్ వంశీ చింతలపాటి, కేబినెట్ టీం సిహెచ్.జ్యోతి, మహాలక్ష్మి, చదువుల సరస్వతి అలాగే మూడువందలకు పైగా వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొని అవార్డు గ్రహీత శ్రీనివాసరాజుకి తమ అభినందనలు తెలిపారు.

## నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం



నర్సీపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, కలుపు మొక్కలను తీసివేయడం, కళాశాల ఆవరణలో పరిశుభ్రతం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.కొండలరావు, ఎం.కృష్ణారావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5న జరుగు ఛలో స్టీల్ ప్లాంట్‌ను జయప్రదం చేయండి



నర్సీపట్నం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

5న జరుగు ఛలో స్టీల్ ప్లాంట్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు కోరారు. ఆదివారం ఈ బహిరంగ సభ పోస్టర్లను నర్సీపట్నం కృష్ణాబజారులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు సిపిఎం తలపెట్టిన ఉక్కు పరిరక్షణ బైకు యాత్ర సెప్టెంబర్ 20 నుండి ఉత్తరాంధ్ర జిల్లాలో జరిగిందన్నారు. ఈ యాత్ర ముగింపుగా ఈ నెల 5న స్టీల్‌ప్లాంట్ ముఖద్వారం కూర్మన్నపాలెం వద్ద భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ సభకు సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ముఖ్య వక్తగా హాజరై ప్రసంగిస్తారన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంవత్సర కాలంగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న స్టీల్ ప్లాంట్‌ను కాపాడేందుకు విద్యార్థులు, యువజనులు, కార్మికులు, ఉద్యోగులు కలిసిరావాలని కోరారు. రాష్ట్రానికి విభజన హామీలు, రైల్వే జోన్, ఉత్తరాంధ్ర సృజల స్రవంతిలను అమలుకు చేయకుండా బిజెపి అన్యాయం చేసిందన్నారు. వీటిని గాలికి వదిలేసి వైసిపి, టిడిపి పార్టీలు ఓటు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. కావున ప్రజలు ఈ వాస్తవాలను గ్రహించి మన రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై సిపిఎం చేస్తున్న పోరాటానికి కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.మరణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## యువ రైతులకు అవగాహన కల్పిస్తున్న వారహా.. రైతుల అభివృద్ధే గిరిజన మిత్రా లక్ష్యం



రంపచోడవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ పోలవరం గ్రామంలో వారాహ క్లమేట్ ఆగ్ ఆధ్వర్యంలో గిరిజన మిత్రా ద్వారా రైతులకు వాతావరణ మార్పులకోసం వ్యవసాయ అభివృద్ధి కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆగ్రో ఫారెస్ట్రీ ద్వారా గిరిజన వర్గాల చిన్న కారు రైతుల జీవిన ఉపాధిని కార్బన్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ ద్వారా మెరుగు పరచడం అభివృద్ధికి పెట్టుబడి అవసరం లేకుండా నమోదు చేసుకున్న రైతులందరికీ ఈ ప్రాజెక్ట్ అదనపు ఆదాయ వనరులుగా డబ్బు, మొక్కల రూపంలో ఉపయోగ పడుతుంది. ముఖ్యఅతిధిగా మండల అధ్యక్షురాలు బంధం శ్రీదేవి గిరిజన మిత్రా డా.ఉదయ్ శ్రీనివాస్ వారాహ టీమ్ లీడర్ శివకుమార్ సిబ్బంది అరవిందుకుమార్ కార్తిక్ ఆపన్న నాగేశ్వరవు లింగబాబు శివ బుల్లి దొర గిరిజన రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో హింసాత్మక పరిపాలన కొనసాగుతోంది



రంపచోడవరం, అక్టోబర్ 1, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం రంపచోడవరంలో తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు ఆది వారం నారా చంద్రబాబునాయు డు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే నారా చంద్రబాబు నాయుడునీ విడుదల చేయాలని బాబు కోసం మేము సైతం అంటూ మాజీ శాసనసభ్యులు టీడీపీ ఇన్‌చార్జి వంతల రాజేశ్వరి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా 19వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు పాల్గొని తేదేపా నాయకులకు, కార్యకర్తలకు దండలు వేసి దీక్షను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రేపు మన అధినేత నారా చంద్రబాబు నాయుడు శాంతియుత పోరాటానికి ప్రతీక అయిన మహాత్మాగాంధీ జయంతి రోజున రాజమండ్రి జైలులో దీక్ష చేపట్టనున్నారని నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలులో చేస్తున్న దీక్షకు మద్దతుగా నారా భువనేశ్వరి దీక్ష చేపట్టబోతున్నారని తెలిపారు. భువనేశ్వరి దీక్షకు సంఘీభావం తెలుపుతూ రేపు రంపచోడవరం తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయంలో శాంతియుత నిరసనలో ఉదయం 10 గంటల నుండి అందరూ రావాలని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ రంపచోడవరంలో జరుగుతున్న దీక్షశిభిరమునకు విచ్చేసి నిరాహార దీక్ష చేపట్టి మన నాయకుడికి మద్దతు తెలుపుదామని అన్నారు. అన్యాయాలు, అక్రమాలు రాష్ట్రంలో రాజ్యమేలుతున్నాయి. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, జర్తా వెంకట రమణారెడ్డి, పాము అర్జున్, ప్రధాన కార్యదర్శి పెంటపాటి అనంత మోహన్ మట్ట మెహర్ బాబా గౌడ్, వడ్డీ రాంబాబు, జెఎస్.నగేష్, అడబాల బాపిరాజు, గొర్లే సునీత, తైలం గంగాధరరావు, వై.నిరంజనీ దేవి, కారం సింహాచలం, తీగల ప్రభ, సీతంశెట్టి సీతారామ వెంకటరరత్తిరెడ్డి, కుంజం బాపన్న దొర, సిద్దా వెంకన్న దొర, పండా బాబి, కారం పోచమ్మ బండి రమణ,మడకం పండు దొర, సంకూరు పెంటమ్మ, చదువుల రామకృష్ణ, రమేష కోసు నాగన్న దొర, కొండ్ల పెద్ద కొండ రెడ్డి, బాబ్జీ, కారం రాఘవ, రామకృష్ణ, చిన్న బైరెడ్డి, బుచ్చిరాజు, సురేష్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షునిగా రాయిపల్లి రామారావు

మెంటాడ, అక్టోబర్ 1 ప్రభాతవార్త :



మండల వైఎస్సార్ సిపి నూతన అధ్యక్షుడిగా రాయిపల్లి రామారావు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నుకోవడం జరిగింది. అందరూ పదవులకు తీవ్రమైన పోటీ అ పదవుల పందేరంలో ఒక్కొక్కరిదీ ఒక్కోదారి కానీ చివరికి బరిలో నిలిచి గెలిచేది సమర్ధత విధేయత, అంకిత భావం మంచితనం సమన్వయం దీనిని నిజం చేసి చూపారు. అందరి ఆత్మీయుడు రాయిపల్లి రామారావు (రాము) ఆదర్శ గ్రామం ఇద్దనవలస ప్రస్థానం మొదలు పెట్టి ప్రజా సేవకై తొలిసారి పార్టీ జెండా పట్టే వైసిపి మండ యువనాయకుడిగా ఎదిగి ఆపై గ్రామ ప్రజల అభిమానంతో సర్పంచ్‌గా ఎన్నికై పార్టీలో సహచరులు సహృద్భావంతో పార్టీ పెద్దల ఆదరణతో నేడు మండల పార్టీ అధ్యక్షుడిగా నియమితుడై రాజకీయ అవనికపై లిఖించి అరుదైన గుర్తింపుగా పొందుకుని మండల ప్రజల అందరి అభిమానాన్ని చూరగొని పార్టీని మరింత అభివృద్ధి పథంలో నడపాలని ప్రజలు కోరుతున్నారు.

## చంద్రబాబును ఒకవైపే చూశావు రెండోవైపు చూస్తే మసైపోతావు :గొంప

శృంగవరపుకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త



చంద్రబాబును ఒకవైపే చూశావు రెండోవైపు చూస్తే మాడి మసైపోతావని సైకో సీఎం జగన్‌ను రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గొంపకృష్ణ హెచ్చరించారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనలు వ్యక్తం చేస్తూ ఎస్.కోటలోని ఆకులడిపో వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు కార్యక్రమం ఆదివారం 19వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో గొంపకృష్ణ పాల్గొని మాట్లాడుతూ నీతి నిజాయితీకి చంద్రబాబు మారుపేరని అలాంటి వ్యక్తిని అక్రమ కేసులు పెట్టి జైల్లో బందిస్తే నువ్వు హీరో అయిపోయావని సంబరపడకు సైకో జగన్ నీకు ముందుంది ముసళ్ల పండగని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేసి చాలా తప్పు చేశానని అతి త్వరలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని ఇది గుర్తు పెట్టుకోవాలని ఆయన తెలిపారు. చంద్రబాబు విడుదల జరిగేంతవరకు నిరసనలు రిలే నిరాహారదీక్షలు ఇంకా పెద్ద ఎత్తున కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్లమెంటు ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, నియోజకవర్గ టీడీపీ పార్టీ అధ్యక్షుడు, నియోజకవర్గ మహిళ అధ్యక్షుడు గుమ్మఇ భారతి, నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళ, తెలుగు యువత తదితరులు పాల్గొన్నారు.

## డీవీఎల్ స్కూల్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



శృంగవరపుకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త :

అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా సిబిఎస్ఈ బోర్డు ప్రకటించిన మేరకు ఏక్ తారీక్ ఏక్ గంట కార్యక్రమంలో భాగంగా మండలంలోని భవానీనగర్ డిపిఎల్ స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి, ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్ పర్యవేక్షణలో ఆదివారం ఎస్.కోటలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు కాంప్లెక్స్ ఆవరణలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. సిబిఎస్ఈ బోర్డు పిలుపు మేరకు డిపిఎల్ స్కూల్ యాజమాన్యం స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడంతో కేంద్ర విద్యాశాఖమంత్రి వీపీఎస్ కుమార్ ఈ మేరకు డీపీఎల్ స్కూల్ యాజమాన్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్, డీవీఎల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశా మేరకు అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం మండలంలోని బొడ్డవర సచివాలయ వద్ద ఎమ్మెల్సీ రఘురాజు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద కూడా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు.

## ఏజెన్సీలో కరువు సహాయక చర్యలు చేపట్టాలి : సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు

కురుపాం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ఏజెన్సీ గిరిజన గ్రామాల్లో వర్ష ప్రభావం సరిగ్గా లేక కొన్ని గ్రామాల్లో పూర్తిగా నాట్లు పడలేదని కరువు సహాయక చర్యలు ప్రభుత్వం చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గుజ్జువాయి పంచాయతీలో డి. బారామణి, కాలనీగూడ తదితర గిరిజన గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ష ప్రభావం సరిగ్గా లేక ఆకు మడులతో ఉడిపోయాయనని సుమారు వంద ఎకరాలు వరినాట్లు పడలేదని ప్రభుత్వ కరువు సహాయక చర్యలు చేపట్టి గిరిజనులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ఉదయపురం పంచాయతీలో గల జాకరగూడ, సంజువాయి, కాకితాడ, మొండెంఖల్ గల పంచాయతీలో గల ఇప్పవలస గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు గడగడపకు నిధులతో కొంత వరకు సిసి రోడ్డు ఇంకా చాలా వరకు రహదారులు శంకుస్థాపనలు జరిగాయి. కాని పనులు ఇంకా జరగలేదని ఆ పనులు చెప్పినట్లు ప్రజలు ఆరోపించారు. అధికారులు ప్రభుత్వం వెంటనే స్పందించిన గిరిజన గ్రామాల్లో అన్ని రహదారి పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు ఆరిక మన్మధరావు, ఎ.క్రిష్టారావు, శ్రీనివాస్, బి.శంకరరావు, కె.వైకుంఠం, మండంగి కృష్టారావు, రంగారావు, మండంగి ఇండియా వాను, బి.అనిల్ పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గజపతినగరం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. ఆదివారం ఉదయం మండలంలోని మువ్వన గ్రామంలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి తమ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి వారి స్పందన తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు పట్ల ప్రజల నుంచి మంచి స్పందన లభించిందంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పాలన సాగిస్తున్నదన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కోసం ఇంతలా పాటుపడిన దాఖలాలు లేవన్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపించే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, జడ్పీటీసీ గార తవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, వ్యవసాయ సలహామండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ఎం.వి.జి.ఆర్ ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ద్వారా స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం

విజయనగరం కలెక్టరేట్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ఆదేశాలతో ఎంవిజిఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ చింతలవలస గ్రామ ఎంపిపి పాఠశాలలో స్వచ్ఛతా హి సేవా (ఎస్.హెచ్.ఎస్) ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ఎన్.ఎస్.ఎస్ పి.ఒ ఎన్.షణ్ముఖరావు మాట్లాడుతూ పరిశుభ్రత ప్రాముఖ్యతపై చర్చించారు. రోడ్లపై చెత్త వేయకూడదని, నేను, నాకుటుంబ, నా ప్రాంతం, నా గ్రామం, నాపని ప్రదేశంలో పరిశుభ్రత కోసం తపన పడాలని చిన్న పిల్లలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతా ప్రతిజ్ఞలో పాల్గొనేలా పాఠశాల విద్యార్థులను, ఎన్.స్.ఎస్ వాలంటీర్లను ప్రోత్సహించారు. ఎంవిజిఆర్ ఎస్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాఠశాల విద్యార్థులందరికీ వ్యక్తిగత హ్యాండ్ వాష్, శానిటైజర్‌లను పంపిణీ చేశారు. ఈ ప్రచారంలో భాగంగా విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్.పి.ఒ, ఎన్.నస్.ఎస్ వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి పరిశుభ్రతపై చింతలవలస పరిసర వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పోగ్రాం ఆఫీసర్ ఎస్.షణ్ముఖరావు, ఎస్.వై.ఎఫ్‌సి కన్వీనర్ కె.ఎస్.ఎస్.రాజు, ఎస్.ఎస.ఎస్ వాలంటీర్లు, పాఠశాల ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## నిన్ను నమ్మం బాబు జగనన్నే మా భవిష్యత్ : డిప్యూటీ సీఎం

సాలూరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త



సాలూరు పట్టణ శివాలయం రోడ్డులో ఉన్న శ్రీ సీతారామ దర్మశాల కల్యాణ మండపంలో ఆదివారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర అధ్యక్షతన జగనన్న మా భవిష్యత్ నియోజకవర్గ వైఎస్సార్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో మేము నిన్ను నమ్మం బాబు జగననే ్న మా భవిష్యత్ అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అందించి దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా ప్రజలు జేజేలు పలుకుతున్నారని స్పష్టం చేశారు. అలాగే ఆరోగ్య సురక్ష పథకం పేదలకు ఆర్థికంగా ఎంతో భరోసా కల్పిస్తుందన్నారు. అందుకే నువ్వే కావాలి జగన్ నువ్వే రావాలి జగన్ అంటూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అక్క చెల్లమ్మలు, అవ్వ తాతలు అందరూ కోరుకుంటునానరని తెలియజేశారు. ఈ మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ జరజాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు, గిరి రఘు, రంగునాయుడు, శ్రీనివాస్‌నాయుడు, మండలాల వైసిపి అద్యక్షులు వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత జీవన విధానం కావాలి

పార్వతీపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



స్వచ్ఛత అందరి జీవన విధానంలో భాగం కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆకాంక్షించారు. స్వచ్ఛత హె సేవ కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం డాక్టర్ సన్యాసిరాజు స్మారక పురపాలక ఉద్యానవనంలో ఆదివారం శ్రమదానం నిర్వహించడం జరిగింది. ఉద్యానవనంలో చెత్తను శుభ్రం చేయడం, కాలువల పూడిక తీయడం కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పాల్గొన్నారు. ప్రహారీగోడలక రంగులు, చెట్టు చుట్టూ ఉన్న దిమ్మలకు సున్నం వేసి ఆహ్లాదకరంగా తయారు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ శ్రమదానం నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని తద్వారా మన పనులు సకాలంలో పూర్తి చేయగలమని అన్నారు. ఒక సంఘంగా ఏర్పడి శ్రమదానం చేయడం వల్ల మన పరిసరాల్లో ఉండే ఉద్యానవనాలు, బహిరంగ ప్రదేశాలు సామాజిక బాధ్యతగా శుభ్రం చేయవచ్చని తెలిపారు. శ్రమ గొప్పదనానిన (డిగ్నిటీ ఆఫ్ లేబర్) ప్రతీ ఒక్కరూ గుర్తించాలని అప్పుడే చేస్తున్న పని పట్ల చిన్న చూపు ఉండదని ఆయన పేర్కొన్నారు. చెత్తను ఇళ్ల బయట పడేయటం వల్ల రోజుల తరబడి నిల్వ ఉండి దోమలు, ఈగల వృద్దికి దోహదమవుతుంద న్నారు. తద్వారా వ్యాధులు విజృంభిస్తున్నాయన్నారు. ఇంటిని, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్వచ్ఛత హే సేవను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఒక్క రోజు కార్యక్రమంలా కాకుండా నిత్య జీవితంలో పరిశుభ్రత విధానాన్ని పాటించాలని పిలుపు నిచ్చారు. స్వచ్ఛత హే సేవ అనిన వర్గాల బాగస్వామ్యంతోనే సాధ్యమని ఆయన అన్నారు. అనంతరం ఉద్యానవనం నుంచి చర్చివీధి చివరి వరకు అధికారులు, సిబ్బందిత కలిసి సందర్శించి స్వయంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేసి కాలువల్లో పేరుకు పోయిన పూడికలను తొలగించి స్ఫూర్తిని, ప్రేరణను కల్పించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలంటూ భారత్‌మాతాకీ జై అని నినాదాలు చేశారు. ఉద్యానవనం ఆవరణలో ముగ్గులు పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ బోను గౌరీశ్వరి, రెడ్‌క్రాస్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, పురపాలక సంఘం కమీషనర్ జె.రామ అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు సీతానగరం మండలం పెదబోగిలి, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ గరుగుబిల్లి మండలం గొట్టివలస గ్రామంలో స్వచ్ఛత హె సేవ శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా అన్న సమారాధన కార్యక్రమం

గజపతినగరం, అక్టోబర్ 1 ప్రభాతవార్త



స్థానిక వినాయకుని కోవెల వద్ద ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. సుమారు 3,500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, శీరంరెడ్డి రామ్‌కుమార్ పాల్గొని భక్తులకు వడ్డన చేపట్టారు. అలాగే టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శివరామకృష్ణ, ఆ పార్టీ నాయకులు కూడా అన్న సమారాధాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకుని నిమజ్జనం అనంతరం ఈ అన్న సమారాధన కార్యక్రమం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది.

## మోత మోగించిన టీడీపీ కార్యకర్తలు



రామభద్రపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం రాత్రి మండల అధ్యక్షుడు కరణం బాస్కరరావు ఆధ్వర్యంలో ఈలలు, డప్పులతో కార్యకర్తలు చంద్రబాబుకు సంఘీభావం తెలిపారు. ఎటువంటి ఆధారం లేకుండా అరెస్టు చేయడం చాలా దారుణమైన విషయమని కడిగిన ముత్యంలా బయటకు చంద్రబాబు నాయకుడు వస్తారని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, తెలుగుదేశం నాయకులు వసంతల సన్యాసినాయుడు, పూడి రామినాయుడు, పెదిరెడ్ల మహేష్, వసంతల వెంకట్రావు, మజ్జి రమేష్, ఎంపిటసి సభ్యుడు తిరుపతినాయుడు, పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యం మెరుగుకి పరిశుభ్రతే కీలకం

గరివిడి, అక్టోబర్ 1 ప్రభాతవార్త

ప్రజారోగ్యం మెరుగుకి పరిశుభ్రతే కీలకమని ప్రతీ పౌరుడు పరిశుభ్రత పాటించి ఆరోగ్యవంతమైన సమాజానికి కృషి చేయాలని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సూచనలు మేరకు ఆదివారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణలో స్వచ్ఛతా హె పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న చిన్నశ్రీను పరిశు భ్రతపై పలు సూచనలు చేశారు. పరిశుభ్రతలో ప్రతీ ఒక్కరూ బాగస్వామ్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత స్వచ్ఛతాహె సేవ పై జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఆయ అనంతరం వైద్యశాల ప్రాంగణలో పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి జడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, ఉప సర్పంచ్ బెల్లాన శ్రీదేవి, వైకాపా నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే బొత్స

దత్తిరాజేరు, అక్టోబర్ 1 ప్రభాతవార్త



రక్తహీనత తక్కువ ఉన్నవారు లోప పోషణకు గురికాకుండా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్మమంలో భాగంగా అంగన్వాడి స్టాల్స్‌ను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షలో గర్భవంతులు, బాలింతలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు రక్తహీనత లోపు పోషణ నివారణకు మనం తినే ఆహారం కూరగాయలు ఆకుకూరలు పండ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని ప్రభుత్వం అందిస్తునన సరుకులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, సర్పంచ్ సుంకరి వెంకటరమణ, సూపర్‌వైజర్ ధనలక్ష్మి, తాత్కాలిక సూపర్‌వైజర్ అపర్ణ అంగన్వాడీలు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పార్టీ కార్యకర్తలు నిరసన

పాచిపెంట, అక్టోబర్ 1 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పాచిపెంట మండల కేసలి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసన రిలేదక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గ దేశం పార్టీ ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్‌లు సమక్షంలో గ్రామానికి చెందిన జన్ని కొండలరావు, వారి కుటుంబాలు గ్రామంలో ఉన్న మరో 20 కుటుంబాలు పార్టీ తెలుగుదేశం పార్టీ కండువాలు వేసుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జన్ని కొండలరావు, గతంలో వైఎసా ్సర్ పార్టీ కార్యకర్తగా పది సంవత్సరాలుగా ఉన్నప్పటికీ పార్టీపై వ్యతిరేకంతో తెలుగుదేశంపార్టీకి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం మండల పార్టీ అద్యక్షుడు పిన్నింటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పోలిట్‌బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇన్‌చార్జి సంధ్యారాణి మాట్లాడుతూ ఏ నేరం చేయకుండా ఎఫ్ఐఆర్ పేరు లేకపోయినప్పటికీ అధికారం ఉందనే అహంకారంతో నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేశారని ఈ విషయం ప్రజానీకమంతా గమనిస్తునానరని వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఆమె జోష్యం చెప్పారు. రాష్ట్రంలో వైఎస్సార్ పార్టీ వచ్చినప్పుడు నుంచి ప్రజలను భయభ్రంతాలకు గురిచేసి ప్రతిపక్షంగా ఉన్న తెలుగుదేశంపార్టీ వారిని ఎక్కడబడితే అక్కడ అక్రమ అరస్టులు చేస్తున్న విషయం ప్రజలకు తెలుసకుంటున్నారని ఎక్కడబడితే అక్కడ నిరసనలు స ్వచ్ఛందంగా చేస్తున్నారని ఆమె అన్నారు. అలాగే సాలూరు మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్ మాట్లాడుతూ రాబోయే 2024 ఎన్నికల్లో టీడీపీ పార్టీ గణ విజయం సాధిస్తుందన్నారు. మరో ఆరు నెలల ప్రజలు కళ్లమూసుకుంటే వచ్చే ఎనినకల్లో నారా చంద్రబాబునాయుడు సీఎం అవడం ఖాయమని ఆయన తెలిపారు. యువగళం పాదయాత్రలో లోకేష్‌బాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. జనసేన నాయకులు జి.జగదీశ్వరరావు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పిన్నింటి ఈశ్వరరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు డి. మోహనరావు, పాంచాలి సర్పంచ్ యుగంధర్ మాత్మూరు, మాజీ ఎంపిటిసి సభ్యుడు ఎం.సూర్యనారాయణ, మండల టీడీపీ నాయకులు కొరిపల్లి సురేష్, ఈదిబిల్లి తిరుపతి, గొరె ్ల సత్యంనాయుడు, సీనియర్ టీడీపీ నాయకులు పి.నరసింగరావు, ఆకుల శ్రీనివాసరావు, పెద్ద శ్రీనివాసరావు, పంట బాస్కరరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో అక్రమాలపై దర్యాప్తు చేపట్టండి

పాచిపెంట, అక్టోబర్ 1 ప్రబాతవార్త :



మండల కేంద్రమైన స్థానిక శివాలయం సమీపంలో నవర త్నాలలో భాగంగా పేదలందరికీ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణంలో జరిగిన అవకతవకలపై సమగ్ర దర్యాప్తు చేయాలని, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కోరాడ ఈశ్వరరావు, మంచాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను కొంతమంది అధికార పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారాలుగా మార్చుకుంటున్నారన్నారు. ప్రభుత్వం లబ్దిదారుడికి ఒక్కసెంటు చొప్పున కేటాయిస్తే, అధికార పార్టీ నాయకులు మాత్రం తన కుటుంబ సభ్యులకు, తన బినామీలకు రెండు నుంచి మూడు సెంట్లు ఆక్రమించుకుని దనవంతులు నివాసం ఉండే గృహాలు ఎలా ఉంటాయో అలా తీర్మానం చేపట్టారన్నారు. తక్షణమే ఈ అవినీతి అక్రమాలపై అధికారులు స్పందించి సమగ్ర దర్యాప్తు చేయాలని లేకుండా సీపీఎం రాష్ట్రస్థాయి నాయకులు దృష్టికి తీసుకెళ్ళి పోరాటం ఉధృతం చేస్తామన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## స్వచ్ఛత హె సేవ నిర్వహించిన ఉద్యోగులు

లక్కవరపుకోట, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ పరిసర ప్రాంతాలలో ఇన్‌చార్జి ఎంపిడిఒ జ్ఞానేశ్వరరావు ఆధ్వర్యంలో ఉద్యోగులు స్వచ్ఛత హె సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిన్సస్‌లో భాగంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు అక్టోబర్ 1 ఆదివారం జరిగిన ఈ కార ్యక్రమంలో భాగంగా ఎల్.కోట పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపిడిఒ ఆఫీసు వరకు ర్యాలీ నర్విహించి ఎంపిడిఒ ఆఫీసు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం, జడ్పీహైస్కూల్ రోడ్డుకు ఇరువైపుల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా పరిశుభ్రత ప్రాముఖ్యతను ఎంపిడిఒ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది ఎపిఎం వెలుగు అప్పలనాయుడు, మేజర్ పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులు ఉపాధి హామీ గ్రూప్ సభ్యులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## వృద్దులు సంక్షేమానికి కృషి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



వృద్దుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా కృషి చేస్తున్నామని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్దులు, సంఓమ్ర శాఖ సహాయ సంచాలకులు జగదీష్ అన్నారు. అంతర్జాతీయ వయో వృద్దుల దినోత్సవాన్ని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ వృద్దుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలను వివరించారు. ఈ ప్రత్యేక దినోత్సవాన్ని పురస్కరించుకుని వృద్దుల కోసం మూడు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వృద్దులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నామన్నారు. వీటి ద్వారా బస్సు చార్జిల్లో 20 శాతం రాయితీ పొందవచ్చునని చెప్పారు. ఆసుపత్రుల్లో పది శాతం పడకలను వృద్దులకు రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఆర్టీసీలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడమే కాకుండా, బ్యాంకుల్లో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద కూడా వృద్దలకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. ఆర్డీవోల ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్‌ను అమలు చేసి, వృద్దుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తుననట్లు తెలిపారు. వృద్దుల కోసం ప్రత్యేక హెల్పలైన్ నంబర్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఏడి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖాధికారి పి.ఎస్.వి లక్ష్మీనారాయణ, జిల్లా వయోజన వృద్దుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎస్.కుప్పూరావు, నాయకులు పెద్దింటి అప్పారావు, చదలవాడ ప్రసాద్ తదితరులతో బాబు, పెద్ద సంఖ్యలో సీనియర్ సీటిజన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంఆ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## బ్రహ్మణికి గణపతినీడి దంపతుల సంఘీభావం



విజయనగరం, కార్పొరేషన, అక్టోబర్ 1 ప్రభాతవార్త

తెలుగుదశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సతీమణి నారా బ్రహ్మణికి విజయనగరానికి చెందిన గణపతినీడీ శ్రీనివాసరావు దంపతులు సంఘీభావం తెలియజేశారు. విజయనగరం జిల్లా కేంద్రమైన 40 మంది మహిళలతో చంద్రబాబునాయుడుకు మద్దతుగా బస్సుయాత్ర నిర్వహించారు. విజయనగరం నుంచి రాజమండ్రికి చేరుకుని టీడీపీ క్యాంప్ ఆఫీసు వద్ద బ్రహ్మణిని కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టులను ఖండించి బ్రహ్మణికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి విజయనగరం పార్లమెంటు అద్యక్షురాలు కె.విమలరాణి, తెలుగు మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పత్తిగిల్లి సూర్యకుమారి, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి సి.హెచ్.సుహాసిని, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ రెడ్డి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్దులంటే అంత చులకనా!

### వయోవృద్దుల సమావేశానికి ప్రజాప్రతినిధుల డుమ్మా

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



జిల్లా కేంద్రమైన విజయనగరం కలెక్టరేట్‌లో ఆదివారం జరిగిన అంతర్జాతీయ వయోవృద్దుల దినోత్సవ సమావేశానికి ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టారు. సమావేశానికి హాజరు కావాలంటూ సంబందిత జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు వయోవృద్దులు సంక్షేమశాఖాధికారులు ఆహ్వానాలను పంపారు. అయినప్పటికీ ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం పట్ల పలువురు వయోవృద్దులు విస్మయం వ్యక్తం చేశారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడం చాలా బాధకరమని వారన్నారు. ప్రజాప్రతినిధులంటే చులకనగా చూడటం తగదని వారు చెప్పారు. కనీస పలకరించే నాధుడు లేకపోవడం బాధను కలిగించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత



### నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త

నగరంలోని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని గంటస్తంభం నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు నిర్మించిన రోడ్డును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే అనేక ప్రధాన రహదారులను విస్తరించి నిర్మిస్తున్నామని చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నేతృత్వంలో నగర సుందరీకరణకు పెద్దపీట వేశామని రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా నగరంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రధాన జంక్షన్లు అభివృద్ధి చేసి విద్యుత్ కాంతులతో శోభయమానంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించినట్లయితే నగరాన్ని ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.శ్రీనివాసరావు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, వైసిపి నగర అధ్యక్షుడు ఆశపు వేణు తదతరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుకు సంతకాలు సేకరణ

విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 1 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా మద్దతు తెలియజేస్తూ టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నగరంలోని మెయిన్ రోడ్డులో కరపత్రాలను పంపిణీ చేయడం కాకుండా పోస్టుకార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని ఆరోపించారు. అక్రమ అరెస్టుకు నిరసగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు స్వచ్ఛందంగా నిరసన తెలియజేస్తున్నా వైసిపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి క్యాడెట్లుకు పది రోజుల శిక్షణ..!

విజయనగరం, కలెక్టరేట్ అక్టోబర్ 1 ప్రభాతవార్త :

స్థానిక ఎమ్మార్ కాలేజీ బాయ్స్ హాస్టల్ విజయనగరంలో క్యాంప్ కమాండింగ్ కల్నల్ తపస్ మండల్,కమాండింగ్ ఆఫీసర్ 2ఎ-సిటిఆర్ ఎన్‌సిసి విశాఖపట్నం ఆధ్వర్యంలో సిఎటిసి-విని 23వ తేదీనుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఎన్‌సిసి క్యాడెట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని డిప్యూటీ కాంపు కమాండెంట్ లె.కల్నల్ పల్లవీవర్మ తెలిపారు.ఈ క్యాంపు గార్డ్ ఆనర్‌తో ప్రారంభమై తదుపరి క్యాంపు ఎన్‌సిసి ప్రాముఖ్యతను,దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని వారి పాత్ర సాంగత్యం,లౌకిక దృక్పథం,విధి పట్ల నిస్వార్థత,భక్తి,సాహస స్ఫూర్తిని పెంపొందిండంలో ఎన్‌సిసి పాత్రను వివరించారు. ఈ పది రోజుల క్యాంపులో టగ్ ఆఫ్‌వార్,టెంట్ పిచ్చింగ్,వాలీబాల్ పోటీలలో పాల్గొన్న క్యాడెట్లకు మెడల్స్,సర్టిఫికెట్లు ప్రదానం చేసారు.

2-10Pg 9cheli :Layout 1 1/1/02 5:54 AM Page 1



# బాల్యం నుంచే క్రాస్‌చెక్..



వేగంగా సాగే ప్రయాణంలో దారిలోని గతుకులేవీ పెద్దగా కనిపించవు. అదే దారిలో రెండోసారి వెళ్లినప్పుడు మాత్రం ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలుస్తాయి. అందుకే 'కొన్ని విషయాల్లో వెనక్కి తిరిగి చూసుకోవడం చాలా అవసరం' అంటుంటారు. అదే విధంగా పరీక్షలు రాసే పిల్లలు రాసిన సమాధానాల్ని ఒకసారి క్రాస్‌చెక్ చూసుకుంటే మంచిది. లేదంటే, అక్కడో తప్పు ఇక్కడో తప్పు తొర్లిపోయి మార్కులు తగ్గే అవకాశం ఉంది. ఎంత బాగా చదివిన పిల్లలైనా, ప్రశ్నపత్రం చూడగానే వేగంగా జవాబులు రాసుకుపోయే క్రమంలో చాలా తప్పులే దొర్లుతాయి. భావమే ప్రధానంగా రాసే వేగంలో అక్షరదోషాలు దొర్లడం సహజం. జవాబుల్లో ఎంత విషయం ఉన్నా, అక్షర దోషాలు మూల్యాంకనం చేసేవాళ్లను ఇబ్బంది పెడ తాయి. ఫలితంగా ఎంత కష్టపడి రాశానని అనుకున్న మార్కులు మాత్రం పడవు. తప్పు లు అంటే మరీ అంత పెద్ద తప్పులే కానవసరం లేదు. చిన్న చిన్న అక్షర దోషాలు కూడా మొత్తం అర్థాన్నే మార్చేస్తాయి. కొన్నిసార్లయితే ఒక ప్రశ్నకు రాయాల్సి న విషయం మరో ఆన్స ర్‌లోకి వచ్చి వాలిపోతుంది. కొంతమంది పిల్లలేమో నాలుగు ప్రశ్నలకు జవాబు రాయాల్సి ఉన్నా మూడిటికే రాసి ' అన్నీ రాసేశాం' అనుకుంటారు. ఇది మరీ నష్టదా యకం. అందువల్ల సమాధానాలన్నీ రాసిన తర్వాత మొత్తంగా ఒకసారి రీ చెక్ చేసుకోవడం మేలు. దానివల్ల తొలి విడతలో దొర్లిన తప్పులు మలివిడతలో దొరికిపోతాయి.

అయితే 'ఆన్సర్లన్నీ రాయడానికే టైమ్ సరిపోదు. ఇక క్రాస్ చెక్ చేసుకోవడం సాధ్యం? అన్న ప్రశ్నతలెత్తుతుంది. అలాంటప్పుడు పరీక్షల్లో 15 నిమిషాల ముందే ఆన్సర్స్ రాయడం పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవలి. ఈ ప్రణాళికను అమలు చేసే తొలి ప్రయత్నం కొంత కష్టమే అనిపించవచ్చు. కానీ, ఆ తర్వాత అదే అలవాటవుతుంది. ఒక్కో ప్రశ్నకు 5 నిమిషాల చొప్పున సమయాన్ని మిగుల్చుకోగలిగితే 15 నిమిషాలు సులభంగా మిగులుతాయి. అయితే కొంత ముందు నుంచే సాధన చేస్తే, వార్షిక పరీక్షల నాటికి ఆ విద్య బాగానే అబ్బుతుంది. ఎంత కష్టపడి చదివారు. పరీక్షల్లో ఎంత వేగంగా రాసారన్నదే కాదుగా! తప్పులు లేకుండా ఎంత చక్కగా రాసారన్నది కూడా ముఖ్యం! నిజానికి ఈ క్రాస్ చెక్ చేసువడం వల్ల చదవడంలో పడ్డ కష్టానికి తగ్గ మార్కులు లభిస్తాయి. పైగా ఈ ధోరణితో మునుముందు జీవితంలో కూడా ఎక్కువ తప్పులు దొర్లకుండ జాగ్రత్త పడగలుగుతారు. అందుకే బాల్యం నుంచే క్రాస్‌చెక్‌ను పిల్లలకు నేర్పించడం తల్లిదండ్రులు ఒక పనిగా పెట్టుకోవాలి. ❑

# పరుగు వెనుక పర్యావరణహితం !



**పెద్ద చదువు, మంచి ఉద్యోగం! తనకు పేరు, ఇంట్లోవాళ్లకి సౌకర్యం.. మరి సమాజాని కేంటి? ఇదే ఆలోచించారు గీతా బాలకృష్ణన్. యాభయ్యేళ్ల వయసులో వేల కిలోమీటర్లు పరుగుదీస్తున్నారు. ఆమె పరుగుతో ప్రజలకేం లాభమంటారా? అయితే ఆమె కథేంటో తెలుసుకుందాం...**

గీత... స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఈమెది కోల్‌కతా, మొదట్నుంచీ మంచి విద్యార్థి. దీంతో పెద్ద సంస్థల్లో ఉద్యోగ అవకాశాలొచ్చాయి. కానీ అవేమీ ఆవిడను ఆకర్షించలేక పోయాయి. దీంతో ఉద్యోగం కాదని 'ఆల్టర్నేటివ్ మెథడ్స్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్' కోర్సులో చేరారు. ఇది గీతకు బాగా నచ్చింది. ఓ ఎన్‌జిఓతో కలిసి తక్కువ ఖర్చు, పర్యావరణహిత పద్ధతుల్లో నిర్మాణాలు చేపట్టడం మొదలుపెట్టారు. అందరినీ ఈ బాటలో నడిపించాలని ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో నేతకారుల కష్టాలను చూసినావిడ 'ద్వారక' పేరుతో వారికి వృత్తి నైపుణ్యాలతోపాటు మార్కెటింగ్ అవకాశాలూ కల్పించారు.

**విద్యార్థుల కోసం......** ఏటా పెద్ద సంఖ్యలో విద్యార్థులు జాబ్ మార్కెట్‌లోకి వస్తున్నారు. కానీ ఉద్యోగాల్లో చేరేది కొందరే. పుస్తక పరిజ్ఞానానికీ, పరిశ్రమ అవసరాలకీ మధ్య అంతరమే ఇందుకు కారణ మని గ్రహించారు. గీత వాళ్లకోసం 2002లో 'ఎథోస్' ప్రారంభించారు. విద్యార్థులు ఆర్కిటెక్చరల్, ఇంజినీరింగ్ నిపుణులకు ఒకేచోటకి చేర్చే వేదిక ఇది. దీనిద్వారా విద్యార్థులకు వారి రంగాల్లో నూతన పోకడలు తెలుసు కోవడంతోపాటు, సందే హాలనూ తీర్చుకునే ఏర్పాటుచేశారు. తద్వారా చదువవ్వడంతోనే ఉద్యోగాల్లో కుదురుకునే వీలు కల్పించారు. స్టూడెంట్లకు పుస్తక పరిజ్ఞా నం మాత్రమే సరిపోవడం లేదని భావించిన ఆమె కొన్నేళ్లక్రితం 'ఎస్‌ఎడ్జ్' ప్రారంభించి.. నామ మాత్రపు ఫీజుతో నిపుణుల ఆధ్వర్యంలో కోర్సు లను అందిస్తున్నారు. ఆ కొద్ది మొత్తం కూడా డబ్బు కట్టామన్న బాధ్యత కోసమే అంటారామె.

**ఈ పరుగేంటి?** 2022.. 75వ స్వాతంత్ర్య వేడుకల రోజే ఎథోస్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకొంది. అప్పుడే కోల్‌కతా నుంచి ఢిల్లీకి పరుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు గీత. 53 ఏళ్ల వయసులో సాహసాలు అవసరమా అన్నారంతా. 'సాహసం, రికార్డుల కోసం కాదు. పల్లెలకు వెళ్లండి. ఏ కాలమైనా హాయిగా, ప్రశాంతంగా అనిపిస్తుంది. ఇప్పటికీ సంప్రదాయ పద్ధతిలో కట్టే నిర్మాణాలూ అందుకు కొంత కారణమే. అభివృద్ధి పేరుతో సంబంర పడుతున్నాం కానీ సగం కాలుష్యానికి నిర్మాణ రంగమూ ఓ కారణం. అందుకే పర్యావరణ సమస్యలు, సామాజిక మార్పుతోపాటు డిజైనింగ్‌లో మార్పుల కారణంగా దేశంలో ఎలాంటి మార్పుల తేవచ్చో అవగాహన కల్పించాలనుకున్నా. అంటారీమె. గత ఏడాది 1700 కి.మీ. పరుగుతీసిన ఆమె తాజాగా భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య 306 కి.మీ. పరుగుదీశారు. ఇరుదేశాల మధ్య సంప్రదాయ కట్టడాలు, వాటి ప్రత్యేకతలపై అవగాహన కల్పించడం దీని వెనుక ఉద్దేశమట. అవసరాలకు తగ్గ నిర్మాణాలు చేసే శక్తి ఇంజినీర్లు, ఆర్కిటెక్చర్లకు ఉంటుంది. సమానత్వం, ప్రజల అవసరాలతో పాటు సస్టెయినబిలిటీకీ ప్రాధాన్యమివ్వాలన్న సందేశాన్ని మోసుకెళుతున్నా నంటున్నారు గీత. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# మీ గురించి మీకు శ్రద్ధ అవసరం

**కుటుంబ సభ్యుల నుంచి కొంచెం ప్రేమ, కాస్త గౌరవం.. మహిళలు ఆశించేవి ఇవే కదా! మరి మీ సంగతేంటి? మీపై మీకు ప్రేమ, గౌరవం ఉన్నాయా? ముందు మన గురించి మనం శ్రద్ధ తీసుకోవాలి.**



అప్పుడే సంతోషంగా సాగగలమంటున్నారు మానసిక నిపుణులు.

- మీకు మంచి అనిపించింది చేయండి. ప్రతిదీ ఇతరులు ఆమోదించాలని ఆశించొద్దు. అన్నీ అందరికీ నచ్చాలని లేదు. అంతమాత్రాన మీ ఇష్టాలను వదిలేసుకోవడం న్యాయం కాదు గదా! మీ కోసం మీరు కొంత సమయం కేటాయించు కోండి. అలాగే మీ ఆరోగ్యాన్నీ మీరే చూసు కోవాలి. ఇంటి పనులతోనే అలుపొచ్చే సింది. ఇక వ్యాయామం ఏం చేస్తానులే అనుకోవద్దు. రోజులో కొంతసేపైనా వ్యాయామం చేయండి.
- పనుల ఒత్తిడితో అలసటగా అనిపిస్తే కాసేపు పక్కన పెట్టేసి నచ్చిన సినిమానో, కార్యక్రమమో చూడండి. సేదతీరినట్ల వుతుంది. ఎన్ని పనులున్నా కాసేపు ఏకాంతంగా గడపండి. మీ గురించి మీరు విశ్లేషించుకోండి. మీ వల్ల ఏదైనా పొరపాటు జరిగి వ్యధ చెందినా అవ తలి వారికి కారణం వివరించి, మరోసారి జాగ్రత్తగా ఉండండి, సరిపోతుంది.
- బంధువులను కలవడం, దూర ప్రాంతాలకు వెళ్లడం లాంటి కోరికలను సంవత్సరాల తరబడి వాయిదా వేయొద్దు. అలాంటివి జీవితంలో నిరాసక్తతని తప్పించి ఉత్తేజాన్ని నింపుతాయి. 4. వారానికోసారి అయినా మీకు తెలిసిన ఆటలు ఆడండి. నైపుణ్యాలు లేవని వెనకడుగు వేయొద్దు. ఒలింపిక్స్‌లో పోటీ ఏం పడట్లేదుగా! ప్రయత్నిం చండి. సరదాగా ఉంటుంది. అలాగే.. ఎప్పుడూ ఏ విషయం లోనూ ఇతరు లతో పోల్చుకోకండి. మీకు మీరే పోటీ, మీకు మీరే సాటి! అది గుర్తుంచుకోండి. సగం నిరాశ దూరమవు తుంది. ❑

# పండ్లా.. పళ్లాలా ?

స్నాక్స్, చిరుతిళ్లతో అనేక ప్రయోగాలు చేస్తాం. మరి ఎప్పుడూ ఒకే రకం ప్లేట్ల లో ఎందుకు తినాలి? డిజైనర్ రకాలని ఎందుకు ప్రయత్నించకూడదు? ఓసారి వీటిని చూడండి. భలే ఉన్నాయి కదా? పిల్లలు కూడా ఇష్టంగా కాదనకుండా తినేస్తారు వీటిలో వడ్డిస్తే?ాా కదూ !




















# కళ్లకి ఏ క్రీమ్?



**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**

- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుం టుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగక పోవడం వంటివి కళ్లు ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సి న తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్స హిస్తుంది. ❑

# వంటగదే బ్యూటీపార్లర్



మేని మెరుపును సొంతం చేసుకోవడానికి మీరు చేయని ప్రయత్నమంటూ లేదా? జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడానికి రకరకాల సబ్బులు వాడుతున్నారా? మొటిమల్ని నివారించుకోవడానికి పలు రకాల క్రీమ్‌లు రాసుకుంటున్నారా? అయితే మీ వంట గదినే బ్యూటీపార్లర్‌లా మార్చుకుంటే ఈ సమస్యలన్నింటినీ ఇట్టే అధిగమించవచ్చు. అవును.. వంటగదిలో లభించే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన ఫేస్‌ప్యాక్స్ వాడితే ఇలాంటి చర్మ సమస్యలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటంటే..

**గుమ్మడితో గుబాళించే అందం..**



**కావల్సినవి:** బాగా పండిన గుమ్మడి పండు గుజ్జు-2 చెంచాలు తేనె-అరచెచా, పాలు - అర చెంచా, దాల్చిన చెక్క పొడి- పావు చెంచా.

**తయారీ :** ముందుగా గుమ్మడి పండు గుజ్జును ఒక పాత్రలో తీసుకోవాలి. దీనిలో తేనె, పాలు దాల్చిన చెక్క, పొడి వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా...** ముందుగా ముఖాన్ని శుభ్రపరచుకొని కొద్దిసేపు ఆరనివ్వాలి. తర్వాత తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 15 నుంచి 20 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకొని మెత్తటి గుడ్డతో తుడుచుకోవాలి. ఈ విధంగా 15 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే మీ ముఖం కాంతివంతమవుతుంది. గుమ్మడి పండులో విటమిన్'ఎ' ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కంటికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖంపై మొటిమలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**ఈస్ట్ పౌడర్‌తో ఇలా...** కావాల్సినవి : కోడిగుడ్డు - ఒకటి, ఈస్ట్ పౌడర్-రెండు చెంచాలు, కలబంద గుజ్జు-ఒక చెంచా.

**తయారీ :** ముందుగా కోడిగుడ్డు తెల్లసొనను ఒక పాత్రలో తీసుకోవాలి. దానిలో ఈస్ట్ పౌడర్, కలబంద గుజ్జు వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా ...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఓ అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది.

**ఓట్స్‌తో...** కావాల్సినవి : ఓట్స్ - ఒక చెంచా, మీగడ లేని పెరుగు-మూడు చెంచాలు, తేనె-ఒక చెంచా.



**తయారీ :** మెత్తగా పొడి చేసిన ఓట్స్‌లో పెరుగు, తేనె వేసి ముద్దగా అయ్యేంత వరకు బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా!...** ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఈ ఫేషియల్ వల్ల చర్మానికి మృదుత్వం, తాజాదనం వస్తాయి.

**కోడిగుడ్డుతో కోమలంగా...** కావాల్సినవి : కోడి గుడ్డు-ఒకటి, నిమ్మరసం-ఒక చెంచా, పెరుగు-ఒక చెంచా,



**తయారీ :** ముందుగా కోడిగుడ్డులోని తెల్ల సొనను వేరు చేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి. దీనిలో నిమ్మరసం, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా...** ముందుగా తయారు చేసి పెట్టుకున్ని మిశ్రమాన్ని ముఖానికి పట్టించి దాదాపు 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కనీసం వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ చర్మంపై ఉండే జిడ్డు తొలగిపోయి కోమలంగా తయారవుతుంది. ❑

# గుమ్మానికి మామిడాకులెందుకు ?

**ఆధ్యాత్మికం**

**మామిడి, రావి, జువ్వి, మర్రి, ఉత్తరేణి-** ఆకులను పంచపల్లవాలం టారు. వీటిని శుభ కార్యాల్లో ఉపయోగిస్తారు. తోరణాలుగా మాత్రం మామిడాకులనే వినియోగిస్తారు. పండుగలు, వేడుకలు, వివాహాది సమయాల్లో గుమ్మానికి మామిడాకులను కట్టడం శుభ సూచకంగా వస్తున్న సంప్రదాయం. పూజా కలశంలోనూ మామిడాకులను ఉపయోగిస్తాం. రామాయణ, భారతాల్లో ప్రస్తావించిన దాన్ని బట్టి మామిడి ప్రేమ, సంపద, సంతానాభివృద్ధికి సంకేతం. మామిడాకు ల్లోంచి విడుదలయ్యే ప్రాణ వాయువు వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. ఎక్కువమంది గూమిగూడినప్పుడు ఎందురయ్యే మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. గుమ్మాలకు మామిడాకులను తోరణాలుగా కట్టడం వలన పరిసరాల్లోని గాలి పరిశుభ్రమై ప్రాణవాయువు శాతం పెరుగు తుంది. మామిడా కుల్లో లక్ష్మీదేవి కొలువై ఉండటాన ఆర్థిక సమస్యలు తలెత్తవు. వాకిట్లో అలంకరించిన మామిడి తోరణం వల్ల దుష్టశక్తులు నశించి సానుకూల శక్తి పెరుగుతుంది. తద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని పెద్దలు చెబుతారు. ❑



# బాల్యం నుంచే క్రాస్‌చెక్..



వేగంగా సాగే ప్రయాణంలో దారిలోని గతుకులేవీ పెద్దగా కనిపించవు. అదే దారిలో రెండోసారి వెళ్లినప్పుడు మాత్రం ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలుస్తాయి. అందుకే 'కొన్ని విషయాల్లో వెనక్కి తిరిగి చూసుకోవడం చాలా అవసరం' అంటుంటారు. అదే విధంగా పరీక్షలు రాసే పిల్లలు రాసిన సమాధానాల్ని ఒకసారి క్రాస్‌చెక్ చూసుకుంటే మంచిది. లేదంటే, అక్కడో తప్పు ఇక్కడో తప్పు తొర్లిపోయి మార్కులు తగ్గే అవకాశం ఉంది. ఎంత బాగా చదివిన పిల్లలైనా, ప్రశ్నపత్రం చూడగానే వేగంగా జవాబులు రాసుకుపోయే క్రమంలో చాలా తప్పులే దొర్లుతాయి. భావమే ప్రధానంగా రాసే వేగంలో అక్షరదోషాలు దొర్లడం సహజం. జవాబుల్లో ఎంత విషయం ఉన్నా, అక్షర దోషాలు మూల్యాంకనం చేసేవాళ్లను ఇబ్బంది పెడ తాయి. ఫలితంగా ఎంత కష్టపడి రాశానని అనుకున్న మార్కులు మాత్రం పడవు. తప్పు లు అంటే మరీ అంత పెద్ద తప్పులే కానవసరం లేదు. చిన్న చిన్న అక్షర దోషాలు కూడా మొత్తం అర్థాన్నే మార్చేస్తాయి. కొన్నిసార్లయితే ఒక ప్రశ్నకు రాయాల్సిన విషయం మరో ఆన్సర్‌లోకి వచ్చి వాలిపోతుంది. కొంతమంది పిల్లలేమో నాలుగు ప్రశ్నలకు జవాబు రాయాల్సి ఉన్నా మూడిటికే రాసి 'అన్నీ రాసేశాం' అనుకుంటారు. ఇది మరీ నష్టదా యకం. అందువల్ల సమాధానాలన్నీ రాసిన తర్వాత మొత్తంగా ఒకసారి రీ చెక్ చేసుకోవడం మేలు. దానివల్ల తొలి విడతలో దొర్లిన తప్పులు మలివిడతలో దొరికిపోతాయి.

అయితే 'ఆన్సర్లన్నీ రాయడానికే టైమ్ సరిపోదు. ఇక క్రాస్ చెక్ చేసుకోవడం సాధ్యం? అన్న ప్రశ్నతలెత్తుతుంది. అలాంటప్పుడు పరీక్షల్లో 15 నిమిషాల ముందే ఆన్సర్స్ రాయడం పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవలి. ఈ ప్రణాళికను అమలు చేసే తొలి ప్రయత్నం కొంత కష్టమే అనిపించవచ్చు. కానీ, ఆ తర్వాత అదే అలవాటవుతుంది. ఒక్కో ప్రశ్నకు 5 నిమిషాల చొప్పున సమయాన్ని మిగుల్చుకోగలిగితే 15 నిమిషాలు సులభంగా మిగులుతాయి. అయితే కొంత ముందు నుంచే సాధన చేస్తే, వార్షిక పరీక్షల నాటికి ఆ విద్య బాగానే అబ్బుతుంది. ఎంత కష్టపడి చదివారు. పరీక్షల్లో ఎంత వేగంగా రాసారన్నదే కాదుగా! తప్పులు లేకుండా ఎంత చక్కగా రాసారన్నది కూడా ముఖ్యం! నిజానికి ఈ క్రాస్ చెక్ చేసువడం వల్ల చదవడంలో పడ్డ కష్టానికి తగ్గ మార్కులు లభిస్తాయి. పైగా ఈ ధోరణితో మునుముందు జీవితంలో కూడా ఎక్కువ తప్పులు దొర్లకుండ జాగ్రత్త పడగలుగుతారు. అందుకే బాల్యం నుంచే క్రాస్‌చెక్‌ను పిల్లలకు నేర్పించడం తల్లిదండ్రులు ఒక పనిగా పెట్టుకోవాలి. ❑

# పరుగు వెనుక పర్యావరణహితం !



**పెద్ద చదువు, మంచి ఉద్యోగం! తనకు పేరు, ఇంట్లోవాళ్లకి సౌకర్యం.. మరి సమాజానికేంటి? ఇదే ఆలోచించారు గీతా బాలకృష్ణన్. యాభయ్యేళ్ల వయసులో వేల కిలోమీటర్లు పరుగుదీస్తున్నారు. ఆమె పరుగుతో ప్రజలకేం లాభమంటారా? అయితే ఆమె కథేంటో తెలుసుకుందాం...**

గీత... స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఈమెది కోల్‌కతా, మొదట్నుంచీ మంచి విద్యార్థి. దీంతో పెద్ద సంస్థల్లో ఉద్యోగ అవకాశాలొచ్చాయి. కానీ అవేమీ ఆవిడను ఆకర్షించలేక పోయాయి. దీంతో ఉద్యోగం కాదని 'ఆల్టర్నేటివ్ మెథడ్స్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్' కోర్సులో చేరారు. ఇది గీతకు బాగా నచ్చింది. ఓ ఎన్‌జిఓతో కలిసి తక్కువ ఖర్చు, పర్యావరణహిత పద్ధతుల్లో నిర్మాణాలు చేపట్టడం మొదలుపెట్టారు. అందరినీ ఈ బాటలో నడిపించాలని ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో నేతకారుల కష్టాలను చూసినావిడ 'ద్వారక' పేరుతో వారికి వృత్తి నైపుణ్యాలతోపాటు మార్కెటింగ్ అవకాశాలూ కల్పించారు.

**విద్యార్థుల కోసం......** ఏటా పెద్ద సంఖ్యలో విద్యార్థులు జాబ్ మార్కెట్‌లోకి వస్తున్నారు. కానీ ఉద్యోగాల్లో చేరేది కొందరే. పుస్తక పరిజ్ఞానానికీ, పరిశ్రమ అవసరాలకీ మధ్య అంతరమే ఇందుకు కారణమని గ్రహించారు. గీత వాళ్లకోసం 2002లో 'ఎథోస్' ప్రారంభించారు. విద్యార్థులు ఆర్కిటెక్చరల్, ఇంజనీరింగ్ నిపుణులకు ఒకేచోటికి చేర్చే వేదిక ఇది. దీనిద్వారా విద్యార్థులకు వారి రంగాల్లో నూతన పోకడలు తెలుసుకోవడంతోపాటు, సందేహాలనూ తీర్చుకునే ఏర్పాటుచేశారు. తద్వారా చదువవ్వడంతోనే ఉద్యోగాల్లో కుదురుకునే వీలు కల్పించారు. స్టూడెంట్లకు పుస్తక పరిజ్ఞానం మాత్రమే సరిపోవడం లేదని భావించిన ఆమె కొన్నేళ్లక్రితం 'ఏస్‌ఎడ్జ్' ప్రారంభించి.. నామ మాత్రపు ఫీజుతో నిపుణుల ఆధ్వర్యంలో కోర్సులను అందిస్తున్నారు. ఆ కొద్ది మొత్తం కూడా డబ్బు కట్టామన్న బాధ్యత కోసమే అంటారామె.

**ఈ పరుగేంటి?** 2022.. 75వ స్వాతంత్ర్య వేడుకల రోజే ఎథోస్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకొంది. అప్పుడే కోల్‌కతా నుంచి ఢిల్లీకి పరుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు గీత. 53 ఏళ్ల వయసులో సాహసాలు అవసరమా అన్నారంతా. 'సాహసం, రికార్డుల కోసం కాదు. పల్లెలకు వెళ్లండి. ఏ కాలమైనా హాయిగా, ప్రశాంతంగా అనిపిస్తుంది. ఇప్పటికీ సంప్రదాయ పద్ధతిలో కట్టే నిర్మాణాలూ అందుకు కొంత కారణమే. అభివృద్ధి పేరుతో సంబరపడుతున్నాం కానీ సగం కాలుష్యానికి నిర్మాణ రంగమూ ఓ కారణం. అందుకే పర్యావరణ సమస్యలు, సామాజిక మార్పుతోపాటు డిజైనింగ్‌లో మార్పుల కారణంగా దేశంలో ఎలాంటి మార్పుల తేవచ్చో అవగాహన కల్పించాలనుకున్నా. అంటారీమె. గత ఏడాది 1700 కి.మీ. పరుగుతీసిన ఆమె తాజాగా భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య 306 కి.మీ. పరుగుదీశారు. ఇరుదేశాల మధ్య సంప్రదాయ కట్టడాలు, వాటి ప్రత్యేకతలపై అవగాహన కల్పించడం దీని వెనుక ఉద్దేశమట. అవసరాలకు తగ్గ నిర్మాణాలు చేసే శక్తి ఇంజినీర్లు, ఆర్కిటెక్చర్లకు ఉంటుంది. సమానత్వం, ప్రజల అవసరాలతో పాటు సస్టైయినబిలిటీకీ ప్రాధాన్యమివ్వాలన్న సందేశాన్ని మోసుకెళుతున్నా నంటున్నారు గీత. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# మీ గురించి మీకు శ్రద్ధ అవసరం

**కుటుంబ సభ్యుల నుంచి కొంచెం ప్రేమ, కాస్త గౌరవం.. మహిళలు ఆశించేవి ఇవే కదా! మరి మీ సంగతేంటి? మీపై మీకు ప్రేమ, గౌరవం ఉన్నాయా? ముందు మన గురించి మనం శ్రద్ధ తీసుకోవాలి.**



అప్పుడే సంతోషంగా సాగగలమంటున్నారు మానసిక నిపుణులు.

- మీకు మంచి అనిపించింది చేయండి. ప్రతిదీ ఇతరులు ఆమోదించాలని ఆశించొద్దు. అన్నీ అందరికీ నచ్చాలని లేదు. అంతమాత్రాన మీ ఇష్టాలను వదిలేసుకోవడం న్యాయం కాదు గదా! మీ కోసం మీరు కొంత సమయం కేటాయించు కోండి. అలాగే మీ ఆరోగ్యాన్నీ మీరే చూసు కోవాలి. ఇంటి పనులతోనే అలుపొచ్చే సింది. ఇక వ్యాయామం ఏం చేస్తాంలే అనుకోవద్దు. రోజులో కొంతసేపైనా వ్యాయామం చేయండి.
- పనుల ఒత్తిడితో అలసటగా అనిపిస్తే కాసేపు పక్కన పెట్టేసి నచ్చిన సినిమానో, కార్యక్రమమో చూడండి. సేదతీరినట్ల వుతుంది. ఎన్ని పనులున్నా కాసేపు ఏకాంతంగా గడపండి. మీ గురించి మీరు విశ్లేషించుకోండి. మీ వల్ల ఏదైనా పొరపాటు జరిగి వ్యథ చెందినా అవ తలి వారికి కారణం వివరించి, మరోసారి జాగ్రత్తగా ఉండండి, సరిపోతుంది.
- బంధువులను కలవడం, దూర ప్రాంతాలకు వెళ్లడం లాంటి కోరికలను సంవత్సరాల తరబడి వాయిదా వేయొద్దు. అలాంటివి జీవితంలో నిరాసక్తతని తప్పించి ఉత్తేజాన్ని నింపుతాయి. 4. వారానికోసారి అయినా మీకు తెలిసిన ఆటలు ఆడండి. నైపుణ్యాలు లేవని వెనకడుగు వేయొద్దు. ఒలింపిక్స్‌లో పోటీ ఏం పడట్లేదుగా! ప్రయత్నిం చండి. సరదాగా ఉంటుంది. అలాగే.. ఎప్పుడూ ఏ విషయం లోనూ ఇతరు లతో పోల్చుకోకండి. మీకు మీరే పోటీ, మీకు మీరే సాటి! అది గుర్తుంచుకోండి. సగం నిరాశ దూరమవు తుంది. ❑





# పండ్లా.. పళ్లాలా ?


స్నాక్స్, చిరుతిళ్లతో అనేక ప్రయోగాలు చేస్తాం. మరి ఎప్పుడూ ఒకే రకం ప్లేట్ల లో ఎందుకు తినాలి? డిజైనర్ రకాలని ఎందుకు ప్రయత్నించకూడదు? ఓసారి వీటిని చూడండి. భలే ఉన్నాయి కదా? పిల్లలు కూడా ఇష్టంగా కాదనకుండా తినేస్తారు వీటిలో వడ్డిస్తే?ా కదూ !













# కళ్లకి ఏ క్రీమ్?

**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**



- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుం టుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగక పోవడం వంటివి కళ్ల ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారితమైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ❑

# గుమ్మానికి మామిడాకులెందుకు ?

**మామిడి, రావి, జువ్వి, మర్రి, ఉత్తరేణి-** ఆకులను పంచపల్లవాలంటారు. వీటిని శుభ కార్యాల్లో ఉపయోగిస్తారు. తోరణాలుగా మాత్రం మామిడాకులనే వినియోగిస్తారు. పండుగలు, వేడుకలు, వివాహాది సమయాల్లో గుమ్మానికి మామిడాకులను కట్టడం శుభ సూచకంగా వస్తున్న సంప్రదాయం. పూజా కలశంలోనూ మామిడాకులను ఉపయోగిస్తాం. రామాయణ, భారతాల్లో ప్రస్తావించిన దాన్ని బట్టి మామిడి ప్రేమ, సంపద, సంతానాభివృద్ధికి సంకేతం. మామిడాకుల్లోంచి విడుదలయ్యే ప్రాణ వాయువు వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. ఎక్కువమంది గూమిగూడినప్పుడు ఎందురయ్యే మానిసక ఒత్తిడిని తగ్గిస్తుంది. గుమ్మాలకు మామిడాకులను తోరణాలుగా కట్టడం వలన పరిసరాల్లోని గాలి పరిశుభ్రమై ప్రాణవాయువు శాతం పెరుగు తుంది. మామిడాకుల్లో లక్ష్మీదేవి కొలువై ఉండటాన ఆర్థిక సమస్యలు తలెత్తవు. వాకిట్లో అలంకరించిన మామిడి తోరణం వల్ల దుష్టశక్తులు నశించి సానుకూల శక్తి పెరుగుతుంది. తద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని పెద్దలు చెబుతారు. ❑



ఆధ్యాత్మికం

# వంటగదే బ్యూటీపార్లర్



**మేని మెరుపును సొంతం చేసుకోవడానికి మీరు చేయని ప్రయత్నమంటూ లేదా? జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడానికి రకరకాల సబ్బులు వాడుతున్నారా? మొటిమల్ని నివారించుకోవడానికి పలు రకాల క్రీమ్‌లు రాసుకుంటున్నారా? అయితే మీ వంట గదినే బ్యూటీపార్లర్‌లా మార్చుకుంటే ఈ సమస్యలన్నింటినీ ఇట్టే అధిగమించవచ్చు. అవును.. వంటగదిలో లభించే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన ఫేస్‌ప్యాక్స్ వాడితే ఇలాంటి చర్మ సమస్యలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటంటే..**

**గుమ్మడితో గుబాళించే అందం..**



**కావల్సినవి:** బాగా పండిన గుమ్మడి పండు గుజ్జు-2 చెంచాలు తేనె-అరచెచా, పాలు - అర చెంచా, దాల్చిన చెక్క పొడి- పావు చెంచా.

**తయారీ :** ముందుగా గుమ్మడి పండు గుజ్జును ఒక పాత్రలో తీసుకోవాలి. దీనిలో తేనె, పాలు దాల్చిన చెక్క, పొడి వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా...** ముందుగా ముఖాన్ని శుభ్రపరచుకొని కొద్దిసేపు ఆరనివ్వాలి. తర్వాత తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 15 నుంచి 20 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకొని మెత్తటి గుడ్డతో తుడుచుకోవాలి. ఈ విధంగా 15 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే మీ ముఖం కాంతివంతమవుతుంది. గుమ్మడి పండులో విటమిన్'ఎ' ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కంటికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖంపై మొటిమలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**ఈస్ట్ ఫౌడర్‌తో ఇలా...** కావాల్సినవి : కోడిగుడ్డు - ఒకటి, ఈస్ట్ పౌడర్- రెండు చెంచాలు, కలబంద గుజ్జు-ఒక చెంచా.

**తయారీ :** ముందుగా కోడిగుడ్డు తెల్లసొనను ఒక పాత్రలో తీసుకోవాలి. దానిలో ఈస్ట్ పౌడర్, కలబంద గుజ్జు వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా ...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఓ అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది.

**ఓట్స్‌తో...** కావాల్సినవి : ఓట్స్ - ఒక చెంచా, మీగడ లేని పెరుగు-మూడు చెంచాలు, తేనె-ఒక చెంచా.



**తయారీ :** మెత్తగా పొడి చేసిన ఓట్స్‌లో పెరుగు, తేనె వేసి ముద్దగా అయ్యేంత వరకు బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా!...** ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఈ ఫేషియల్ వల్ల చర్మానికి మృదుత్వం, తాజాదనం వస్తాయి.

**కోడిగుడ్డుతో కోమలంగా...** కావాల్సినవి : కోడి గుడ్డు-ఒకటి, నిమ్మరసం-ఒక చెంచా, పెరుగు-ఒక చెంచా,



**తయారీ :** ముందుగా కోడిగుడ్డులోని తెల్ల సొనను వేరు చేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి. దీనిలో నిమ్మరసం, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా...** ముందుగా తయారు చేసి పెట్టుకున్ని మిశ్రమాన్ని ముఖానికి పట్టించి దాదాపు 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కనీసం వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ చర్మంపై ఉండే జిడ్డు తొలగిపోయి కోమలంగా తయారవుతుంది. ❑

02-10Pg10exM:Layout 1 1/1/02 5:52 AM Page 1





## ఎంతో బాధగా ఉంది.. అయినా 15మందికే ఛాన్స్

### మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో స్థానం ఆశించిన యుజ్వేంద్రచాహల్‌కు నిరాశే ఎదురయింది. మణికట్టు మాంత్రికుడిగా చాహల్‌ను తీసుకుంటారని అంతా భావించినా కుల్‌దీప్ యాదవ్‌ను ప్రధాన స్పిన్నర్‌గా ఎంపికచేసింది. ఇపుడీ వరల్డ్‌కప్‌తోపాటు అంతకుముందు టి20 ప్రపంచకప్, 2021, టి20 ప్రపంచకప్ 2022లో కూడా చాహల్ ఆడలేకపోయాడు. ఇలామూడు ప్రపంచకప్‌ల్లో ఆడలేకపోవడం ఎంతో బాధగా ఉన్నా ఇదంతా సెలక్టర్ల నిర్ణయమేనని చాహల్ అన్నాడు.ప్రపంచకప్ కోసం బరిలోకి దిగాలంటే జట్టులో 15 మందికే ఛాన్స్ ఉంటుంది. ఎందుకంటే 17 లేదా 18 మందిని తీసుకోవడం ఉండదు. అయితే జట్టులో అవకాశం రానందుకు బాధగానే ఉంది. కానీ ఇలాంటి వాటితో బాధపడుతూ ఉండను. ఇది నేను లేని మూడో వరల్డ్‌కప్ అనిచెప్పాడు. జట్టులోస్థానంకోసం ఇతర స్పిన్నర్లతో పోటీపడను. నా బౌలింగ్‌ను అత్యుత్తమంగా సంధించేందుకే ప్రయత్నిస్తా. బాగా ఆడితే తప్పకుండా జట్టులోకి తీసుకుంటారని, తప్పకుండా ప్రతి ఒక్కరికీ సమయం వస్తుందని భవిష్యత్తులో వారిస్థానాన్ని భర్తీచేసే అవకాశం ఉంటుందన్నాడు. ప్రతిసారి సవాళ్లను ఎదుర్కోడం నాకిష్టమేనని ఇపుడు ప్రపంచకప్ జట్టులోని ఆటగాళ్లు అద్భుతంగా ఆడేవారేనని అన్నాడు. భారత్ విజయం సాధిస్తేచాలు. ఇదేమీ వ్యక్తిగతగేమ్‌కాదని, తాను జట్టులో ఉన్నా లేకపోయినా వారంతా నా సహోదరులేనన్నాడు. భారత్‌కే నేనే మద్దతు ఇస్తా. మళ్లీ తీవ్రంగా శ్రమించి జట్టులోకి వచ్చేందుకు కృషిచేస్తానని చాహల్ అన్నాడు. మాజీలు కూడా అనేకమంది చాహల్‌ను తీసుకుంటే బాగుండేదని వ్యాఖ్యలుచేసారు.

# ఒకేరోజు 2సార్లు పాక్ ఓటమి

## ఆసియాడ్‌లో చెలరేగుతున్న భారత ప్లేయర్లు




**హ్యాంగ్జౌ:** చైనా వేదికగాజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్‌కు షూటింగ్‌లో మరో పతకం వచ్చింది. పురుషుల వ్యక్తిగత ట్రాప్ ఈవెంట్‌లో 32 ఏళ్ల షూటర్ కైనన్ చెనాయ్ కాంస్యపతకం సాధించాడు. ఈ ఈవెంట్ ఫైనల్‌లో 40కి 32 పాయింట్లుసాధించి కైనన్ మూడోప్లేస్‌లో నిలిచాడు. ఆతడికి కాంస్యం వచ్చింది. ఇదే ఈవెంట్‌లో మరో షూటర్ జొరావార్ సింగ్ సంధూ ఐదోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో జొరావర్ కేవలం 23/30 స్కోరు మాత్రమే సాధించాడు. ఇక మరో మ్యాచ్‌లో భారత స్క్వాష్ మిక్సెడ్ డబుల్స్‌జోడీ మరో విజయం సాధించింది. పాకిస్థాన్ జోడీతోజరిగిన మ్యాచ్‌ను కేవలం 11 నిమిషాల్లోనే భారత్ జోడీ విజయం సాధించింది. దీపికా పల్లికల్, హరీందర్‌పాల్ సంధూ ఇద్దరూ మంచి ఆటతీరును ప్రదర్శించారు.పాక్‌జోడీ మెహ్‌విష్ ఆలీ,నూర్‌జమాన్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. కేవలం 11 నిమిషాలుమాత్రమే సాగిన ఈమ్యాచ్‌లో పల్లికల్, హరీందర్‌పాల్ ఇద్దరూ కూడా 11-4, 11-1 తేడాతో చిత్తుగా పాక్‌ను ఓడించారు. తర్వాతకాసేపటికే మరో మ్యాచ్‌లోకూడా పాక్‌ను ఓడించారు.స్క్వాష్‌లోనే జరిగిన మిక్సెడ్ డబుల్స్ విభాగంలో జరిగిన పూల్ డీమ్యాచ్‌లో భారత్‌కు చెందిన అనాహత్‌సింగ్, అభయ్‌సింగ్ చెలరేగారు. పాక్‌కు చెందిన సదియాగుల్, ఫర్హాన్ జమాన్‌పై భారత్‌జోడీ11-3, 11-2 తేడాతో విజయంసాధించింది. దీనితో స్క్వాష్‌లో భారత్ ఒకేరోజు రెండుసార్లు పాక్‌ను ఓడించినట్లయింది. ఇక బాక్సింగ్‌లో 2022 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన జాస్మిన్‌లంబోరియా తడబడింది. 60 కిలోల విభాగంలో పోటీపడిన ఆమె ఉత్తరకొరియా బాక్సర్‌చేతిలో పరాజయం పాలయింది. దీనితో ఆమె ఆసియా క్రీడలనుంచి నిష్క్రమించింది. మరో మహిళా బాక్సర్‌ప్రవీణ్ ఈ పోటీల్లో రాణించింది. 57 కిలోల విభాగంలో ఉజ్బెకిస్తాన్ బాక్సర్‌నోడించి సెమీఫైనల్స్‌లో అడుగుపెట్టింది. దీనితో బాక్సింగ్‌లో భారత్‌కు మరో మెడల్ ఖాయమైంది.



## హాకీలో పాక్‌పై భారత్ గెలుపు

**హ్యాంగ్జౌ:** చైనాలోజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత హాకీజట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో పోటీపడి గెలిచింది. భారత్ జట్టు 10-2 తేడాతో ఘనవిజయం సాధించింది. ఇదే పోటీల్లో పాల్గొనేందుకు భారత క్రికెట్‌జట్టుకూడా హ్యాంగ్‌జౌ చేరుకుంది. భారత హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏకంగా నాలుగు గోల్స్‌చేసి జట్టును నడిపించాడు.

ఆతనితోపాటు మన్‌దీప్‌సింగ్, సుమిత్ వరుణ్‌కుమార్,షంషేర్‌సింగ్, లలిత్‌కుమార్ ఉపాధ్యాయ కూడా గోల్స్‌చేసారు. బదులుగా పాకిస్తాన్ కేవలం రెండుగోల్స్ మాత్రమే చేయగలిగింది. దీనితో భారత హాకీ టీమ్ మ్యాచ్ ఆడుతుండగా క్రికెట్‌టీమ్ మొత్తం స్టాండ్స్‌లో కూర్చుని హాకీ టీమ్‌ను చీర్‌చేసింది.,ఈ మ్యాచ్‌కోసం భారత క్రికెట్‌జట్టుసభ్యులు ప్రేక్షకులుగా కూర్చుని హాకీటీమ్‌ను ప్రోత్సహించారు.



## ఆసియాడ్‌లో మరో రెండు స్వర్ణాలు

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్‌మరో రెండు స్వర్ణాలను కైవసంచేసుకుంది. మూడువేలమీటర్ల స్టీపుల్‌ఛేజ్, షాట్‌పుట్ విభాగాల్లో రెండు బంగారుపతకాలు వచ్చాయి. స్టీపుల్‌ఛేజ్ 3వేలమీటర్ల రేసులో అవినాశ్ సాబ్లే విజయం సాధించాడబు. ఇక షాట్‌పుట్‌లో భారతబాహుబలి తేజిందర్ పాల్‌సింగ్ తూర్ స్వర్ణం నెగ్గాడు. అందరికంటే ఎక్కువగా 20.36 మీటర్లు విసిరి విజేతగా నిలతిచాడు. అంతకుముందు హైదరాబాదీ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో కాంస్యంతో నిలిచింది. పురుషుల 50 మీటర్లట్రాప్ ఈవెంట్‌లో భారత్ కాంస్యం నెగ్గింది. మహిళల 1500 మీటర్ల ఫైనల్‌లోహర్మిలన్ రజతంతో నిలిచింది. పురుషుల 1500 మీటర్ల ఫైనల్‌లో అజయ్‌రజతం, జిన్సన్ జాన్సన్ కాంస్యంతో సత్తాచాటారు. ఇప్పటివరకూ మొత్తం 48 పతకాలను భారత క్రీడాకాలరు సాధించిన సంగతి తెలిసిందే.

## వన్డే వరల్డ్‌కప్‌లో వికెట్ల వీరులు ఎక్కువే!



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు కూడా ఎక్కువ మందే ఉన్నారు. ఈలిస్ట్‌లో ఆసీస్ పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాట్ మొదటిస్థానంలోఉన్నాడు. మెక్‌గ్రాట్ పదేళ్లకాలంలో 39 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లు తీసాడు. ఇందులో రెండు ఐదు వికెట్లు రికార్డుకూడా ఉంది. వరల్డ్‌కప్‌లో మెక్‌గ్రాత్ అత్యుత్తమ గణాంకాలు 15/7గా ఉన్నాయి. ఇక స్పిన్ లెజెండ్, శ్రీలంక మాజీ బౌలర్ ముత్తయ్య మురళీధరన్ రెండోస్థానంలో ఉన్నాడు. 1996నుంచి 2011 మధ్యలో 40 మ్యాచ్‌ల్లో 68 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్ల రికార్డుకూడా ఉంది. మురళి మంచి రికార్డు ఇ/19గా ఉంది. మూడోస్థానంలో శ్రీలంకమాజీ పేసర్ లసిత్‌మలింగ్ నిలిచాడు. 2007-2019మధ్యలో 29 మ్యాచ్‌ల్లో 56 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్లు రికార్డుకూడా ఉంది. మరోసారి ఐదు వికెట్లుసాధించాడు. మలింగ రికార్డు 38/6గా ఉంది.మలింగ తర్వాత పాక్ పేస్ లెజెండ్ వసీమ్ అక్రమ్: నిలిచాడు. 1987-2003 మధ్యలో 38 మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసారు. ఇందులో రెండు నాలుగు వికెట్ల ఘనతలు ఓ ఐదు వికెట్ల ఘనత ఉన్నాయి. ప్రపంచకప్‌లో అక్రమ్ మంచి గణాంకాలు 5/28గా ఉన్నాయి. ఇక భారత బౌలర్ జహీర్‌ఖాన్ ఏడోస్థానంలోఉన్నాడు. జహీర్ 2003-2011మధ్యలో 23 మ్యాచ్‌ల్లో 44 వికెట్లుతీసాడు. వాటిలో ఒకేసారి నాలుగువికెట్లు రికార్డుకూడా ఉంది. జహీర్ సగటు 4/42గా ఉంది. ప్రస్తుతం క్రికెట్‌లో కొనసాగుతున్న ఆసీస్ పేసర్‌మెచెల్‌స్టార్క్ 18 మ్యాచ్‌ల్లో 49 వికెట్లుతీసాడు. ఐదోస్థానంలో కివీస్ స్పీడ్‌గన్ ట్రెంట్ డబౌల్ట్ 19 మ్యాచ్‌ల్లో 39 వికెట్లు తీసాడు. పదోస్థానంలో నిలిచాడు. ఇదిలా ఉంటే ఈనెల ఐదవ తేదీనుంచి ప్రపంచకప్ స్టార్ట్ అవుతోంది.



## గోల్ఫ్‌లో అదితికి రజతం

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలోకి మరో మూడు పతకాలుచేరాయి. షూటింగ్‌లోరెండు, గోల్ఫ్‌లో ఒక పతకం టీమిండియా సొంతం అయింది. భారత గోల్ఫ్ క్రీడలో తొలిసారి ఒక మహిళ పతకం సాధించింది. మహిళల వ్యక్తిగత విభాగంలో అదితి అశోక్‌రజతపతకం సాధించింది. ఆసియాక్రీడల్లో గోల్ఫ్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ వమిళగా ఆమె చరిత్రసృష్టించింది. పురుషులట్రాప్ టీమ్ ఈవెంట్‌లో చెనాయ్, జొరావర్‌సింగ్; పృథ్వీరాజ్‌బృందం పసిడిని గెలుచుకుంది. మహిళల ట్రాప్‌టీమ్ విభాగంలో మనీషా ప్రీతి, రాజేశ్వరిజట్టు రజతం సాధించింది.ఇప్పటివరకూ భారత్ పతకాలు 41కి పెరిగాయి. 11 స్వర్ణపతకాలు, 16 రజతాలు, 14 కాంస్యపతకాలున్నాయి. వీటిలో ఒక్క షూటింగ్‌లోనే 21 పతకాలు లభించాయి. ఇకపై స్టార్ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో సెమీస్‌లో తలపడుతోంది. బ్యాడ్మింటన్‌టీమ్ విభాగంలో భారత్‌ఫైనల్‌కు చేరింది. చైనాతో గోల్డ్ కోసం తలపడుతోంది. లాంగ్‌జంప్‌లోమురళీ శ్రీశంకర్ ఫైనల్ చేరాడు

# పుంజుకుంటున్న రిటైల్ రంగం

**ముంబై, అక్టోబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం రిటైల్ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. దీంతో షాపింగ్ మాల్స్ విలవిల్లాడిపోయాయి. ఆన్‌లైన్ కొనుగోళ్ల వృద్ధి చూశాక ఇక ఆఫ్‌లైన్ లోని రిటైల్ రంగం కొలుకోవడం కష్టమేమో



అనిపించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కరోనా ప్రభావం నుంచి షాపింగ్ మాల్స్ శరవేగంగా కోలుకున్నాయి. మాల్స్‌లోని రిటైల్ దుకాణాలలో కొనుగోలుదారుల సందడి, మల్టీప్లెక్స్‌లలో వీక్షకుల తాకిడి పెరగడంతో మాల్స్ నిర్వాహకులలో కొత్త ఉత్సాహం నెలకొంది. మరోవైపు దేశవ్యాప్తంగా కొత్త షాపింగ్ మాల్స్ వస్తున్నాయి. షాపింగ్ మాల్స్, హైస్ట్రీట్‌లలో వాణిజ్య కార్యకలాపాలు పెరిగాయి. ఈ యేడాది ప్రథమార్థంలో హైదరాబాద్‌లో రిటైల్ లీజులు 137శాతం పెరిగాయని నివేదిక వెల్లడించింది. అయితే రిటైల్ మార్కెట్ పరిమాణం ఇంకా పెరగాల్సి ఉందని, ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ రిటైల్ రంగం చాలా వెనకబడి ఉంది. ఫ్యాషన్, హోమ్‌వేర్, డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ వంటి రిటైలర్ల డిమాండ్‌ను బట్టి షాపింగ్ మాల్స్‌లో లీజు లావాదేవాలు జరుగుతుంటాయి. ఈ యేడాది ముగింపు నాటికి దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాలలో రిటైల్ లీజులు 17-28 శాతం మేర పెరిగి 55-60 లక్షల చదరపు అడుగులకు చేరుతుందని అంచనా వేసింది. 2019లో అత్యధికంగా 68 లక్షల చదరపు అడుగుల లీజు లావాదేవీలు జరిగాయి. 2021లో 39 లక్షలు, 2022లో 47 లక్షల చదరపు అడుగుల రిటైల్ లీజు కార్యకలాపాలు పూర్తయ్యాయి. డిమాండ్ ఉన్న ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాక ముందే లీజులు జరుగుతున్నాయి. గత యేడాది డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండడంతో పూర్తయ్యే దశకు చేరినా లీజు లావాదేవీలు ఆశించిన స్థాయిలో జరగలేదు. అయితే ఈయేడాది కొంత సానుకూల వాతావరణం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది జనవరి నుంచి జూన్ వరకు నగరంలో 2.5 లక్షల చదరపు అడుగుల రిటైల్ స్థల లీజు లావాదేవీలు జరిగాయి.

## ఫండ్స్ నామినీ ఎంపికపై సెబి కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 1:** ఈ మధ్య కాలంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య అంతకంతకు పెరుగుతూ వస్తోంది. అయితే ఇన్వెస్టర్ల సంపద వారి తదనంతరం ఎవరికి చెందాలో నిర్ణయించుకునేందుకు నామినీని ఎంచుకోవడాన్ని సెబి తప్పనిసరి చేసింది. ఈ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగియనుండగా, తాజాగా మరో ప్రకటన చేసింది. పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నర మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, నామినీ ఎడిషన్‌పై మరోసారి స్పందించింది. గడువు తేదీలోగా నామినీని ఎంచుకోలేని వారికి మరో అవకాశం కల్పించింది. ఈ యేడాది చివరిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం వల్ల మరింత మంది లబ్ధి పొందుతారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. తమ కుటుంబీకులు పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని వారి అనంతరం చట్టబద్ధ వారసులకు ఆ మొత్తం అందే విధంగా సెబి గతంలోనే చర్యలు మొదలుపెట్టింది.



ఇందుకుగాను నామినీని యాడ్ చేయడం తప్పనిసరి చేసింది. ఇదే సమయంలో నామినీ ఎంపిక నుంచి వైదొలగడానికీ అవకాశం కల్పించింది. అయితే గడువు తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఫోలియోలను స్తంభింప చేస్తామని కూడా హెచ్చరించింది. అంతటితో ఆగని సెబి, పెట్టుబడిదారులను అప్రమత్తం చేసేందుకు 15 రోజులకు ఒకసారి రిమైండర్ మెయిల్స్, మెసేజ్‌లు పంపించాలని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలను కోరింది. తద్వారా ఈ నామినేషన్ ఎంపిక ప్రక్రియను పూర్తిగా విజయవంతం చేయాలని భావిస్తోంది. అందుకే తమపరిధిలోని ఇన్వెస్టర్స్, నామినీ ఎంపిక పూర్తి చేయడం లేదా వైదొలగడం తప్పనిసరి చేసేలా ఎఎంసిలపై ఒత్తిడి తీసుకొస్తోంది.

## ఐపిఒకు జునిపర్ హోటల్స్

**ముంబై, అక్టోబరు 1:** లగ్జరీ హోటల్స్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్‌కు సిద్ధమవుతోంది. ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ పేపర్‌ను దాఖలు చేసింది. జునిపర్ హోటల్స్ సరాఫ్ హోటల్స్, జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, హయత్ హోటల్స్ కార్పొరేషన్ యాజమాన్యంలో ఉంది. జునిపర్ హోటల్స్ రూ.10 ముఖ విలువతో తాజా ఈక్విటీని జారీ చేయనుంది. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1800కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఒలో ఆఫర్ ఫర్ సేల్ ఉండదు. అంటే ప్రమోటర్లు లేదా పెట్టుబడిదారులు తమ వాటాను విక్రయించరు. ఐపిఒలో సంస్థాగత పెట్టుబడిదారులకు 75శాతం, సంస్థాగత పెట్టుబడిదారులకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 15 శాతం ఈక్విటీ జారీ చేయనున్నారు.

డ్రాఫ్ట్ పేపర్ ప్రకారం, ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తంలో, కంపెనీ 1500 కోట్ల రూపాయలతో రుణాన్ని తిరిగి చెల్లించనున్నారు. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగి




స్తుంది. కంపెనీ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్ సరాఫ్ జునిపెర్ హోటల్స్ చైర్మన్, ఎండి, వరుణ్ సరాఫ్ ఉన్నారు. భారత దేశంలో హయత్ వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టిన ఏకైక హోటల్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ ఉంది. సరాఫ్ గ్రూప్, హయత్ నాలుగు దశాబ్దాల భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. 1982లో రాజధాని న్యూఢిల్లీలో తొలి హయత్ హోటల్ ప్రారంభమైంది. కంపెనీ భారత్, నేపాల్‌లో 12 హోటళ్లను అభివృద్ధి చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.827.8 కోట్లు కాగా, 2021-22లో రూ.188 కోట్లతో పోలిస్తే కంపెనీ నష్టం రూ.1.2 కోట్లకు తగ్గింది. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఐపిఒ యొక్క బుక్ రన్నింగ్ లీడర్ మేనేజర్లుగా ఉన్నాయి.

## అదానీలో అబుదాబి కంపెనీ ఐహెచ్‌సి వాటా విక్రయం

**ముంబై, అక్టోబరు 1:** అదానీ గ్రూప్ కంపెనీల్లో భారీగా పెట్టు బడులు పెట్టిన 18 నెలల్లోనే అబుదాబికి చెందిన ఇంటర్నేష నల్ హోల్డింగ్ కంపెనీ పిజెఎస్‌సి (ఐహెచ్‌సి) భారీ నష్టాలకు విక్రయించనుంది. ఈ సంస్థ 18 నెలల క్రితం మూడు అదానీ గ్రూప్ కంపెనీల్లో 15,400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టింది. ఇందులో అదానీ గ్రీన్ ఎనర్జీలో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 7,700 కోట్ల రూపాయలు చొప్పున ఇన్వెస్ట్ చేసింది. ఇప్పుడు అదానీ గ్రీన్‌లో తనకున్న 1.26 శాతం వాటా, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 1.41 శాతం వాటాను విక్రయించనున్నట్లు అబుదాబి సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం ఇచ్చింది. ఈ రెండు కంపెనీల్లో తనకున్న పెట్టుబడులను విక్రయించేందుకు వ్యూహాత్మక కొనుగోలుదారుతో ఒప్పందానికి వచ్చినట్లు తెలిపింది. ఎంత విలువకు విక్రయించేదీ వెల్లడించలేదు. కాకపోతే ఐహెచ్‌సి ఇన్వెస్ట్ చేసిన దానితో పోలిస్తే, ఈ రెండు కంపెనీలు చాలా తక్కువలో ట్రేడ్ అవుతున్నాయి. దీంతో భారీ నష్టాలకే విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

## వాణిజ్యం

## చైనా పారిశ్రామిక కార్యకలాపాలు భేష

**బీజింగ్, అక్టోబరు 1:** ఇటీవల కాలంలో చైనా ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. కరోనా ఆంక్షలు, రియల్ ఎస్టేట్ రంగం పడిపోవడం వంటి కారణాల వల్ల ఆ దేశ పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి అక్కడి ప్రభుత్వం కీలక చర్యలు కూడా మొదలు పెట్టింది. గత కొద్ది నెలలుగా తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా చైనా పారిశ్రామిక కార్యకలాపాలు కొంత మేరకు పుంజుకున్నాయి. గత ఆరు నెలల నుంచి సెప్టెంబరు నాటికి చైనా పారిశ్రామిక కార్యకలాపాలు మొదటిసారిగా పెరిగినట్లు నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ నివేదిక పేర్కొంది. ఆ దేశ ఉత్పత్తుల కొనుగోలు సూచిక (పిఎంఐ) సెప్టెంబరులో 49.7 నుంచి 50.2కి పెరిగింది. సేవా రంగ కార్యకలాపాలు, నాన్-మాన్యుఫ్యాక్చరింగ్ పిఎంఐ ఆగస్టులో 51.0 ఉండగా, అది ఇప్పుడు 51.7కు చేరుకుంది. తయారీ, తయారీయేతర కార్యకలాపాల మిశ్రమ పిఎంఐ 51.3 నుంచి సెప్టెంబరు 52.0 పెరిగినట్లు నివేదిక పేర్కొంది. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ప్రభుత్వం సడలింపులు ఇవ్వడం ద్వారా చైనా ఆర్థిక వ్యవస్థ కొంతవరకు గాడినపడ్డట్టు కనిపిస్తుంది. రుణ రేట్లను తగ్గించడంతో సహా వృద్ధిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలు క్రమంగా ఫలిస్తున్నాయి. అయితే చైనా ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది ప్రభుత్వ వార్షిక వృద్ధి లక్ష్యమైన 5 శాతానికి చేరుకోవడానికి మరింత విధాన మద్దతు అవసరమని విశ్లేషకులు అంటున్నారు.

## అధిక పెన్షన్‌కు గడువు పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భవిష్యత్ ఆర్థిక అవసరాల గురించి ఆలోచించే ధోరణి ఈ మధ్య ఉద్యోగుల్లో విపరీతంగా పెరుగుతోంది. వచ్చిన జీతాన్ని వెంటనే ఖర్చు చేసే అలవాటు నుంచి క్రమంగా పొదుపు, పెట్టుబడి వంటి పలు మార్గాల అన్వేషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించేందుకు పలు పథకాలను అమలు చేస్తోంది. నిబంధనలు ప్రకారం ప్రావిడెంట్ ఫండ్ కింద నమోదైన ఉద్యోగుల వేతనాల్లో కొంత మొత్తం ఇపిఎఫ్ కింద కోత విధించబడుతుంది. ఇందుకు అదనంగా అంతే మొత్తాన్ని యజమాని సైతం పే చేయాల్సి ఉంది. ఈ టోటల్ అమౌంట్‌లో కొంత భాగం సేవింగ్స్ కాగా మరికొంత పెన్షన్ కింద నెల నెలా జమ అవుతుంది. ఉద్యోగికి 60 యేళ్లు వచ్చినప్పటి నుంచి వారికి ఈ పింఛను బెనిఫిట్ లభిస్తుంది. కావాలంటే ఈ పింఛను అమౌంట్ మొత్తాన్ని పెంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అధిక పెన్షన్ కోసం యజమానులు తమ ఉద్యోగుల వివరాలను అప్ లోడ్ చేయడానికి గడువును ఇపిఎఫ్ఒ తాజాగా పెంచింది. డిసెంబరు 31 వరకు మరో అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంప్లాయర్స్, ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు గడువు పొడిగించినట్లు కార్మిక శాఖ తెలిపింది. సెప్టెంబరు 29 నాటికి అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 5.52 లక్షల అప్లికేషన్స్ యజమానుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు లేబర్ మినిస్ట్రీ వెల్లడించింది. అందుకే మరో 3 నెలల సమయం ఇచ్చినట్లు చెప్పింది. ఇలా గడువు తేదీని పొడిగించడం ఇప్పటి వరకు మూడోసారి కావడం విశేషం.




## 64% పెరిగిన ఆఫీస్ స్పేస్ లీజింగ్!

**బెంగళూరు, అక్టోబరు 1:** ఈ యేడాది మొదటి తొమ్మిది నెలల కాలంలో దేశంలోని ప్రధాన ఆరు నగరాల్లో ఆఫీస్ స్పేస్ గిరాకీ క్షీణించింది. జనవరి-సెప్టెంబరు మధ్య కాలంలో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 3.8 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది గతేడాది తొమ్మిది నెలల్లో ఉన్న 3.98 కోట్ల చదరపు అడుగుల కంటే 4.5శాతం తక్కువని రియల్ ఎస్టేట్‌కన్సల్టెన్సీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం ఆఫీస్‌స్పేస్ విభాగంలో దాదాపు సగం వాటాతో బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అధిక వాటాను కలిగి ఉన్నాయి. త్రైమాసిక పరంగా జులై-సెప్టెంబరు మధ్య ఆరునగరాల్లో ఆఫీస్ స్పేస్ కార్యకలాపాలు 1.32 కోట్ల చదరపు అడుగులుగా నమోదయ్యాయి. ఇది గతేడాది కంటే 2శాతం ఎక్కువ. టెక్ ఆధారిత దక్షిణాది నగరాలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో సెప్టెంబరు వరకు 57 శాతం ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఉంది. వాటిలో చెన్నై స్థిరంగా ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 64శాతం పుంజుకోవడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.